REGISTERED No1118.

ఆంధ్రపత్రిక

ANDHRA PATRIKA DAILY.

Post Box No. 212. Telephone No. 2544.

సంపుటము ౨౫ Vol. 25

చెన్నపట్టణము 1938-వ సం॥ ఏప్రిల్ నెల 6-వ తేది బుధవారము

(బహుధాన్య సంవత్సరము చైత్రమాసము శుద్ధ షష్ఠి)

MADRAS WEDNESDAY 6th APRIL 1938

సంచిక ౪ No. 4

314068

కావలెను.

సిల్కు, ఉలెన్ నడ్డల అమ్మకమునకు ఏజెంట్లు కావలెను. జీతము రు 150/- సంవత్సర బోనసు రు 500/- రొకము. మాదిరీల కొరకు, యితర వివరములకొరకు.

గిర్సన్ నిట్టింగ్ వర్క్సు,
డిపార్టుమెంటు 82, లూధియానా (పంజాబు)

F70

A FITTING SHOE FOR EVERY NEED

FLEX
SOLID-LEATHER SHOES

Made only by
THE NORTH WEST TANNERY Co., CAWNPORE

ఇండియా, బర్మా, సిలోన్ దేశములందు 850 మందికంటె హెచ్చుగానే స్పెషల్ యేజంట్లవద్ద అమ్మబడుచున్నవి.

లోకల్ ఫ్లెక్సు యేజంట్లు:

మద్రాసు	కరీం షూమార్టు, 314 చైనా బజారురోడ్.
బెంగుళూరు	ఎం. మూసాసాహెబ్ అండ్ సన్సు.
మైసూరు	ది రాయల్ బూట్ ఫ్యాక్టరీ
ఉదకమండలము	కిషెన్‌చంద్ చెల్లారాం
శేలం టౌన్	వి. అరుణాచలం.
కరైకుడి	లక్ష్ అండ్ కో.
యీరోడు	అజీజ్ షూమార్టు.
యేలూరు	కారుమంచి రామమూర్తి.
కోయంబత్తూరు	యింపీరియల్ ఫుట్ వేర్ హౌస్.
కొచ్చిన్	వి. కే. కాపత్ అండ్ కో.
కాకినాడ	ది ఫ్యాన్సీ బూట్ హౌస్.
వెల్లూరు	ది యునైటెడ్ షష్లుర్సు అసోసియేషన్.
తంజావూరు	యం. యిస్మాయిల్ సాహెబ్ అండ్ కో.
తిరుచినాపల్లి	ది కారోనేషన్ స్టాల్
తణుకు	ది చిత్తరంజన్ మార్టు.
తిరుపూర్	హాజీ యి. అబ్దుల్ కరీం సాహెబ్ మణి యం. అబ్దుల్ ఖాదర్ సాహెబ్.
కూలి	ది కృష్ణా ఫ్యాన్సీ స్టోర్సు.
బెజవాడ	కృష్ణా భగవన్ అండ్ కో.
బరంపురం	ది యెవరెడీ, ఫుట్‌వేర్ కంపెనీ.
బళ్లారి సిటీ	ఫ్రెండ్స్ ఫుట్‌వేర్.
గుంటూరు	స్వామి అండ్ సన్సు.
కడప	సి ఆర్. రజాక్.
తిరుపత్తూర్	మిత్తాదార్ ఏ. మహమ్మద్ కాసిం అండ్ సన్సు.
పెల్లి చెర్ల	అయ్యాండ్ అయ్యతెన్.
మధుర	రాజమణి స్టోర్సు.
యెర్నాకులం	ది కెంగ్ షూ మార్టు.
విజయనగరము	మజుందార్ స్టోర్సు.

చీఫ్ ఫ్లెక్సు యేజంట్లు:
ది భల్లా షూ కంపెనీ,
లాహోరు కాన్పూర్ కలకత్తా.

అమృతాంజనము.

ఆరోగ్యసుధ
రిజిష్టర్డు

జీర్ణించిన సవాయి వ్యాధులను సెగవ్యాధులను గూడ నిర్మూలింపజేయును. కుష్ఠవ్యాధులను గూడ మాన్పును. 20 సంవత్సరముల నుండి అనుభవములోనున్నది.
సుమారు 1 నెలకు 1 తులం రు 4-0-0 లు.

డాక్టర్ శ్రీపాద కృష్ణమూర్తి శాస్త్రి,
బెజవాడ.

4

నేషనల్ యిన్సూరెన్సు కంపెని లిమిటెడ్.,
నేషనల్ యిన్సూరెన్సు బిల్డింగ్సు,
మెస్ట్లనేడ్, మదరాసు.

స్పష్టముగా తెలియజేయుఅంకెలు

అమలులోనున్న వ్యాపారము	రు. 11,00,00,000	మించినది
చెల్లించిన క్లెయిముల మొత్తము	రు. 1,75,00,000	,,
మొత్తము ఆస్తులు	రు. 3,00,00,000	,,

ప్రస్తుతపు ప్రీమియము రేట్లమీద డిక్లేరుచేసిన బోనసు

యావజ్జీవిత పాలిసీలకు సాలుకు రు. 1000 లకు రు. 18/-ల చొ॥న
మెండోమెంటు ,, ,, రు. 16/-లు ,,

సౌత్ ఇండియా కో ఆపరేటివు ఇన్సూరెన్సు సొసైటీ శెక్రటరిగారికి
నెం 1224, 2556 ర్ల పాలసీల తాలుకు క్లెయిముయొక్క శీఘ్రపరిష్కారమును గురించి.

అయ్యా,

నాధర్తగారగు భమిడిపాటి సూర్యనారాయణమూర్తిగారు కారుమిల్లి గ్రామములో ఉపాధ్యాయులుగా పనిచేయుచు మీ కంపెనీలో నెం 1224 రుగా రూ 600/-లక్షన్ను నెం 2556 రుగా రూ 200/-లక్షన్ను భీమాచేసియున్నారు. వారు నెం 1224 రు పాలసీపై రూ 61-2-0 లున్ను నెం 2556 రు పాలసీపై రూ 30-15-0 మాత్రము ప్రీమియము చెల్లించి రి 8-9-37 తేదిని ఆకస్మికముగా చనిపోయిరి. పదరు పాలసీల తాలుకు క్లెయిము ఫారములు వగైరాలు పూర్తిచేసి పంపించినవెంటనే యేవిధమైన క్రమయు లేక శీఘ్రకాలములో క్లెయిము పరిష్కారము చేసి రాజమండ్రి కో ఆపరేటివు సెంట్రలుబ్యాంకీపైన రూ 922-2-0 లక్షచెక్కు పంపించినందులకు నేను సొసైటీకి మిక్కిలి కృతజ్ఞులమైయున్నాను. యింత శీఘ్రకాలములో క్లెయిము పరిష్కారము చేయుట చాల ప్రశంసనీయము.

చిత్తగించవలయును.

(Sd) భమిడిపాటి శేషమ్మవాలు
21—3—38.

పూర్తి శక్తియును బలమును చేకూరినవి!
ప్రొఫెసర్ జేమ్సుగారి ఎలక్ట్రో టానిక్ పెరల్సు వాడికొలది నరములకు నేదదీర్చి సమస్త బాధలను నిర్మూలించును.
బల 40 పెరల్సు గల సీసా రు 2/- తపాలఖర్చులు వేరు.
4 అణాలు పంపిన 2 రోజులకు మాదిరిమందు పంపబడును.

ప్రొఫెసర్ జేమ్సు
ఎలక్ట్రో — టానిక్ పెరల్సు
(రిజిష్టర్డు) 1.
D ఏంగ్లో - ఇండియన్ డ్రగ్ & కెమికల్ కంపెని.
285 జుమ్మామసీద్ . . . బొంబాయి 2

ఒక గిన్నెకునిండా మంచి సత్తువ

పాన్ యన్

ఆదర్శనీయమైన ఆహారపానీయము దీనియందు
మాల్టు, పాలు, కోకో, విటమినులు కలిసియున్నవి.
గ్రుడ్లుగాని చక్కెరగాని లేవు
తీసికొనుట ఆహ్లాదకరము
జీర్ణమగుట సులభము

పసిపిల్లలకు, యువకులకు, పెద్దవారికి నుపయోగించును.
BENGAL CHEMICAL : CALCUTTA, BOMBAY
యేజంట్లు:—ఎన్. దేశాయిగౌండర్ అండ్ కో, 41 బందరు వీధి, మద్రాసు

విడిపత్రిక అణా

నాగరికమైన 4 వ వారము
శ్రీదుర్గా కళామందిరము.
బెజవాడ.
2-4-38 శనివారము మొదలు

రోహిణీ పిక్చర్సువారి తెలుగుటాకీ
"గృహలక్ష్మి"

నటీనటులు
రామానుజాచారి, గౌరీపతిశాస్త్రి, సుబ్బారావు, యం. సి. రాఘవన్, కన్నాంబ, కాంచనమాల, కుమారి సరళ వగైరా.

చంద్ర సీసా 1-కి రూ. 2-0-0
స్త్రీల ఎఱ్ఱ, తెల్లపుష్పములు, మట్టుకొప్పి, బుతుబద్ధము, రజోదోషములు మొదలగు గర్భాశయవ్యాధులనన్నిటిని తుదుర్చును. కేట్లాగుచితం.
శీరపముద్రం ఫార్మసీ, రాజమండ్రి.

వసంతకుసుమాకరము
రసాయనము పుష్పమకరధ్వజుడు మంచిది రు 1-కి రూ
ఆర్యరసాయనశాలముత్యాల

ప్రతాప కస్తూరిమాత్రలు

మిక్కిలి ఘాటు, సువాసన గలవి. 1-2 మాత్రలను పుచ్చుకొనిన అజీర్ణము, వాయువు, జలుబు, జ్వరము, దగ్గు, ఉబ్బసము, కలరా, మొదలగు వానిని అద్భుతముగా ఖండించును.
300 మాత్రల సీసా రు 0-4-0
డజన్ సీసాలు రు 2-8-0
పోస్టేజి ప్రత్యేకము.
(2) పి. సి. ఏ. అండ్ కంపెనీ,
ఆయుర్వేదసమాజం — పెరిదేపి — నెల్లూరుజిల్లా.

బాలసంజీవిని
రిజిష్టర్డు
లివర్, స్ప్లీన్ జబ్బులన్నిటిని కుదుర్చును
డాక్టర్ విల్లా పి. పాత్రుడు అండ్ బ్రదర్సు
98-99, బ్రాడీస్‌రోడ్, మైలాపూర్ మదరాసు.
ఏజంట్లు:
సీతారామ జనరల్ స్టోర్సు,
బెజవాడ.

శ్రీరామవిజయము	... ...	0	4
నవనాథచరిత్రము	... ...	0	12
సకలనీతిసమ్మతము	... ...	1	8
వ్యాసాసుందరము	... ...	0	4
సత్యవత్యుపాఖ్యానము	... ...	1	0
మనశ్శరీరములపై పరిసర ప్రభావము	...	1	0
శ్రీసోమశైలేశ్వరీయము	... ...	1	4
యెంకిపాటలు	... ...	1	0
మహేశ్వర మాత్రాణి	... ...	0	8
అడవిపువ్వులు	... ...	1	0

ఆంధ్రపత్రికాకార్యాలయము,
నెం. 7, తంబుచెట్టివీధి, మదరాసు.

పింకోసాన్
(గనేరియాకు)
పంజక్షనుల్లు పిచ్చి కాదలు
మూడేదినములలో మరుకు మంటిపోవును.
సీసాకి రు 2-0-0
పద్మరాణి
(రిజిష్టర్డు)
స్త్రీలకు తలనొప్పి తుమువ్వాడులకు బుతుశూలలకు దివ్యౌషధము.
4 రోజులకి సీసా 1 రు. 2 రోజులకి సీసా 2 రు.
దుర్గానందకల్ హాల్
మల్లేశ్వరం బెజవాడ.

ద్రాసు స్టాకిస్టులు:—
ఆల్‌బర్ట్ అండ్ కో,
కెమిస్టు అండ్ డ్రగ్గిస్టు,
182, మౌంటురోడ్, మద్రాసు.

ఋణబాధా నివారణ చట్టము

రైతు సోదరులకు, సంఘములకు విజ్ఞప్తి

సోదరులారా!

గత 2 సంవత్సరముల రైతు సంఘముల ఆందోళన ఫలితముగ గడచిన ఆరునూపములు రైతులను, జమీందార్లను, షాహుకార్లను, అల్లడికల్లడి చేసిన ఋణ సహాయక చట్టము అనేక ప్రతిబంధకములకు లోనయి నైజాయిగారి తుదిదండము గూడ దాటి బయటపడినది. పరపతి సౌకర్యము లేని సామాన్య రైతులకు గత 2, 3 సంవత్సరాలనుంచే పంటలులేక శిస్తులు చెల్లించడానికే శక్తిలేని బీద జమీన్ రైతులకు బిలుకందలి కొన్ని మరతులు కష్టతరంగా వున్నాయి. తముమీద బిల్లు రైతు ఋణనివారణకు కోడ్పడగలదు. గనుక బిల్లునుతయారుచేసినందుకు అవినిబాధలు భరింపరానివైనా, కనీసము పుల్లరిని పగాటికి తగ్గించినందుకు, గడ్డిలో మెల్లగ భూమిశిస్తుకు రిమీమనిచ్చినందులకు కాంగ్రెసు యంత్రాంగమునకు రైతులు కృతజ్ఞులు. శాసనాలుచేయుట ప్రభుత్వమువంతు. వానిలాభమును వినియోగించుకొనవలసినబాధ్యత మనది. షాహుకార్ల వత్తిడికి మితిలేకుండా వున్నది. పాతబాకీలపత్రాలను నగదుయిచ్చినట్లుగా వ్రాయించుకుంటున్నారు. గ్రామాధికారులు శిస్తురిమీమనల సంగతి బైటపెట్టకుండా మామూలుగానే వసూలు చేస్తూవున్నారు కొన్నిచోట్ల. పుల్లరి తగ్గుదల లాభము గూడా రైతులు పూర్తిగా పొందగలుగుటనుమానమే.

ప్రభుత్వములో యెన్ని మార్పులువచ్చినా విద్యాగంధములేని బయటప్రపంచముతో పరిచయములేని అమాయిక ప్రజల కేమీ తెలియవు. వారి శిస్తులెంతో వారికి తెలియవు. మనవడు, కరణాలు చెప్పిందంతా నమ్మి, పెట్టే బాధలన్నీ ఓర్పుతో సహిస్తారు. అప్పుపుట్టదనే భయముతో షాహుకార్ల వొత్తిడిని సహిస్తున్నారు. యీవిషయాలన్నీ రైతురక్షణయాత్రా పథము వారి సంచారములో అనేక గ్రామాలలో ముఖ్యంగా అప్లాందుం (చెరువుక్రింది గ్రామాలు) మెరక, గ్రామాలలో గుర్తించగల్గిరి.

కాబట్టి, యీ బిల్లులయొక్క సహాయము రైతులకు గలగాలంటే, ప్రభుత్వమువారు యీ మార్పుల సంగతిని బాగా ప్రచారము చేయాలి. ముఖ్యంగా ఆయాస్థానిక కాంగ్రెసు, రైతు, సామ్యవాద, యువజన, విద్యార్థి, మహిళా సంఘములవారు, గ్రంథాలయములవారు యీ విషయాలను, పథలద్వారా, కరపత్రములద్వారా, వండోరాద్వారా, బాగా వెల్లడించి ప్రచారము చెయ్యాలి.

రైతుసంఘములవారు, శిస్తువసూళ్లను, ఋణపత్రములను వ్రాయుట, పుల్లరి చెల్లించుటను, తమపరిశీలనక్రింద జరుగునట్లు చూచుకోవాలి.

అన్యాయాలు యెక్కువగా జరుగునవకాశములుగల, జమీగ్రామాలలో వారిబకాయి మొత్తములను లెక్కలు తేల్చుటకు యిచ్చినమొత్తములకు క్రమమైన రశీదు లిప్పించుటకు, బిల్లుననుసరించిన గడువులో చెల్లించునట్లు చేయుటకు ఆయా స్థానికసంఘాలు తోడ్పడాలి.

జిల్లా తాలూకా రైతుసంఘములవారు గ్రామ రైతుసంఘములు, ప్రతినిధులు, సేవకులద్వారా బిల్లువలన గ్రామాలలో రైతులు యెంతమంది లాభము పొందినది, దానివివరములు సంపాదించి రాష్ట్రసంఘమునకు నెలకొకసారి నివేదికలు పంపుచుండాలి. నివేదికలు తయారుచేయుటలో యీ క్రిందిసమస్యలు పరామర్శించుకోవాలి.

1. ఋణస్థుని భూమియెంత?
2. ఋణమొత్తమెంత?
3. బిల్లువలన యెంతతగ్గినది?
4. యేవిధంగా తీర్చుచున్నాడు?
5. జారాలుపడిన వివరము.
6. పరపతిసంఘము వున్నదా?
7. ఎటుల పనిచేయుచున్నది?
8. లేనిచో దానిని పెట్టుకొనుట కాటంకము లేమి?
9. పరపతిదొరకక బాధపడు రైతులెందరు?
10. వారి స్థితిగతు లెట్లున్నవి?
11. ఋణదాతల చరిత్రలు.

మున్నగు వివరములతో రిపోర్టులు పంపాలి. ముఖ్యంగా బిల్లునుంచీ జరిగేఅక్రమాలను, తప్పరిణామాలను, ఎప్పటికప్పుడు నివేదికలు పంపించాలి. శిస్తువసూళ్లలోను, పుల్లరివసూళ్లలోను జరిగే అక్రమాలనుగూడ తెలియజేయాలి.

రైతు ఋణవిముక్తికి ప్రభుత్వమువారు ప్రత్యేకించిన 50 లక్షలను బీదరయితులకు చెందునట్లు రైతుసంఘములు శ్రద్ధతీసుకొనవలయును. పరపతిసౌకర్యములు లేని ప్రాంతాలను, గ్రామాలను విచారించి వారిలో మిగులబీదవారిని తీసుకొని వారి ఋణములు స్థితిగతులు ప్రత్యేకరిపోర్టులు తయారుచేసి పంపాలి. వాని నకలును ప్రభుత్వానికిగూడ పంపించాలి. ముఖ్యంగా ఋణపరిశీలన డిపార్టుమెంటువారు స్థానికసంఘాలసహకారము తీసుకొనునట్లాందోళన చేయాలి.

యీ కించిత్సహాయాన్నిగూడా అధికారప్రాపకము పలుకుబడిగల రైతులే పొందకుండా బీదలకు చెందేటట్లు చూడాలి. ప్రభుత్వమువారు గూడా సంఘాలద్వారా జరుగుపనియొక్క లాభము, న్యాయపరిశీలనమునకును, వ్యక్తిగతముగ చేయుదానికి విభేదము రైతులగ్రహించేటట్లు చేయవలసిన బాధ్యతనుస్తరించి సంఘము లన్నియు తమపనిని కార్యరూపమున వెల్లడించగలవని ఆశించుచున్నాను.

కొమ్మారెడ్డి సత్యనారాయణమూర్తి,
అధ్యక్షులు, ఆంధ్రరాష్ట్ర రైతుసంఘము,
17-3-38 మదరాసు

రాయలసీమలో ఋణము

కరవుసహాయ కార్యములు-శిశువులకు పాలుసప్లయి

సర్వెంట్సుఆఫ్ ఇండియా సొసైటివారి విన్నపము

మద్రాసు, ఏప్రిలు 5:—

సర్వెంట్సు ఆఫ్ ఇండియా సొసైటివారి పక్షమున ఆర్. సూర్యనారాయణరావుగారీ క్రింది విన్నపమును ప్రకటించుచున్నారు:—

కొన్ని మాసములనుండి బళ్లారి, కర్నూలు అనంతపురం జిల్లాలయందు వర్షములు సకాలమున కురియనందున పంటలు చెడిపోవుటచే ఋణనివారణ కార్యములను ప్రారంభింపవలసిన అవసరము ప్రభుత్వమువారికి ఏర్పడినది. ప్రస్తుతము బళ్లారిజిల్లా 10 కేంద్రములందు ఋణనివారణ కార్యములు రెండు కేంద్రములందు టెస్టు వర్కులు అనంతపురం జిల్లాలో 3 కేంద్రములందు ఋణనివారణ కార్యములు 3 టెస్టువర్కులు కర్నూలుజిల్లాలో రెండు కేంద్రములందు టెస్టు వర్కులు ప్రభుత్వమువారు ప్రారంభించియున్నారు. ప్రజలదుస్థితి వర్ణనాతీతముగ నుండుటచే టెస్టువర్కు కేంద్రములన్నియు ఋణనివారణ కార్యకేంద్రములుగ త్వరలోనే మార్చబడగలవు. మార్చి 19 వ తేదిన ఈ కేంద్రములందు 34442 మంది పనిచేయుచుండిరి. మార్చినెల 26 వ తేదినాటికి పనిచేయువారి సంఖ్య 42947 కు పెరిగినది. పనిచేయగలిగిన వారికి ప్రభుత్వమువారు పనులను కల్పించుటతో ఊరకుండక గ్రామములందు పని దొరకనివారికి ఆహారము కొంత రొక్కము ఇచ్చుచున్నారు. ఈవిధమున 18908 మందికి ఇట్టి సహాయ మిచ్చబడుచున్నది. గ్రామములందు పంటశాలల నేర్పరచి గ్రామస్థులకు ఆహారము సప్లయి చేయబడుచున్నది. ఒక సంవత్సరము వయస్సుకు లోబడిన బాలురకు దినమునకు మూడు దమ్మిడీలు ఉచితముగ ఇవ్వబడుచున్నది. ఆడబ్బుతో తల్లులు తమబిడ్డలకు పాలుకొని ఇచ్చుటకు వీలులేకున్నది. తినుటకు తగు ఆహారము లేనందున తల్లులవద్ద పాలు లేకున్నది. బిడ్డల ఆరోగ్యమును సంరక్షింపవలయుననిన తల్లులకు మంచి ఆహార మొసగుట శ్రేష్ఠమైన పద్ధతి. కాని ప్రస్తుత ఆర్థికపరిస్థితులలో ఏ అనధికారసంస్థకూడ ఈ ప్రయత్నమునకు పూనుకొనజాలదు. 6 నెలలకు పైబడిన బాలురకు రాగిగంజి 6 నెలలకు లోబడిన బాలురకు పాలుసప్లయి చేయుటకై తగు ఏర్పాటులు గావింపవలసియున్నది. 1934-35 సంవత్సరము నందువలెనే ఇప్పుడుకూడ ఇండియను రెడ్ క్రాస్ సొసైటి మద్రాసు బ్రాంచివారు శిశువులకు పాలు సప్లయిచేయుటకై కొంతమొత్తమును విరాళముగ ఇచ్చియున్నారు. పశువులకు మేతలేకుండ ఈ జిల్లాలలో తగినంత పాలుదొరకుటలేదు. ఈ కారణమువల్ల నెసిల్క్ అండ్ స్విస్ కండెన్సడ్ మిల్కు కంపెనీవారి పాలుపొడినికొని పంచిపెట్టవలయునని ఉద్దేశింపబడినది. ఇందులకు రెడ్ క్రాస్ సొసైటివారిచ్చిన గ్రాంటుచాలదు. పాలుసప్లయిచేయవలయుననిన ఒక్కొక్కకేంద్రమునకు 30 రూపాయలు చొప్పున వ్యయమగును. తగ్గించుటకు ప్రతికేంద్రమునకు ఒక ప్రచారకుని నియమింపవలెను. బాలురకు స్నానముచేయించుట, వ్యాయామక్రీడల నేర్పరచుటమున్నగు కార్యములను ఈ ప్రచారకుడే చేయగలడు. స్త్రీలకు బాలురకు గుడ్డలుసప్లయిచేయవలసియున్నది. ఈ కార్యములను ఉదారవంతులు తమకు తోచిన విరాళములను సర్వెంట్స్ ఆఫ్ ఇండియా సొసైటీ రాయపేటకు పంపవలయునని కోరుచున్నాను. రొక్కమేగాక గుడ్డలు పౌడర్ మిల్కులు మున్నగునాటినికూడ పంపవచ్చును.

బళ్లారి ఋణనివారణసంఘపు కార్యదర్శి ప్రకటన

బళ్లారి, ఏప్రిలు 1:—

బళ్లారి జిల్లా ఋణనివారణసంఘపు కార్యదర్శి యన్. మృత్యుంజయ శాస్త్రిగారు ఈ క్రింది విన్నపమును ప్రకటించుచున్నారు:—

ధనికులు తమవద్దనిలవయున్న లక్షలకొలది రూపాయలను సద్వినియోగ మొనర్చతగు అవకాశ మేర్పడినది. బళ్లారి జిల్లా శీఘ్రముగ ఋణబాధకుగురైనది. దాదాపు 55 వేలమంది ప్రజలు ఋణనివారణ కార్యములందు పనిచేయుచున్నారు. పనిచేయశక్తిలేనివారికి, దుర్బలులకు, అంగవికలురకు బాలురకు సహాయమొసగవలసి యున్నది. పశువులకు మేతసప్లయిచేయవలసియున్నది. కావున స్థానికసంఘములు, సంస్థానాధీశులు, జమీందారులు, జాగీర్దారులు, ధర్మసంస్థలు తగు విరాళములనుపంపి ప్రజలదుస్థితినితొలగింపతోడ్పడవలయునని విన్నవించుచున్నాను. విరాళములు ఋణనివారణసంఘపు కార్యదర్శి యన్. మృత్యుంజయ శాస్త్రి పబ్లికు ప్రాసిక్యూటరుగారికి పంపవలెను. విరాళములు అందినట్లుగ కార్యదర్శి పత్రికలయందు వివరములను ప్రకటించుచుండెను.

విశాఖపట్నం నీటికరవు

మునిసిపాలిటి, ప్రభుత్వమువారలఅశ్రద్ధ

త్రాగుటకైనను సరిపోవునంత నీరులేదు

విశాఖపట్నం, ఏప్రిలు 1:—

విశాఖపట్నంనుండి న్యాయవాదులపంపు కార్యదర్శి సుబ్బారావుగారు ఇట్లు వ్రాయుచున్నారు:—

విశాఖపట్నంలో నీటికరవు తీవ్రముగనున్నది. నగరమున 60 వేలమంది ప్రజలున్నారుగాని త్రాగుటకుకూడ సరిపోవునంతనీరుదొరకుట లేదు. నీటి సప్లయిస్కీము ననుసరించి దినమునకు 132 వేల గాలనులు సప్లయికావచ్చునుగాని ప్రస్తుతము 100 వేలగాలనులుకూడ సప్లయిఅగుట లేదు. మునిసిపాలిటివారి ఇండ్లకొళాయిలు దినమునకు ఒకగంట మాత్రమే నీరుసప్లయి చేయుచున్నవి. ఈ గంటకాలములో నీటికైవచ్చువారిసంఖ్య అత్యధికముగ నుండుటచే ఇంటికొక కుండ నీరైనను దొరకుట లేదు.

కడచిన 6, 7 సంవత్సరములనుండి విశాఖపట్నంలో నీటికరవు ప్రతిసంవత్సరము తప్పుట లేదు. ప్రతిసంవత్సరము వేసవికాలమున విశాఖపట్నం ప్రజలు త్రాగుటకు నీరులేక బాధపడుచుయున్నారు. కాని ప్రభుత్వమువారు గాని మునిసిపాలిటివారుగాని ఈదుస్థితిని తొలగించుటకై ఇంతవరకు ఎట్టి చర్యతీసికొనలేదు. మహేంద్రగడ్డస్కీమువిషయమై చర్చలతో అధికారులు కాలహరణము గావించుచున్నారు. విశాఖపట్నం ప్రజలు నీరులేకపరితపించుచుండ ప్రభుత్వయంత్రము మామూలు ప్రకారము మందగతినిసాగుచున్నది. ఇప్పుడుకూడ ప్రభుత్వమువారు మునిసిపాలిటివారు ఈ విషయమై అశ్రద్ధ చూపుచున్నారనియే చెప్పవలెను. తాత్కాలిక నివారణ ప్రయత్నములనుకూడ మునిసిపాలిటి వారు ప్రారంభింపలేదు. బావులను త్రవ్వించుటకుగాని, ఉన్ననీరును సమముగ పంచిపెట్టుటకుగాని మునిసిపాలిటి వారు ప్రయత్నించుటలేదు. విజయనగరము నుండి నీరుతెచ్చి విశాఖపట్నం ప్రజలకు సప్లయిచేయవలయునను ఒక సూచన గావింపబడినది. కాని ఇందులకు విజయనగరం మునిసిపాలిటీవారు అంగీకరించలేదని తెలియుచున్నది.

ఈసందర్భమున మంత్రులు ఈనగరమునకు వచ్చి నగరపు దుస్థితిని మాచివెళ్లి రేగాని ఫలితము శూన్యముగనున్నది. విశాఖపట్నం ప్రతినిధులు కూడ శాసనసభలో ఈ విషయమున మౌనము శ్రద్ధవహించియుండ ఆంగ్లో ఇండియను పంథపు ప్రతినిధి బరుగారు ప్రభుత్వమువారి దృష్టిని ఈసమస్యవైపునకు త్రిప్పినందులకు విశాఖపట్నంప్రజలు బరుగారికి కృతజ్ఞులైయున్నారు. ఈ దుస్థితిని తాత్కాలికముగ నివారించుటకై తగుయేర్పాటులు గావింపవలయునని కోరుచు స్థానికన్యాయవదంపథమువారు ప్రభుత్వమువారికి తంతివార్త పంపిరి

ఇందులకు కన్నీరు తుడుచుమాటలతో ప్రభుత్వంవారు ప్రత్యుత్తరమంపిరి. విశాఖపట్నం ప్రజలు గొప్పపథ జరిపి వెంటనే అధికారులు తగుచర్య తీసికొనవలయునని కోరుచు తీర్మానములు గావించిరి. ఈవిన్నపమును అధికారులు పెడచెవిపెట్టిరని నమ్ముచున్నాను. వెంటనే తగుచర్య తీసికొనకుండిన విశాఖపట్నం ప్రజలదుస్థితివర్ణనాతీతముగ నుండును. తాత్కాలికముగ ఈక్రింది కార్యములను చేయవలయునని ప్రభుత్వమువారికి సూచించుచున్నాను:—

1 ప్రతివార్డునందు గొట్టపుబావులను నిర్మింపవలెను.

2 ప్రతి కుటుంబముయొక్క అవసరములకు తగినంతనీటిని సప్లయిచేయుటకు ఏర్పాటులు చేయవలెను.

3 విజయనగరమునుండి రయిలుద్వారా నీటిని తెప్పించవలెను.

4 విశాఖపట్నం ప్రాంత్యమున నీటిసప్లయి సౌకర్యములను పరిశీలించి వాటిని ఉపయోగించుకొనుటకై తగు ఏర్పాటులు గావింపవలెను.

తూర్పు కృష్ణాజిల్లా కాంగ్రెసు సంఘము

ప్రకటన

మచిలీపట్టణము, ఏప్రిల్ 4:—

తూర్పు కృష్ణాజిల్లాలోని తాలూకా కాంగ్రెస్ సంఘముల అధ్యక్షు, కార్యదర్శుల యొక్కయు, కార్యనిర్వాహకవర్గముల యొక్కయు, ఎన్నికలు ఈ క్రింద తెలుపబడిన వారిచే, ఈ క్రింద నుదహరింపబడిన స్థలములలో, ది 12-4-1938 వ తేదీ. మంగళవారం మధ్యాహ్నం 3 గంటలకు జరుపబడును.

గుడివాడ తాలూకా:— శ్రీ కానూరి బలరామయ్యగారిచే గుడివాడలో శ్రీ కేతవరపు లక్ష్మీనరసింహారావుగారి గృహమునందు జరుపబడును.

దివితాలూకా:— శ్రీ కంకంసేని గోపాలరావు గారిచే, ఆవనిగడ్డలో నాటకశాలలో జరుపబడును.

బందరు తాలూకా:— శ్రీ జక్కా వెంకటలక్ష్మీనృసింహారావు గారిచే, బందరులో జిల్లా కాంగ్రెస్ పంథ కార్యాలయములో జరుపబడును

కైకలూరు తాలూకా:— శ్రీ పండ్రంగి శ్రీరామమూర్తి గారిచే, కైకలూరులో త్రావెలర్స్ బంగాళాయందు జరుపబడును.

వీ॥ గోపాలకృష్ణయ్య చౌదరి,
ప్రధాన కార్యదర్శి.

అహమదాబాదు షేరు మార్కెటు

డైరెక్టర్లకు వర్తకులకు భేదాభిప్రాయము

అహమదాబాదు, ఏప్రియల్ 5:—

స్థానిక షేరుమార్కెటులో కొంతదినములనుండి "కాలిళ్ళో" వాటాలనగా పెరుగుచుండెనుకాని నిర్ణయము లేకుండా మార్కెటును మూసివేయవలెనని డైరెక్టర్లు నిశ్చయించిరి. వర్తకులు నేటు శరభాయి దయాభాయిగారి నాయకత్వమున జిల్లా కోర్టులో సివిల్ సూటు దాఖలు చేసిరి. మార్కెటు తెఱచి, వ్యాపారమును సాగించుచుండవలెనని కోర్టువారు ఇన్‌జంక్షన్ జారీచేసిరి. కేసు విచారణ ఈనెల 12 తేదీ.

జిల్లాకోర్టువారు డైరెక్టర్లకు ఇన్‌జంక్షనులను జారీ చేసినను షేర్ మార్కెటును నేడు మూసివేసిరి. (అ. ప్రె.)

నోటీసు

మద్రాసు కార్పొరేషన్

ప్రకటన పన్ను విధించు క్రమము

1938 ఏప్రిల్ 20 వ తేదీ లగాయతు ప్రకటనలమీద పన్ను విధించుట అమలులోనికివచ్చును. ప్రకటనలను చేయవలసినవారు, ప్రకటన చేయబడుటకు, ప్రకటన పత్రికలను ముద్రించుటకు, ప్రకటనలను పెయింటింగుచేయుటకు, యితర యేవిధముగానైనను ప్రదర్శించుటకు, చాలినంత ముందుగానే, కమీషనరుగారిచే నిర్ణయింపబడిన అచ్చుఫారములు వ్రాతమూలముగా రెండుప్రతులు పూర్తిచేసి (అచ్చుఫారములు మద్రాసు కార్పొరేషను రివిన్యూ ఆఫీసరుగారివద్ద దొరకును) సదరు నోటీసు కమీషనరుగారికి అందజేయవలెను లేదా పంపవలెను. ప్రకటనలున్నూ, ప్రకటనలు ప్రదర్శింపబడు స్థలములన్ను ఆమోదింపబడినతరువాత, ఈ ప్రకటనలకు యెంతపన్ను చెల్లింపవలయునో ప్రకటన దారులకు తెలియజేయబడును. సదరు పన్ను చెల్లించినతరువాత పర్మిట్లు జారీచేయబడును. సదరు పర్మిటులోని నిబంధనలకు లోబడి అప్పుడుమాత్రమే ప్రకటనలను ప్రదర్శింపవలెను.

ఆర్. సుబ్బయ్య,
5-4-38. కమీషనరు.

గుట్టపుబండ్లవాండ్ర హర్తాలు

పబ్లిక్ స్టాండులో సౌకర్యములను అపేక్షించుట

క్రొత్తఢిల్లి, ఏప్రియల్ 5:—

యస్. పి. సి. ఎ. ఆసుపత్రులలో పశువులకు చికిత్స సరిగా చేయుటలేదు. పబ్లిక్ స్టాండులలో బండ్లవాండ్రకు తగిన సౌకర్యములు లేవు. డిల్లీ మునిసిపాలిటీవారు తాము చేసిన వాగ్దానములను నెరవేర్చలేదు. ఇంగుమూల మానవతమ అసమ్మతిని చెల్లడించుటకుగాను గుట్టపుబండ్లవాండ్రందరు నేడు హర్తాలు జరిపిరి. (అ. ప్రె.)

అంతర్జాతీయ రసాయన శాస్త్రజ్ఞుల సమావేశము

బెంగుళూరు, ఏప్రిల్ 5:—

అంతర్జాతీయ రసాయన శాస్త్రజ్ఞుల సమావేశము రోములో మే నెల 16 వ తేదినుండి 21 వ తేది వరకు జరుగును. ఈసమావేశమునకు బెంగుళూరు సెంట్రల్ కళాశాల రసాయనశాస్త్రజ్ఞుడాక్టరు బి. చంద్రరావుగారుహాజరగుదురు. (అ.ప్రె.)

ఉప్పును పరిశుభ్రముచేయు విధానము

కరాచీ వర్తకుడు కనిబెట్టెను

కరాచీ, ఏప్రియల్ 4:—

కరాచీ ఉప్పు వర్తకుడగు హెచ్. గ్రీన్ ఫీల్డుగారు ఈమధ్యనే ఉప్పును పరిశుభ్రపఱచు విధానమును కనిబెట్టిరి. ప్రస్తుతము ప్రజలు ఇండ్లలో వాడుకొనుచుండు ఉప్పులో మలిన పదార్థముండును. ఉప్పును పరిశుభ్రము చేయుటకు యూరోపులో కొన్నిపద్ధతులు ఆచరణయందున్నవి. వీటికి గ్రీన్ ఫీల్డుగారి పద్ధతికి భేదమున్నది. వీరిపద్ధతికి వ్యయముగూడ తక్కువ. వీరు పరిశుభ్రము చేసిన ఉప్పును బొంబాయిలోని శాస్త్రజ్ఞులు పరీక్షించిరి. పరిశుభ్రము చేయుటలో ఉప్పును చేతితో ముట్టుకొనవలసిన అవసరములేదు. నుమ్మ మలిన పదార్థములన్నిని తొలగిపోవును. ఈరీతిగా తయారైన పరుకు తెల్లగా ఉండును. పరిశుభ్రముచేయు యంత్రములను వివిధప్రాంతములందు వాడుకొనవచ్చునని యు, ఇందు మూలమున రవాణా ఖర్చు తగ్గునని యు వీరు స్పష్టపరచిరి. (అ. ప్రె.)

బెంగాల్ నాగపూర్ రైల్వే కంపెనీ లిమిటెడ్.

(ఇంగ్లండులో యిన్‌కార్పొరేటు కాబడినది)

దిగువ స్టేషనులనుండి

తిరుపతి యాత్ర

రైల్వేస్టేషనుకు ప్రత్యేకపు 14 రోజుల రిటర్న్ టిక్కెట్లు తక్కువ చార్జీలలో 3-వ తరగతి ప్రయాణీకుల కొసంగబడును.

బరంపురం (గంజాం)	తిరూరు	పార్వతీపురం
ఇచ్ఛాపురం (గంజాం)	చికాకోల్ రోడ్	సాలూరు
పర్లాకిమిడి	పొందూరు	బొబ్బిలి

తిరుపతి యాత్రకు ప్రయాణము మరియొక మార్గమున

(వాల్తేరు మద్రాసు మీదుగా గాని లేక వాల్తేరు, గూడూరు, మీదుగా గాని) చేయవచ్చును. మధ్య స్టేషనులలో అవసరమైన యెడల ఆగవచ్చును.

చార్జీలు యితర వివరములకు స్టేషన్‌మాస్టర్లను అడిగి తెలిసికొనుడు.

విడుదలయైనది! విడుదలయైనది!!

ఆబాలగోపాలము నాకర్షించినది

సికింద్రాబాదు, విజయనగరం, బెజవాడ, బందరు, యేలూరు నగరములలో క్రిక్కిరిసిన ప్రేక్షకులతో పటము నడచుచున్నది. స్థలము లేక వేనకువేలు తిరిగిపోవుచున్నారు.

జయా ఫిలింసు లిమిటెడ్ వారి సంవత్సరాదికానుక

కృష్ణజరాసంధ

6-4-38 తేదీన రాజమండ్రి - శ్రీకృష్ణ సినిమా హాలులోను కాకినాడ - క్రౌన్ టాకీసులోను విడుదల యైనది.

10-4-38 తేదీన గుంటూరు ఫిలిప్సు టాకీసులో విడుదల కానున్నది.

మీమీ నగరములకు త్వరలో రానున్నది.

గగ్గయ్య, రాజమ్మ, రామకృష్ణశాస్త్రి, దుర్గాకుమారి మొదలుగాగల సుప్రసిద్ధ నటీబృందము పాల్గొనినది.

నేడే మా చిత్రమును దర్శించి ఆనందింపుడు.

దర్శకులు:—చిత్రపు నరసింహారావుగారు.

Apply for booking to:— **Messrs JAYA FILMS Ltd,**
Mirzapur House, Mylapore, MADRAS.

ఆంధ్రదేశవార్తలు

గుడివాడ

వ్యవసాయసేవక సభ

(స్వకీయ విలేఖరి)

గుడివాడ, ఏప్రిల్, 4:—

ప్రథమ కృష్ణామండల స్వరాజ్యసాయి సేవకసభ యిదివరలో ప్రకటించిన ప్రకారము గుడివాడ సేవాశ్రమ భవనమందు గాక, గుడివాడ మ్యునిసిపల్ పరిహద్దులలో నన్న మందపాడు గ్రామములో యీ 10 వ తేదీన జరుగును. శ్రీయుత ఎన్నేని సుబ్రహ్మణ్యముగారికి బదులు లేమల్లె రత్నంగారు ఆహ్వానసంఘాధ్యక్షులుగ నుందురు. సేవాశ్రమభవనమునందు మంత్రి మునిసామిపిళ్లె గారు పతాకోత్సవమును గావింతురు. సభాప్రదేశమునందు రాయడు గంగయ్యగారు పతాకమును నెగురవేయుదురు. కృష్ణాకలెక్టరు శ్రీయుత టి. భాస్కరరావు ఐ. సి. యస్. గారు మునిసిపల్ సేవా కోఆపరేటివు సొసైటీకి ప్రారంభోత్సవమును గావించెదరు. జిల్లావ్యవసాయసేవ యూనియనును, పార్లమెంటరీకార్యదర్శి శ్రీయుత యన్. యస్. వరదాచారిగారు ప్రారంభింతురు. మరియు శ్రీయుతులు బాపినీడు, బి సూర్యనారాయణమూర్తి గారలువచ్చెదరని తెలియచున్నది గౌ॥ మంత్రిగారు 10 వ తేదీ వుదయం మూడ్లైల్ స్టేషనులో దిగి అంగలూరులోని ఏడెళ్ల శ్రీరాములుగారి పశువైద్యశాల సాంవత్సరికోత్సవమునకు అధ్యక్షత వహించి పిదప మందపాడునకు విచ్చేయుదురు.

గుడివాడ మ్యునిసిపల్ ఎన్నికలు

గుడివాడ మ్యునిసిపల్ స్పెషలు ఆఫీసరు శ్రీయుత పి. యస్. వానుదేవన్ గారు గుడివాడ మ్యునిసిపల్ సంఘసభ్యుల ఎన్నికల సందర్భములో వివిధ కార్యక్రమములకు యీ దిగువ తేదీలను ప్రస్తుతము నిర్ణయించియున్నారు. ఈనెల 7 వ తేదీ ఎన్నికలు జరుగునని నోటీసు ప్రకటన, 16 నామినేషను పత్రములు దాఖలుచేయుటకు, 19 వాని పరిశీలన, 20 పరిశీలన నామినేషనులు ప్రకటన, 30 వ తేదీ ఎన్నికలు, మేనెల 2 వ తేదీ ఓట్లు లెక్కింపుట.

నూజివీడు

మొహరమునుగురించి సభ

(స్వకీయ విలేఖరి)

నూజివీడు, ఏప్రిల్ 4:—

3-4-38 వ తేదీ సాయంకాలము 6 గంటలకు నూజివీడులోని యువజనసాంఘిక సమితివారి పటమందిరమున మొహరము పండుగయొక్క ప్రాముఖ్యమును గురించి తెలియబలచుటకు హిందూ, ముసల్మాను మహాసభ జరిగినది. బ్రహ్మశ్రీ పాలపర్తి నరసింహంపంతులుగారు సభాధిపతులుగా నుండిరి. బ్రహ్మశ్రీ వావిలాల అప్పయ్యశాస్త్రిగారు, మహమ్మదు అబ్దుల్ సలాముసాహెబు, మహమ్మదు ఆజముసాహెబు మున్నగు హిందూ, ముసల్మాను పెద్దలు సభ నలంకరించిరి. అధ్యక్షులవారు ఉపన్యసించుచు, హజరతుమహమ్మదు ప్రవక్తవారి ఆనంతరము ముగ్గురు ఖలీఫాలు (మతపీఠాధిపతులు) ధర్మాధికారము వహించిరి. ఆపైనుక హజరతు హసేను ఇమామ్‌గారు పీఠాధిపతులైయుండిరి. వీరికి 72 మంది అనుచరులైయుండిరి. దమస్కు గవర్నరయిన యజీదునకును, హజరతు ఇమామునకును ప్రబలవిరోధ ముండెను. వారికిని వీరికిని కర్బలా క్షేత్రములో గొప్ప యుద్ధము జరిగెను. ఆయుద్ధములో హజరతుహుస్సేన్ ఇమాము భార్యా, బిడ్డలు, బంధువులు, మిత్రులతోసహా తంపబడెను. ఇస్లామీయతమును సంరక్షణచేయుటనిమిత్తమే, హజరతుహుస్సేనుఇమాము ప్రాణములర్పించినందులకు, ఆత్యాగమును పంస్మరించుటకే ఈ మొహరముపండుగ జరుగుచున్నదని సెలవిచ్చిరి. అటుపైనుక మహమ్మదు సలాము సాహెబుగారును, హజరతు ఇమాముసాహెబుగారు చరిత్రము నుగ్గడించిరి. మతిశోందటలు ఉపన్యసించిన పైనుక సభ జయప్రదముగా ముగింపబడెను.

దొంగతనములు

కడచినరాత్రి ఈ వూరిలోని పెద్దబజారులో కొన్ని కొట్లు దొంగలు పగులగొట్టిరి. పెనుగొండ విశ్వనాథంగారి టిడీకొట్టు కందనపు జగన్నాథాచార్యులవారి నగలకొట్టు, సిరికొండ రామదాసుగారి ఇనుప (చిల్లర) కొట్టు జరీనర పయ్య అబ్దుల్లా సాహెబుగార్ల బట్టలకొట్లును, తాళములు పగులకొట్టి లోపలప్రవేశించిరి. కొన్ని కొన్ని కొట్లల్లో కొంతకొంత పరకపోయినది. కొల్లా రామయ్యగారి కొట్టుతాళము పగులకొట్టి నారుగాని లోపల ప్రవేశించలేకపోయిరి. ఆ ప్రక్కనే ఉన్న చాకినీడిఆంజనేయులుగారికొట్టు తాళపు బందును పగులగొట్టుటకు ప్రయత్నించిరి గాని సాధ్యపడలేదుకాదు. పోయిన పరకు మొత్తము నాలుగురుపాయలుండునని జనులు అంచనా వేయుచున్నారు. కాని ఎంత విలువగల పరకుపోయినది సరిగా అంచనా తెలియుటలేదు. దొంగలజాడ తెలియలేదు. పోలీసువారు విచారించుచున్నారు.

పశువు

ఎండలు అధికముగా ఉండుటవల్ల బావులు నీరు ఎండిపోయినది. ఇప్పుడే ఇట్లుండగా, ముందు ఎట్లుండునోయని ప్రజలు భయపడుచున్నారు.

బందరు

కృష్ణాడిస్ట్రిక్టు ఇండస్ట్రియల్ మహాసభ

(స్వకీయ విలేఖరి)

బందరు, ఏప్రిల్ 4:—

నిన్న సాయంకాలము రాబర్టుపేటలోని శ్రీలక్ష్మీనరసింహ సోమయాజివారి లైబ్రరీహాలునందు కృష్ణాడిస్ట్రిక్టు యిండస్ట్రియల్ వారి సంఘయాజమాన్యమున, సభ శ్రీయుత మోటమర్రి లక్ష్మీనారాయణగారి యాధిపత్యమున జరిగెను. శ్రీయుతులు తేకుమళ్ల రామచంద్రరావుపంతులుగారు మాటూరి వెంకటలక్ష్మీనరసింహారావుగారును "యిండస్ట్రీస్ అందు ప్రాఫిట్సు" మీద నుపన్యసించిరి. తర్వాతను కృష్ణాజిల్లా యిండస్ట్రియల్ మహాసభ యీనెల 13-వ తేదీన బందరునందు జరుపుటకును, ఆన్ధ్రపత్రిక సంపాదకులగు శ్రీయుత తేకుమళ్ల రాజగోపాలరావుపంతులుగారు అధ్యక్షత వహించుటకును నిశ్చయింపబడెను. ఈమహాసభకు ఆహ్వాన సంఘము నుశ్రీయుతులు తటవర్తి నాగభోతరావు, మోటమర్రి లక్ష్మీనారాయణ, ఉదయగిరి గోపాలకృష్ణయ్య, టి. రామచంద్రరావుగార్లతో నేర్పాటు చేయడమైనది. శ్రీయుతులు చిట్టూరిరామారావు, టి. రామచంద్రరావుగారలు ఆహ్వానసంఘమునకు జాయింటుసెక్రటరీలుగను ఎన్నుకొనబడిరి.

తూర్పుకృష్ణా కాంగ్రెసుసంఘము

తూర్పుకృష్ణా కాంగ్రెసుసంఘమునకు, ప్రెసిడెంటు, జనరల్ సెక్రటరీ, జాయింటు సెక్రటరీలు, వర్కింగుకమిటీ, సివికుబోర్డులు ఎలెక్షనులు నిన్న సాయంకాలము బందరు పురమందిరమున జరిగెను. శ్రీయుత దుగ్గిరాల బలరామకృష్ణయ్య చౌదరిగారు అధ్యక్షుని ఎన్నిక జరపిరి.

శ్రీయుత కొల్లిపర సూర్యయ్యగారు పోటీ లేకుండ అధ్యక్షులుగా నెన్నుకొనబడిరి.

శ్రీయుత వీరవల్లి గోపాలకృష్ణయ్య గారు జనరల్ సెక్రటరీగాను, రామిరెడ్డి సుబ్బారెడ్డి, పండ్రంగి శ్రీరాములుగార్లు జాయింటుసెక్రటరీలుగా ఎన్నుకొనబడిరి.

వర్కింగుకమిటీ మెంబర్లు:— (1) పమ్మెట అక్కయ్యనాయుడు (2) యర్రంశెట్టి కృష్ణమూర్తి (3) దుక్కిపాటి నాగేశ్వరరావు (4) తేములపల్లి వెంకటగోపాలరావు (5) మందలి వీరరాఘవరావు (6) మత్తి వెంకటేశ్వర్లు (7) వల్లమొర్తురంగదాసు (8) కేతవరపు లక్ష్మీనరసింహారావు (9) చలపాని నాగభూషణము, (10) ఈడుపుగంటి లింగయ్య (11) తమ్మా నారిరెడ్డిగార్లు ఎన్నుకొనబడిరి. సివిలుబోర్డు:— (1) ఆతూరి నాగేశ్వరరావు (2) పమ్మెట అక్కయ్యనాయుడు (3) తేములపల్లి వెంకటగోపాలరావు (4) దుగ్గిరాల బలరామకృష్ణయ్య, (5) ముట్నూరి కృష్ణారావుగార్లు ఎన్నుకొనబడిరి.

తూర్పుకృష్ణా కాంగ్రెసుకమిటీవారు యీనెలలో తుంగభద్ర ఆంధ్రరాష్ట్రీయమహాసభకు శ్రీయుత యం. పల్లంరాజుగారిని ప్రెసిడెంటుగా ప్రాపోజుచేసిరి.

తిరుత్తని

తాలూకా రైతుయాత్రాదళమువారు అధికారులకు విజ్ఞప్తిని సమర్పించుట

(స్వకీయ విలేఖరి)

తిరుత్తని, ఏప్రిల్ 2:—

తిరుత్తని తాలూకా గ్రామములలోని జమీందారయితులు సుమారు రెండువందలమంది శ్రీయుతులు యలవర్తి మునిస్వామిరాజుగారి నాయకత్వమున జాతీయపతాకములతో నూరేసుచు గ్రామములయందు సంచార మొనర్చుచు ప్రచారప్రబోధములు గావించుచు మొన్నటిదిన మీయూరికి వచ్చిరి. ఈయాత్రాదళమునకు తిరుత్తని టౌన్ కాంగ్రెసుసంఘమువారు స్వాగతము పంగి సత్కరించిరి.

ఆనాడు సాయంత్రము దిగువ తిరుత్తని రెడ్డి సుంటగట్టున యీయాత్రాదళముతో గలిసిన బహిరంగసభయొకటి జరిగినది. ఆసభలో పి. పంజీవి రాజు, వి. కె. కృష్ణమాచార్యులు ఇచ్చిపుత్తూరు నారాయణస్వామి ఆచారిగారలు జమీన్‌రయితు, ఉద్యమము, ఋణనివారణచట్టము మున్నగు విషయములనుగూర్చి గంభీరముగ నుపన్యసించిరి. ఈ సభ పూర్తియైన తరువాత యాత్రాదళము వారు యూరేగింపుతో బయలుదేరిపోయి స్థానిక సబ్ మాజస్ట్రేటువారగు ఆర్. కృష్ణన్ బి. ఎ. గారి వద్ద చెన్నరాష్ట్ర ప్రభుత్వ ప్రధానామాత్యునకు వ్రాసికొనిన పెద్ద మెమొరాండమును సమర్పించి ఆరాత్రికే వారివారి స్వస్థానములకు వెళ్లిపోయిరి.

ఆత్మహత్య

ఈ యూరిలోని "యీస్టు అండు వేస్టియూటిక్ కంపెనీ"లో జవానుపనియం దుండిన సుబ్రహ్మణ్యం అను యాదవకుర్రవాడు సుమారు పదియైదేండ్ల యీడుగలవాడు నిన్నటిదిన మదయము యీ యూరియందలి దొరవారిచేటకు దక్షిణభాగమున నొక రెప్పలచెట్టున ఉరివేసికొని చచ్చివ్రేలాడుచుండుటను స్థానికపోలీసులు తెలిసి పంచాయితీగావించిరి. ఉరివేసికొనిన సుబ్రహ్మణ్యం మరణమునుగూర్చి పందియములు వెలువడుటచే శవమును పోస్టుమార్టము కొఱకు పంపబడినది. అకాలకుండు డాక్టరుగారు శవపరీక్షచేసి ఆత్మహత్యయని చెప్పినందున యీమరణము ఆత్మహత్యయని తీర్మానించి శవమును బంధువులకిచ్చివేయబడినది బంధువులు శవఖననాదికలాపములు గావించుకొనిరి.

తెనాలి

6 సంవత్సరములపిల్లకు దొంగపెండ్లి

(స్వకీయ విలేఖరి)

తెనాలి, ఏప్రిలు 4:—

తెనాలితాలూకా కంచర్లపాలెంలో చుక్కపల్లి పెదవెంకటరత్నం కుమార్తె 6 సంవత్సరములవయస్సుగల గంగమ్మకును పిల్లను మద్దిపాటి కోటయ్యకొయనకుప్రవాడు వానికిచ్చి యిరువురు కలసి పదరుగంగమ్మను అర్ధరాత్రివేళ తీసుకొనిపోయి పరిమిదేవాలయములో దొంగతనముగా కోటయ్య వివాహము జేసుకొనినాడని, పదరు కోటయ్యతల్లిని కోటయ్యను పెండ్లిచేసుకొనిన వానిని తెనాలి పోలీసువారు అరెస్టుచేసి తీసుకొని వచ్చి సబ్‌జైలునం దుంచిరి.

మహతి

తెనాలినుండి శ్రీయుత వానిరెడ్డి వెంకటసుబ్బయ్యగారి సంపాదకత్వముక్రింద నూతనముగా మహతియను మాసపత్రిక సారస్వత రాజకీయాదులుగల వ్యాసములతో వెలువడునని యీ, యేప్రియలు 10 వ తేదీదినాడు మొదటిసంచిక వెలువడునని తెలియుచున్నది.

శేషను కోర్టుకు కమిటుజేయుట

లోగడ తెనాలితాలూకా కొలకలూరి గ్రామమున ఒక మాలకుర్రవాడు వసికర్రలతో నలుపుర్రు మాలలుకలని కొట్టి చంపినవారని తెనాలి పోలీసువారు మేజిస్ట్రేటుగారి వద్ద శేషను బెట్టగా విచారించి యిరువురు నిర్దోషులని తదలి మిగిలినవారిని శేషను కోర్టుకు కమిటు జేసిరని తెలియుచున్నది.

బీదలకు అన్నదానము

తెనాలిలో శాంతి భవనమునందు శ్రీయుత కాపుమాను రామస్వామిగారిచే కాయ కష్టము జేయలేని కుంటిగుడ్డి అనాథలకు మార్చి నెలలో సుమారు పది వందల మందికి పైగా భోజనములు పెట్టబడెను.

కాఫీహోటళ్ల దావాలు పరిష్కరింపబడుట

తెనాలి మారీసుపేటలో లోగడ మునిసిపల్ రోడ్డు మార్జిను స్థలములో కాఫీహోటళ్లు పెట్టుకొనుటకు మునిసిపల్ వారిదగ్గ నుండి మూడు సంవత్సరములకు లైసెన్సు పొందియుండిరి. యీలోగా కమీషనరుగారు కలెక్టరుగారి ఆర్డరు ననుసరించి పదరు లైసెన్సులు మూడు సంవత్సరములకు యిచ్చుటకు మునిసిపల్ వారికి అధికారము లేదనియూ, పదరుస్థలము గవర్నమెంటు వారిదనియూ, వెంటనే కాఫీహోటళ్లు ఖాళీచేయవలసినదిగా నోటీసిచ్చి కూలీలచే పదరు పాకలను పగులగొట్టించుచుండగా కాఫీహోటళ్లవారు తెనాలి మునసబ్ కోర్టులో యింజక్షన్ దావాలు దాఖలుజేయుచూ మూడు సంవత్సరములకాలము వరకూ వెళ్లుటకు వీలులేదనియూ నష్టకష్టములకు బాధ్యులము గామని తెలియజేసిరి. మున్సబుగారు విచారించి మూడు సంవత్సరములవరకూ లైసెన్సు ఖాయపరచుచూ తీర్పొసంగిరి. కాఫీహోటళ్ల వారి తరఫున శ్రీయుత వడింపల్లి వరసింహారావు పంతులుగారు వాదించిరి.

నారాయణవరం

కాంగ్రెసు సంఘసభ

(స్వకీయ విలేఖరి)

నారాయణవరం, ఏప్రిల్ 4:—

31-3-38 యీదినం సాయంకాలము 7 గంటలకు నారాయణవరం గ్రామ కాంగ్రెస్ కమిటీ శ్రీయుతులు డాక్టర్ జి. జయరామయ్యరుగారి ఆధిపత్యమున సమావేశమై యీదిగువతీర్మానములను యేకగ్రీవముగా ఆమోదించిరి.

(1) రైతు ఋణనివారణచట్టము, మద్యపాన బహిష్కరణమును ప్యాసుచేయించినందులకు ప్రధానామాత్యులను శ్రీయుతులు సి. రాజగోపాలాచార్యులవారిని అభినందించడమైనది.

(2) వార్ధావిద్యావిధానమును మొట్టమొదట నారాయణవరమునందు ప్రవేశపెట్టవలెనని గవర్నమెంటువారిని కోరడమైనది.

కుప్పం

మిడిల్‌స్కూలు భవనముపై జాతీయపతాక ప్రతిష్ఠాపన

కుప్పం, ఏప్రిలు 4:—

1-4-38 తేది శుక్రవారం వుదయం కుప్పం ప్రాథమిక పాఠశాల భవనముపై జాతీయపతాకోత్సవము జరుపను యీ తాలూకా జిల్లాబోర్డు యింజనైరు శ్రీయుత ఎల్. సుందరరాజ అయ్యంగారు వారిని పాఠశాల ప్రధానోపాధ్యాయులైన శ్రీ చంద్రశేఖర అయ్యరుగారు కోరిరి. అందు పై పాఠశాల బాల బాలికలచే జాతీయగీతము పాడబడెను. తదుపరి శ్రీయుత ఎల్. సుందరరాజ అయ్యంగార్లు వారు పైపతాకములు యొక్క గుణగణములు పొగడుచు పైపతాకమును యెగురవేసిరి. తదుపరి పైపాఠశాల వుపాధ్యాయులు శ్రీ టి. నారాయణస్వామి శెట్టిగారు ప్రస్తుత పరిస్థితులను గురించి వుపన్యసించిరి.

(స్వ. వి.)

తుంగతంపర

శాసనోల్లంఘనముచేసిన గ్రామోద్యోగులు

(స్వకీయ విలేఖరి)

తుంగతంపర, ఏప్రిలు 4:—

1930 సం॥రమున సత్యాగ్రహోద్యమములో శాసనోల్లంఘనము గావించిన తుంగతంపర గ్రామోద్యోగులు, గ్రామమునసబు శ్రీయుతులు ప్రవాయజ్ఞేశ్వర శాస్త్రిగారును, గ్రామకరణము శ్రీయుత నాగులకొండ వెంకటాచలం పంతులుగారును 1 సంవత్సరము శిక్షనుభవించుచుండగా 1931 లో గాంధి ఇర్విన్ ఒడంబడికనను సరించి విడుదల చేయబడిరి. వీరు తమ యుద్యోగములకు రాజీనామాలను 30-5-1930 దీని యిచ్చివేసిరి. అప్పటినుండి నేటివరకు వీరి యుద్యోగములలో యితరులు ఖాయపరుపబడిరి. అట్టి వీరి యుద్యోగములు మద్రాసు కాంగ్రెసు ప్రభుత్వమువారు తిరిగి యిచ్చివేసిరి. నిన్నటిదినమే శ్రీ కాకరం సబ్ కలెక్టరు యస్. చక్రవర్తి, యం. ఎ. ఐ. సి. యస్ గారు అర్డర్లనుపంపిరి. ఉభయులు స్వీకరించినట్లు తెలియుచున్నది. వీరిలో శ్రీయుత నాగులకొండ వెంకటాచలం పంతులుగారు 1932 లో కూడా శాసనోల్లంఘనోద్యమములో పాల్గొని 2 సం॥రములు కఠినవైదు £100 రూపాయిలు జరిమానాలతో (సి) క్లాసు ననుభవించిరి. ఇప్పటికి వీరు ఉ॥ వి॥ జిల్లాలో ప్రజా సేవజేయుచు కాంగ్రెసుసేవ జేయుచున్నారు.

పిఠాపురం

ఘోరహత్య

(స్వకీయ విలేఖరి)

పిఠాపురం, ఏప్రిలు 2:—

పిఠాపురమునకు 4 మైళ్ల దూరమున నున్న విరవ గ్రామమున నిన్న సంవత్సరాది ఉదయం 8 గంటలకు ఘోరమగు నాత్మ్య జరిగినది. శ్రీయుత రావు చిన వెంకట్రాయుడుగారి ఇద్దరు కొమారులు 1 వెంకట గోపాలరావుగారు, 2 యీ రామచంద్ర రావుగారున్ను మనుమడు 3 చెలికాని సూర్యనారాయణ మూర్తిగారున్ను వారి కొబ్బరితోటలో కొబ్బరికాయలు తీయించుకొనుచుండగా వారి స్థలములో నున్న వారి నాళ్లచే కర్రలచే ఘోరముగ బాదుచబడి వెంటనే స్థానికదాక్టరుగారి ఆస్పత్రికి తీసుకొని రాబడిరి. రెండవవారు ప్రాణాపాయస్థితిలో నున్నారు. పోలీసువారు 1. యాళ్ల వరదరాజులు, 2. ఈ. సత్యం, 3. యీ. సూర్యయ్య, 4. యీ. నీలయ్య, 5. కొత్త సూర్యారావు అనువారలను పట్టుకొని సబుజైలులో రిమాండు నం దుంచిరి.

పిఠాపురం, ఏప్రిలు 3:—

రామచంద్రరావుగారు నేటి ఉదయము 7 గంటలకు చనిపోయిరి. 5 వ తుద్దాయి సూర్యారావు నేటి మధ్యాహ్నము 2 గంటలకు పోలీసువారిచే పట్టుబడి జైలులో నుంచబడెను. గోపాలరావుగారున్ను సూర్యనారాయణగారున్ను ప్రాణాపాయము తప్పినటుల కనుపించుచున్నది.

నిడదవోలు

ట్రయూను ఆఫీసరు అరెస్టు

(స్వకీయ విలేఖరి)

నిడదవోలు, ఏప్రిలు 4:—

ది 30-3-38 తేదిని నిడదవోలు పోలీసు సబ్ యిన్‌స్పెక్టరుగారు నిడదవోలునకు సమీపమున నున్న తిమ్మరాజపాలెంగ్రామ ట్రయూను ఆఫీసరు నిడదవోలు సత్యనారాయణగారిని ఆయన గవర్నమెంటుశిస్తు తాత్కాలికముగా అపహరించెనను సెక్షనుక్రింద అరెస్టుచేసిరి. నేను నిడదవోలు పోలీసు సబ్ యిన్‌స్పెక్టరుగారిని యీతని యరెస్టుగూర్చి అడుగగా నిడదవోలుతెండీరినిన్యూ యిన్‌స్పెక్టరుగారు మొట్ట మొదట ట్రయూను ఆఫీసరును అనుమానముపై అరెస్టు చేయవలసినదని కోరిరనియును, అందుల కాయన అంగీకరింపకపోగా రెవిన్యూయిన్‌స్పెక్టరు కారణమును, రికార్డును పోలీసుస్టేషనుకు తీసుకొనివచ్చి రికార్డుమూలమున తాత్కాలిక అపహరణము కనబడుచున్నది కాబట్టి వెంటనే యరెస్టుచేసి తీరవలసినదని బలవంతపెట్టి రనియును, అందుకు వలన మార్చి 30 వ తేదీ మధ్యాహ్నము 1 గంటకు అరెస్టుచేసి లాకప్పులో నుంచి మరునాడు మధ్యాహ్నము కొవ్వూరు రెవిన్యూడివిజనలు ఆఫీసరుగారియెదుట ముద్దాయిని హాజరుపెట్టగా, ఆయనగారు ట్రయ్యూను ఆఫీసరును జామీనుపై విడిచిపెట్టిరనియును దలిపిరి.

ఆంధ్రగ్రంథమాలలోని పుస్తకములు

శతకమంజరి	1	8
బసవపురాణము	2	8
కెల్లాము కాంగ్రెసు అధ్యక్షోపన్యాసము	0	4
తీర్థవిజయపగరము	1	0
భీష్ముడు 1 0 ధమ్మపదము	0	10
ఆత్మకథ (మొదటి భాగము)	0	12
,, (రెండవ భాగము)	1	0
ఆంధ్రవాఙ్మయసూచిక	1	0
ఆంధ్రభారత కవితా విమర్శనము	2	0

ఆంధ్రగ్రంథమాల,
7, తంబుశెట్టివీధి, మద్రాసు.

FILM THEME SONGS
తెలుగు బాలయోగిని
WE HAVE THEM ON Columbia

ఇదివర కెన్నడును తీయని గొప్ప తెలుగు ఫిలిం రికార్డులు.

అచలు తారాగణముయొక్క పాటలు, పద్యములు వినుడు

మిస్ కమలాకుమారి
మిస్ సుందరమ్మ
శ్రీమతి శీతమ్మ
కె తిలకం
మిస్ వరలక్ష్మి
నాగరాజేశ్వరి
ఆరణి సత్యనారాయణ
ఇంకా యితరులు.

చక్కని ఆరు కొలంబియా రికార్డులలో రికార్డు చేయబడినవి.
నెం. జియు 794-799 ప్రత్యేకపుస్తకముతో ఆర్ 13-8
ప్రతి రికార్డు ప్రత్యేకముగా తీసికొనవచ్చును.

ORRS GRAMOPHONE & TALKIES LTD.
MOUNT ROAD MADRAS

బెజవాడ, గాంధినగరములో క్రొత్తగా బ్రాంచీ నెలకొల్పబడినది.

వాడినవి కూడ 'NACET' BLADES పనికి వచ్చును

వాడిన నాసెట్ బ్లేడ్లు యిప్పుడు పనికివచ్చును! తక్కువఖరీదుతో బాగుగ క్షవరము చేయుటయేగాక నాసెట్ బ్లేడ్లు యిపుడు ఉచితముగ బహుమతి పొందుచున్నవి. పెద్ద అక్షరముల ముద్రకలిగిన బ్లేడ్లను పరిశీలింపుడు. (బొమ్మనుచూడుడు) వాటిని ఉపయోగించి, అదిచేర్చి ఉచితముగా బహుమతిని పొందుడు. ఇంతవరకు నాసెట్ బ్లేడ్లను ఉపయోగింపకున్నచో నేడే ఒక ప్యాకెటునకొని వాటిని ఉపయోగించుడు.

నాసెట్ బ్లేడ్లు 3 రంధ్రముల రేజర్లకు పట్టును. 7 అణాలకు 10

NT

"మేను - మేమంతా కొలినాస్ వాడెదము"

కుటుంబములోని యావన్మందికి "కొలినాస్" దంతమలను చిగుర్లను కాపాడును. అది ముఖ్యముగా బిడ్డలకు వాడవలసినదని దంతవైద్యులు శిఫారసు చేయుదురు. కారణమేమనగా, దానియందు విషనివారక శక్తిగలదు. పండ్లను శుభ్రపరచును. కొలినాస్ నిరపాయకరమైనదనియు సెమ్మదిగా గుణమిచ్చుననియు దంతవైద్యులకు తెలియును. పండ్లకదలి ఊడిపోవుటకు కారణభూతములైన నోటి క్రిములను సంహరించును. ఈ కుటుంబము యావత్తు కొలినాస్‌నే వాడెదరు. వారికదియెంతో ప్రీతిగానుండును. మంచివాసన రుచిగలది. తక్కువఖర్చు. ఇతర టూత్‌పేస్టులకంటె దీనిని సగము వాడిన చాలును.

కొలినాస్‌లో జంతువులక్రొవ్వు లేదు. తయారుచేయునప్పుడు అది చేతులతో తాకబడుటలేదు.

కొలినాస్‌తో మీ నవ్వును వికాసపరచుకొనుడు

బిరవ్యయమునకు:— జెడ్డట్యూబు వాడుడు

కొలినాస్ విషనివారకమగు టంటల్ క్రీం

KOLYNOS DENTAL CREAM

53 x

కాకినాడ మ్యునిసిపాలిటీపై ఇంజంక్షను దావా

ఇంటెరిమ్ ఇంజంక్షన్ స్థిరపఱచబడినది

"దీర్ఘకాలపు అనుభవమును గౌరవించవలెను"

జిల్లామున్సబు తీర్పు

(స్వకీయవిలేఖరి)

కాకినాడ, ఏప్రిల్ 4:—

కాకినాడ పౌరులు యింటి కళాయీలకు మీటర్లు పెట్టుకొను పద్ధతికిగాని కళాయివారి వస్తువు పద్ధతికిగాని ఒప్పుకొన వలసినదనెడి బైలా కాకినాడ మ్యునిసిపాలిటీ యీ మధ్య ప్యాసు చేసినదనెడి కారణమున నీటిపంపకమును కట్టి వేయకుండా మ్యునిసిపాలిటీపైని టెంపరరీ ఇంజంక్షన్ యిప్పించవలసినదని గొల్లపూడి సత్యనారాయణగారు మొదలగు పౌరులు కాకినాడ అడిషనల్ డిస్ట్రిక్టు మ్యునిసిఫ్ కోర్టులో దరఖాస్తు చేసిరి. ఈ 2 వ తేదీని కోర్టువారు ఉభయపక్ష వాదములను విని ఇంటెరిం ఇంజంక్షనునుస్థిరపఱచిరి. ఈ బైలా ఉచితానుచితములతేగాదా గల దావా పరిష్కారమగువఱకు యీ యింజంక్షను స్థిరపఱచబడినది. అని కాకినాడ అడిషనల్ డిస్ట్రిక్టు మ్యునిసిఫ్ శ్రీ. రా. త్రి. కె. విశ్వనాథశాస్త్రిగారు ఉత్తరువులు జారీచేసిరి. వారి యుత్తరువున గల అంశము లీ క్రింద తెలుపబడెను.

మ్యునిసిపాలిటీ యొక్క క్రొత్త బైలా అధికారమునకు మించి చేయబడినదనియు మంచినీళ్లను పొందునట్టి పౌరుల దీర్ఘకాలపు అనుభవముతో మ్యునిసిపాలిటీ కలగజేసికొన కూడదనియు వాదులు చెప్పుదురు.

మ్యునిసిపాలిటీ దాఖలుచేసిన కౌంటరులో యథార్థముగా చట్టములను అమలుపరచుచు చట్టబద్ధ కార్యములగిరిలో పని చేయుచున్న చట్టబద్ధమైన సంస్థపై వాదులు ఇంజంక్షన్ పొందరాదనియు, అట్టి సంస్థను పనిచేయకుండ చేతులు కట్టునట్టి ఉత్తరువును జారీచేయుటకు సివిల్ కోర్టునకు జూరిస్‌డిక్షన్ లేదనియు, పకాలములో క్రొత్త బైలాకు అభ్యంతరములు చెప్పకొనక పోవుట వాదుల లోపమనియు, నీటి పంపకము లేగగొట్టినప్పటికిని పౌరులలోద క్షుళాయిలను వాదులు ఉపయోగించుకొనవచ్చునని పబ్లిసిటీగాను చెప్పబడినది. వాదులకు కలిగిన దనెడి హాని ధనమువల్లనైనను పరిహారింపబడనిది కాదనియు ఇంజంక్షను మూలముగావాదులు మ్యునిసిపాలిటీకి కలిగించెడి విశేషనష్టమును వారులు భరించునట్లుగా చేయవలయుననియు ప్రతివాది చెప్పెను.

ఈ ఇంజంక్షను ఫలితముగా, క్రొత్తబైలాలు యిప్పుడు అమలుపరచకపోయినచో స్థానికప్రభుత్వము రూ 700000 లతో మంజూరుచేసిన క్రొత్త నీటి సరుపాయ విధానము ఆపివేయవలసి వచ్చునని యు, అందుల కిదివఱకే చాలసొమ్ము వ్యయమయ్యెనని యు ప్రతివాది వాదించును.

ఇప్పుడు ఆలోచింపదగిన విషయమేమనగా- వాదులు టెంపరరీఇంజంక్షనుకు అర్హులా? బైలాయిం టుప్రకారముగా- పట్టణ నివాసుల విరాళములతో కాకినాడలో మ్యునిసిపల్ వాటర్ వర్క్సు 1902 లో కట్టబడినప్పటినుండి పౌరులు నీటిని పొందుచుండిరి. వాదులభవనములపై ఆస్తిపన్ను మీద స్యూపరటాక్సు ఉండుటవల్ల ప్రతి వాడ నీటికి పన్ను వసూలుచేయుచుండెను. వాదులు పన్ను పైటిలు గలవారి పూర్వమును 1903 నుండి 1909 పంll ల మధ్య ప్రతివాది మ్యునిసిపాలిటీతో కంట్రాక్టులు పడియుండెను. అందువల్ల వాదులు యింట్లకు ఉచితముగా గృహకృత్య వాడుకలకు వాడి నీళ్లను యిచ్చుటకు ఒప్పుకొనెను. అట్టి కంట్రాక్టులు 1920 వ అనుజరిగెను. వాదులు 30 ఏండ్లక్రిందట ఇంజనుకట్టుకొని 30 ఏండ్లనుండియు మంచి నీళ్లను పొందుచున్నారు. కాబట్టి వాదులమీద క్రొత్తబైలాచేసి అదనపుబాధ్యతను విధించుటకు వారికి అధికారములేదు.

మ్యునిసిపాలిటి అందులకు వ్రాత వాజ్మూలములో చెప్పనదేమనగా, అనవసరముగా నీళ్లు వృథాయగుచుండుటచేత గవర్నమెంటుతో కొంత ఉత్తరప్రత్యుత్తరములు జరిగినపిదప క్రొత్తబైలా చేయబడెను. అది గవర్నమెంటుచే సంగీకరింపబడెను. 31-10-32 తేదీగల జి. ఓ. నెం. 225 క్రింద ఈ బైలా ప్యాసుకాబడినది. తగినంత ఫండ్సు లేకపోవుటకు నీటిని పద్విని యోగము చేయక వృథాచేయుట ఎక్కువగా కారణమనియు ఇంట్లోకుళాయి మీటరుపెట్టుకొనుటకు విధించబడెననియు ఆ జి. ఓ. లో గలదు. దీర్ఘకాలపు అనుభవము అనుట పౌరులపెట్టిహక్కును యిచ్చుటలేదనియు, చట్టవిరుద్ధముగా వారి పెట్టిహక్కును తొలగలేదనియు మ్యునిసిపాలిటి చెప్పును.

కాకినాడ మ్యునిసిపల్ కౌన్సిలు బైలాను యుక్తముగా ప్యాసుచేసినారా లేదా అనుప్రశ్న జూవా విచారణలో వచ్చును. మ్యునిసిపాలిటీకిని పౌరులకును సమానముగా కనిపించుచున్న ప్రాధాన్యవిషయము 1902 సంవత్సరమునుండి వివిధచట్టములక్రింద పౌరులు నీటిని పొందుచున్నారని తేలును.

29-3-1899 తేదీగల జి. ఓ. యందు అనలు బైలాలు గలవు. అది ఎగ్జిబిటు ఏ. అందునుబట్టి పౌరులు గృహకృత్యములకు నీటిని వాడుకొనుచున్నంతకాలము మ్యునిసిపాలిటి వాటిమీద పన్నులను విధింపలేదని ఋజువగుచున్నది. 1936 పంll పు XXIII శాసనము మొదలగువాటినిబట్టి ఎగ్జిబిటు ఏ లోని అర్థము రద్దగుచున్నదని 39 పం. ఎల్. జె. 58 బట్టి ప్రతివాది కౌన్సిలు వాదించెను. ఈ విషయము దావాలో తీర్పు చేయుటకు విడిచిపెట్టవలసియుండునని వ్రాయుచున్నాను. ఉచితముగా వాదులు నీటిని వాడుకొనుచుండినంతకాలము, మ్యునిసిపల్ కౌన్సిలు అధికారమునకు లోబడి బైలాచేయబడినట్లు కోర్టు నిర్ణయించేవరకు దీర్ఘకాలపు అనుభవము అను కారణముననే టెంపరరీ ఇంజంక్షనుకు వారు అర్హులగుదురు. దీర్ఘకాలపు అనుభవమునకు విరుద్ధముగా ఒక మ్యునిసిపాలిటీ ఒక బైలాను ప్రవేశపెట్టినప్పుడు, అందులకు దగిన పరిహారము ఇంజంక్షనిచ్చి కక్షిదారులను (51 ఇండియన్ కేసెస్ 841 పుట, ప్రకారము) పూర్వస్థితిలో నుంచుటే. ఇది దీర్ఘకాలపు అనుభవమునకు చెందినది.

మఱియొక విషయము—గత కాలమునకు బైలా అమలుపరచనాఅని. ఇదికూడ ఎక్కువగా దావాలోనే పరిష్కారము కావలెను. బైలా భావికాలపు పౌరులకు కుళాయిలు పెట్టించుకొనేవారికి గాని, ఇతరులకు కలవారికిగాని బైలా వర్తించునా అన్న విషయముకూడ దావాలో యుక్తరీతిని తీర్పు చేయబడవలెను. ప్రథమతః ఆలోచనబట్టి, ఆకస్మికముగా ఆలోచింపబడిన ఏర్పాటు నీటిని వాడుకొనువారి హక్కుతో జోక్యము తీసికొనుచున్నట్లు లేదా ఆ హక్కుపై అదనపు బరువును విధించుచున్నట్లును అభిప్రాయ పడుచున్నాను. (1938 నాస్వాలు 68. ప్రకారము.).....36 పంll నుండి అమలులోనున్న అనుభవము క్రొత్తగా వచ్చిన బైలావల్ల పోయినదని ప్రస్తుతములో ఆలోచనకు రానేరదు.

చట్టబద్ధమై నిర్మింపబడిన సంస్థ గనుక మ్యునిసిపాలిటీ చేసిన శాసనము లన్నిటిని పౌరులు భరించవలసనెడి వాదమునకు, చట్టబద్ధమైన సంస్థ చట్టప్రకారము బైలాలు చేయునని ఉద్దేశింపలేదు లేదు అని అడిషనల్ డిస్ట్రిక్టు మ్యునిసిఫ్ తెలిపెను.

బైలాయే చూచినట్లయితే, చేయబడిన బైలా మంచి శాసన మనియు దానికి పౌరులు విధేయులైయుండవలెననియు, మ్యునిసిపాలిటీ చెప్పకపూర్వము నాకు ఆశ్చర్యకరముగా కన్పించిన కొన్ని వ్యత్యాసములు డిక్టవలసియుండును. బైలాయొక్క అంగీకారము ఎగ్జిబిటులోనున్నది. ఆప్రకారము 10 పబ్లిక్ క్లాజు (1) క్రింద నీటి పంపకమునకు సంబంధించిన బైలాలు అందుగలవు. బైలా జిల్లా గజటీలో ఇంగ్లీషునను జిల్లా యొక్క భాషలో ప్రకటన చేయవలెననియు, ప్రకటన దరిమిలా 3 మాసములకు అమలునకు రావలెననియు ఆ ఆర్డరునందు గలదు. ఇన్‌స్పెక్టర్ ఆఫ్ లోకల్ బోర్డునుండి యిది పుట్టినట్లున్నది. కాని ఆయనచే అంగీకరింపబడినట్లు గుర్తు కన్పించదు. మామూలురీతిగా, మేనేజరు దానికి సంతకముచేసెను. ఇన్‌స్పెక్టరునకు జరుపుగా వి. నరసింహాచారియరుగారు సంతకముచేసిరి. లోకల్ బోర్డుల ఇన్‌స్పెక్టరైన డి. ఎన్. స్ట్రాతీ గారిచేత సంతకముచేయబడలేదని ఎందుచేత సంతకముచేయబడలేదని మ్యునిసిపాలిటీతరపు కౌన్సిలు చెప్పలేనిస్థితిలోనున్నది. కాని, బైలాకు ప్రతిగాని, మార్పుగాని మంత్రులవలహాతో జూచ. ఇ. గవర్నరుచేతనే చేయబడగలదని వాదులతరపున వాదింపబడెను. ప్రస్తుతస్థితిలో వాదుల కాన్సెళ్ళవాదముతో నేను అంగీకరింపలేకపోయినప్పటికి ఒక విషయము స్పష్టము. బైలా అంగీకరించు కాగితము ఇన్‌స్పెక్టర్ ఆఫ్ లోకల్ బోర్డుల యొక్క సంతకము నీలు కలిగియుండలేదు. 2 వ పేరాలో విధింపబడిన మరతు, జిల్లాభాషలో ప్రకటించవలెననుట,— మ్యునిసిపాలిటీ పాటించలేదు. నా అభిప్రాయములో ఉత్తరువులోని రెండవ ప్రాంజను పాటింపబడక పోవుట వాదులపై చెల్లదు. అందుండినట్లు, ఆ ఆర్డరుకు విధేయులై యుండవలసినది. బైలాను, బైలా భాగములను అంగీకరిస్తూ లోకల్ బోర్డుల ఇన్‌స్పెక్టరు మ్యునిసిపాలిటికి పెర్మిషన్ ఇచ్చినదని ఒకందుకు వాడించెనంటే అది విధించిన ఇంజంక్షనును మైనరచుట మ్యునిసిపాలిటీ చేయలేదు. నా అభిప్రాయములో మ్యునిసిపాలిటీ అమలుజరిపి ప్రతిఘటించి చేయలేదు. అది ప్రకటించకపోయిన కారణము కేవలము బలహీనముగా కన్పడును. ఏమని కన్పించుచున్నదనగా, సెక్షను 310 క్లాజు (2) క్రింద దేశభాషలో ప్రచురించుట అనవసరమని మ్యునిసిపల్ ఎజెండిను నోటుపెట్టెను. అందుచేత మ్యునిసిపల్ కమీషనరు ఇంగ్లీషులో ప్రకటిస్తే చాలునని యనును. వారిద్దరకు అంగీకారపుటుత్తరువు పైనకు పట్టుటకును తమ యిష్టమువచ్చినట్లు అర్థము చేయుటకును నాయభిప్రాయములో జ్యూరిస్‌డిక్షను వారిద్దఱికిని లేదు. వారిద్దఱతో కేవలము పూర్తిగా వ్యతిరేకముగా నున్నాను. కాకినాడ మ్యునిసిపాలిటీ పౌరులమీద టైండింగు అనుబైలాను అమలుపఱచుటకు వారు పూర్తిగా అర్హులు ప్రకారము చేయవలెను. అంగీకారపుటుత్తరువు లోకల్ బోర్డుల ఇన్‌స్పెక్టరుచేత సంతకము చేయకపోవుట, ఆయన ఆలోచించి చేసినట్టి గుర్తు యివ్వకపోవుటకంటె వాదుల దీర్ఘకాల అనుభవపాకుక్కు ఎక్కువగా గౌరవించవలసియుండునని దేశభాషలో ప్రకటించకపోడానికి తోడు అర్థరులోని లోపముక్కు వారు నిశ్చయమునయ్యెను.

కాబట్టి, ఎగ్జిబిటు "డి" లధారమునకు, 1902 పంllనుండి 36 పంll నిరంతరమైన దీర్ఘకాలము నీటి సరుపాయానుభవము గల్గియున్నందులకు వాదులు టెంపరరీ ఇంజంక్షన్ పొందుటకు అర్హులగుచున్నారు. మరియొక విషయము కూడ చెప్పవచ్చును, జి. ఎ. ఎగ్జిబిట్లలో కాకినాడ మునిసిపాలిటీ చేర్మన్ ఒకవిధము టూపరేట్ సిస్టం (కుళాయివారిపన్నుపద్ధతి)యొక్క అసంతృప్తికర స్వభావమును దీర్ఘముగా వివరించియుండెను. ఎగ్జిబిటు "ఎడ"నుబట్టి, కుళాయివారిపన్నుపద్ధతి అల్ట్రావైరీస్ (అధికారాతీతము) గా చేయబడినట్లు తంజావూరు డిస్ట్రిక్టు మ్యూనిసిన్ కోర్టుచెప్పినట్లు పృష్టమగుచున్నది. జి. ఎన్. ఎగ్జిబిట్లలో బహుళముగా బైలాయొక్క అసంబద్ధ స్వభావము చెప్పబడినదంతయు యొక్కడ పునఃపరిశీలనమునకుగాని వివరణమునకుగాని తీవలసినయవసరము లేదు.

ఇక అవకాశ సందర్భమును గురించి ప్రశ్న గలదు. ఇది నాఅభిప్రాయములో వాదులకు అనుకూలముగా పూర్తిగానున్నది. వారు 36 పంllనుండి నిరంతరముగా నీటి సరుపాయమును అనుభవించుచున్నారు. వారు ప్రక్కనున్న రెండు మూడు ఇండ్లనుండి కుళాయినీరు తీసికొనవచ్చునని చెప్పుట, అవకాశతూకమునకు జవాబు కాజాలదు. అయినది దీర్ఘకాలవాడుకకు దోషము. దీర్ఘకాలానుభవమును కేసు యొక్క పూర్తి పరిస్థితులక్రింద గౌరవించవలసియున్నది.

ఇంజంక్షనుయిచ్చే సందర్భములో కొన్నిమరతులు పెట్టవలెననియు, అనవసరముగా నీరువృథ యగునెడి బయముగలదనియు మ్యూనిసిపాలిటి పక్షమున చెప్పబడినదానికి కొంతవరకు అంగీకరిస్తునుగాని, కుళాయిపగము పరిమాణముగా మార్చినట్లయితే మ్యూనిసిపాలిటీకిని పౌరులకును సమర్థతగినంత చిక్కును తెచ్చినట్లును. ఈపద్ధతికి నేనంగీకరించను. అంతకన్న, ఎగ్జిబిటు 3 ప్రకారము ఇంటింటికి మ్యూనిసిపల్ ఉద్యోగస్థుల ద్వారా ఇన్‌స్పెక్షనుచేయించుట మంచిపద్ధతిగా నుండును. అందులకు పౌరులు అభ్యంతరపడరు. అనవసరముగా నీరుపోకుండా చూచుటకు ప్రతి అవకాశమును యిస్తారు. గృహకృత్యములకు నీటిని వాడుకుంటామనియు, మిథ్యయుమాత్రములు వాగు బాటింపుమని ఒక ఒప్పందలనిచ్చినదరు. ఈసందు మరతులు మ్యూనిసిపాలిటికి చాలవని తోచినట్లయితే, నీటిపరుపాయము చేయుట పూర్తిగా తగగొట్టుటకంటె, నీటిపంపకపుకాలము తగ్గించుకొంటే బాగుగానుండవచ్చును.

ఈమరతులతో, రామానరిస్కార పయ్యేవరకుపంపరింపంజెంక్షనును స్థిరపరచుచున్నాను. కేసుయొక్క సంపూర్ణపరిస్థితులనుబట్టి ఖర్చులను గురించి ఎట్టిఉత్తరువును చేయను.

వాదులతరపున రావుసాహెబు కె. సీతారామయ్య, పి. వి. రమణ, వి. శేషగిరిరావు, కె. సత్యనారాయణ, పై. ఎస్. వంకట్రావుగార్లు వాదించిరి. ప్రతివాది తరపున కె. శేషగిరిరావు, చ. కాశీవిశ్వేశ్వరరావుగార్లు వాదించిరి.



కృష్ణాజిల్లాకలక్టరు భాస్కరరావునాయుడుగారు కడవకొల్లు గ్రామపాఠశాలయందు మీర్జాపురం, వుయ్యూరు జమీందారులపటములు స్థాపించిరి. కలక్టరుగారి కిరువైపుల మైలవరం, మీర్జాపురం జమీందారులు గలరు. (స్వ. వి.)

రాయలసీమ విద్యార్థిబృందమునకు మనవి

సోదరవిద్యార్థులారా!

ఈసంవత్సరం వేసంగి ఆర్థికరాజకీయ పాఠశాలకు కొద్దిరోజుల క్రిందటివఱకు రాయలసీమలో నేర్పాట్లుజరుగతవని చాలమంది అనుకొన్నాము. కాని అచ్చట శీతోష్ణస్థితిని, బొంబాయిప్రాంతములనుండివచ్చే అధ్యాపకులు సహింపలేరని, పాఠశాలకు కావలసినఏర్పాట్లు చేయవలసినంత వ్యవధిచాలదనీ మనజిల్లాలలో ప్రస్తుతం తొండవ మాడే ఉద్యమంవలననూ మనరాయలసీమలో పాఠశాలనెట్టుటందుకు అవకాశాలు లేకపోయినవి.

కాబట్టి యీసంవత్సరం వేసంగి ఆర్థిక, రాజకీయపాఠశాల గుంటూరుజిల్లామంత్రి తెనవారి పాలెంలో ఏర్పాటు చేయడమైనది.

మనరాయలసీమనుండి గుంటూరుజిల్లాకు రావడము చాల దూరమనీ, మనకు యింకా అనేకయిబ్బందులున్నాయనీ, అర్గనైజరుగారు గమనించియే మనప్రదేశమునుండి వచ్చే విద్యార్థులకు ప్రయాణ చార్జి (యా 5 లు) మాత్రమే తీసుకొన నిర్ణయించినారు. ఈసంవత్సరం పాఠశాలకు చాలా అనుభజ్ఞులను, విదేశములకెగి బాగాచదువుకొన్నవారను అయిన గాయకులు అధ్యాపకులుగా వస్తారు. ఈ తరుణాన్ని చక్కగా వినియోగించుకోవాలని మనసోదరవిద్యార్థుల నందరిని ప్రార్థిస్తున్నాను.

ఇట్లు, రాయలసీమవిద్యార్థులు

(1) ఎం. గౌస్‌బేగ్

(2) బి. వెంకటేశ్వర్లు

(3) జి. వెంకటప్పనాయుడు

(4) ఎన్. సుబ్బరాయుడు

(5) యం. అబ్దులు గని.



తూర్పుగోదావరిజిల్లా జీవకారుణ్యసంఘమువారు భీమవరగ్రామంలో శ్రీ నూకాలమ్మవారి ఆలయముదగ్గర పశుబలి నివారించిన సమయమున తీయబడిన ఛాయాపటము.

తెనాలి తాలూకా హైస్కూలు

రికగ్నిషన్ అంతముందనుండుట

కరస్పాండెంటు స్టేటుమెంటు

(స్వకీయవిలేఖరి)

తెనాలి, ఏప్రియల్ 4:—

తెనాలితాలూకా హైస్కూలు కరస్పాండెంటను వారుమంచి నారాయణమూర్తిగా రీక్రింద ప్రకటనము గావించుచున్నారు:—

"ఈహైస్కూలునకు 10 పంll క్రిందటివఱకు విద్యాశాఖవారిచే భాయముగా రికగ్నిషనొసంగబడియేయుండెను. దరిమిలా ఆర్థికదుస్థితివలనను కమిటీవారి కాన్‌స్టిట్యూషన్ లోని మార్పులవలనను గవర్నమెంటువారు భాయపురికగ్నిషన్ రద్దుచేసిరి. అప్పటినుండియు విద్యాశాఖాధికార్లు కొలదికాలములకే తాత్కాలికముగ రికగ్నిషనిచ్చుచుండిరి.

ఆట్లొనంగబడిన తాత్కాలిక రికగ్నిషన్ 1934 పంll లో అంతము గాబోవు సమయమందు నేను ప్రథమమున కార్యదర్శిగా కమిటీవారిచే నెన్నుకొనబడితిని. విద్యాశాఖవారిచే విధించబడినమరతుల నెరవేర్చుటకును నాసంవత్సరమందు కమిటీవారు తమయుద్యోగియుల వేతనములో తగ్గింపుజేసి పిదప గవర్నమెంటువారిని రికగ్నిషన్ గోరిరి. గవర్నమెంటువారి మరతులలో పాఠశాల బుణమిమోచన మనునట్లు త్వరలో పాలకవర్గమువారు జేయుట ప్రప్రథమమై యుండెను. కాని దీనికొఱకు ఉద్యోగియులజీతములగోయుట మాపాలకవర్గములోనే కొందరకు కొన్నివ్యక్తిగత సంబంధములచే నిష్టములేకుండెను. పాఠశాలను పురపాలకసంఘమువారికిగాని, జిల్లాబోర్డువారికిగాని యొప్పజెప్ప సుముఖులయిరి గాని వారి వారలవేతనముల తగ్గింపునకు వారిష్టపడలేదు. కాని ప్రస్తుతము స్కూలును సాగించుచున్నమాలో మిగిలినవారి కీపద్ధతి తుదించలేదు. 40 పంll నుండి పాటుపడి పోషించినసంస్థ నీనాడొకరి కొప్పజెప్పి గుడ్డను నీరు ప్రక్కకొనుచూచూచుచుండగలమా?

ఈకారణములవలన కమిటీలో భేదాభిప్రాయములంపరించినవి. నానాటికి కక్షులు పెరిగి, కక్ష సాధించుకొనుటకు మాప్రత్యర్థులుదినదినము స్కూలులో జరుగునిమయములకడ్డు దగులుటయే గాక సివిలు కోర్టులో దావాలువేసిరి. మఱియు విద్యాశాఖవారు తాత్కాలిక రికగ్నిషన్ రెండు పర్యాయములు నిచ్చినప్పుడు గూడ మొదటిసారి 1935 వ పంll జాన్యువరిలోను, రెండవసారి 1937 వ పంll ఏప్రిల్ లోను అడ్డులకు యత్నించిరి.

రికగ్నిషన్ దయచేయుటకు మున్ను రెండు సార్లు గూడ డైరక్టరుగారు స్కూలు బుణముల దీర్చవలెననియు స్కూలులోని గదుల కెక్కువ చేయవలెననియు, తదితరముగ స్కూలునకు వనరయు సవరణల నన్నింటిని దీర్చవలెననియు అట్లు జేసినగాని రికగ్నిషన్ నీయబడదనియు మాకు తెలియజేసిరి. అందువలన 1934 వ పంll నందు మేము జూపిన యభివృద్ధియు గాక, మఱికొన్ని విధముల మేము వారి మరతుల నమలులో పెట్టినందువలన 1937 వ పంll ఏప్రిలు నెలలో, 1936 పంll నుండి ది 30-6-1938 వరకు రికగ్నిషను పర్కారువారు దయచేయించిరి. కాని వారట్లు రికగ్నిషన్ నొసంగుచు మాకు కష్టతరమైన మరతులను నిబంధనలను గోరియుండిరి. ఇవి జేయగల్గినవగాని 30 వ జూను నాటితో సంతముయిందు రికగ్నిషను మఱల దెచ్చుకొనుటకు వీలుండదు.

కాని లోగడ మాలో మాకు కల్లోలము లధికములయి మా ప్రతిపక్షులు స్కూలు పాలనము నరికట్ట వేరుమార్గము గానక సివిల్ కోర్టులో చాల దావాలను వేసిరి. వీనిలో నొక నూటలోనింకను తీర్పు చెప్పలేదు. దీనివలన స్కూలునకు దీరని నష్టము కలిగెను. పాఠశాల సక్రమముగ జరుగునట్లు వీలులేకుండ ఆరికట్టబడినది. ఈ సూటులో కోర్టువారు తాత్కాలిక ఇంజంక్షన్ నొసగియుండిరి. ఇంతవర కది రద్దుగావింపబడలేదు. భాయ పరుపబడలేదు ఇందువలన సందిగ్ధ పరిస్థితు లేర్పడి గడచిన 5, 6 నెలలలో మేనేజింగు బోర్డువారి మీటింగులు జరుగుటకు వీలుపడలేదు. మఱియొక కేసులో కూడ నీయబడిన ఇంకొక "ఇంటరిం ఇంజంక్షన్" వలన జనరల్ బాడీవారి మీటింగులు గూడ వీలులేకపోయినది.

పై నదహరింపబడిన కారణముల వలన డైరెక్టరుగారి తాఖీదులనుగాని ముందు జరుగవలసిన కార్యక్రమమునుగాని చర్చించి యిదమిత్థమని నిర్ణయించుటకు వలనుపడుటలేదు. ఇది జరిగినగాని కరస్పాండంటు రికగ్నిషన్ గోరు దరఖాస్తును దొరతనమునకు పంపుకొనుటకు వీలుపడదు.

30-6-38 నాటితో రికగ్నిషన్ సంతముగానున్నది. పరిశీలనల సంధికములయినవి భావి పరిస్థితులు నూహించుట కశక్యమయినది. రికగ్నిషన్ విషయములోగాని భావి కార్యక్రమమును గూర్చిగాని దురూహ్యములను పరిస్థితు లేర్పడినవి కాని స్కూలునకు కరస్పాండంటుగా నుండుటచే నావిధినే నిర్వర్తించక తప్పదు కమిటీవారు, యుద్యోగియుల యగ్రిమెంట్లప్రకారము మూడు నెలల జీతములు నిచ్చిగాని యగ్రిమెంట్లను విరమించుటకు వీలులేదు సర్కారువా. కారణములవలన నైనను రికగ్నిషన్ ఒనంగని యెడల కమిటీవారికి నష్టము లేకుండునట్లు, 31-8-1938 తేదీన యగ్రిమెంట్లలోని ఆఱవపేరా ప్రకారము భాయపుటుద్యోగియుల కందఱకు మూడు పూర్తినెలల నోటీసు జారీ చేయబడినది.

ఈ విషయమై నిన్న సాయంకాల ముద్యోగియుల నందర సమావేశపరచి పరిస్థితులను వారందరకు విశదీకరించితిని వారందరుగూడ మాకు చేదోడువాదోడుగ నుండి ప్రస్తుత ఆర్థికపరిస్థితుల కనుగుణ్యముగ నూతన వేతనములను సూచించు నూతన ప్రణాళికను తయారుజేయ సహాయపడి మేము మఱల రికగ్నిషన్‌నకు దరఖాస్తు చేయునవకాశ మొసంగవలయుననియు, వారందరు నూతన మరతులప్రకారము యగ్రిమెంట్లు వ్రాయించుకొనినవారి నుద్యోగములలో నుండవచ్చునని యు దెలిపితిని.

ఈ కమిటీవారు వారి ప్రాత యుద్యోగియుల నందరను సాధారణ పరిస్థితులలో తిరిగి నియమించుకొనగల్గుదురని విద్యాశాఖాధికారులకుగాని తదితర మహనీయులకుగాని నేను సందర్భమున దెలియజరపుచున్నాను,

క్రింక కోర్టువారిచే నీయబడిన 'ఇంజంక్షన్' అప్పీలు కోర్టువారిచే నిటీవల రద్దుగావింపబడినది. మేము కోర్టువారి ఉత్తరువునబట్టి (Copy of Court Orders)కొఱకు దరఖాస్తు చేసికొని యుంటిమి త్వరలో సాధారణ సభను సమావేశపరచి వారు తగుచర్య కైకొనునట్లు ప్రయత్నించుచున్నాను.

1938 వేసంగి ఆర్థిక రాజకీయ పాఠశాల

మంతెనవారిపాలెము

మే నెల 1 వ తేదీనుండి ప్రారంభమగును

గుంటూరుజిల్లానివాసులకు విజ్ఞప్తి

మంతెనవారిపాలెములో ఈ వేసంగిలో యేర్పాటు చేయబోవు ఆర్థిక రాజకీయ పాఠశాలకు, అన్నివిధముల ధనధాన్యరూపేణ సహాయము చేయ ప్రార్థన. ఈ పాఠశాలలో దినమునకు దాదాపు 300 మంది విద్యార్థులకు భోజనాది పరుపాయములు చేయవలసి యున్నది. ఇదే కాక ఇతర రాష్ట్రముల నుండి వచ్చు ఉపాధ్యాయులకు, నాయకులకు, రానుపోను ఖర్చులిత్వవలసియున్నది. పండిత్లు పాకలువేసి సెంట్రోజుల వరకు ధైర్యోత్సాహములతో ఈ పాఠశాలను నడుపవలసిన బాధ్యత నిర్వాహకుల మీదనేగాక, మన జిల్లా వాసు లందరిపైనా యున్నది.

ఇందులకుగాను మన జిల్లా కాంగ్రెసు సంఘ కార్యనిర్వాహకవర్గము మార్చి 31 వ తేదీ, చీరాలలో సమావేశమై ఈ క్రింది తీర్మానమును గానించినది. "ఆంధ్రరాష్ట్ర యువతీ, యువకులకు రాజకీయవిజ్ఞానమును బోధించుటకై ఈ వేసంగిలో మంతెనవారి పాలెమందు ఆర్థిక రాజకీయ పాఠశాల జరుగ నున్నది. అల్ ఇండియా కాంగ్రెసు సభ్యుడును, ఆంధ్రరాష్ట్ర కాంగ్రెస్ సంఘ సభ్యుడును మన కార్యనిర్వాహక వర్గ సభ్యుడును ఈ పాఠశాల ఆర్గనైజరును అగు అన్నాప్రగడ కామేశ్వరరావుగారికి మన జిల్లా ప్రజలు అన్నివిధముల తోడ్పడవలెనని ఈ సంఘమువారు జిల్లావాసులను హెచ్చరించుచున్నారు. కాన జిల్లావాసు లెల్లరు పనూళ్ళకు వచ్చు వాలంటీర్లకు సహాయముచేయ ప్రార్థన.

గౌసుబేగ్,

ప్రెసిడెంటు.

రావర్ల శివరామకృష్ణయ్య,

ప్రధాన కార్యదర్శి.

గుంటూరుజిల్లా కాంగ్రెసు సంఘము.

* * *

మంతెనవారిపాలెము స్టేషనుకు చందోలు మీదుగా 8 మైళ్లు. ఆర్గనైజరను అన్నాప్రగడ కామేశ్వరరావుగారి సంతకముతో ధృవపత్రములు గల వాలంటీర్లకే మీరు విరాళములు నిచ్చి పుచ్చుకున్నవారి సంతకము గల రశీదును పొందవలెను.

విశాఖపట్నంజిల్లా సర్వసిద్ధి రేంజి గ్రాంటు స్కూళ్ల వుపాధ్యాయుల అత్యవసరసమావేశము

సోమలింగపాలెం, ఏప్రిలు 4:—

ఈనెల 10 తేదీ ఆదివారం మధ్యాహ్నం 2 గంటలకు యలమంచిలి బోర్డు హిందూ ఎలిమెంటరీ పాఠశాలయందు మద్రాసు గవర్నమెంటువారిచే తే 1-3-38 దీ పోర్టుసెంటుజార్జి గజిటునందు ప్రచురింపబడిన జి. ఓ. నెం 423 రులో నిర్గ్రాంటు స్కూళ్ల డ్రాఫ్టు అమెండుమెంటులను చర్చించి తీర్మానమును మద్రాసు గవర్నమెంటువారికి పంపించుటకుగాను, పై సమావేశము మిll రాll శ్రీ గొబ్బూరు వేంకటానంద రాఘవరావు పంతులుగారి అధ్యక్షతక్రింద జరుపబడును. గా నర్గ్రాంటుస్కూళ్ల వుపాధ్యాయ సోదరు లందరూ విచ్చేసి సమావేశము జయప్రదముగా జరిపింప ప్రార్థిస్తున్నాను.

ఇంద్రకంటి లక్ష్మీనారాయణ.

కీ. శే. ఇరుకుళ్ల నరసయ్యశ్రేష్ఠిగారు

వరంగల్, ఏప్రిల్ 4:—

వరంగల్ పుర వైశ్యప్రముఖులలో నొకరును, వర్తకశిఖామణియును, త్యాగశీలుడును, శివభక్తాగ్రేసరుడును, పరోపకారధురీణుడును, వీరి జన్మస్థానమగు చింతలపల్లి స్టేషన్ సమీపమున నుండు కుంటపల్లిలో శివాలయమునకు ధ్వజస్తంభ ప్రతిష్ఠ అన్నదానము మొదలగు పుణ్యకార్యములన్నియోనొనరించినవారును అయిన ఇరుకుళ్ల నర్సయ్యగారు తన 60 వ సంవత్సరమున ఇరువురి పుత్రులను, సాధ్వమణియగు భార్యను, ఇరువురు సహోదరులను, బంధుమిత్రాదులను విచారసాగరములోముంచి శిరింద్రాబాదులో యీశ్వర పll పాల్గుణ బ 13 లు మంగళవారం ఉదయం 8-30 లకు తన భౌతిక శరీరమును త్యజించి యాశీరసాన్నిధ్యము నొందిరని తెలుపుటకు మిక్కిలి విచారించు చున్నాను. వీరు శివరాత్రికిక్రితశైల యాత్రకెళ్లి వనమంచి 15 రోజులు జ్వరముచే బాధపడినారు. పరమేశ్వరుడు వీరి యాత్మకు శాంతి కలుగునుగాకయని ప్రార్థించుచున్నాను. (ఇ. వి.)

మా ఢిల్లీలేఖ

యుద్ధమునకు బ్రిటిష్ ప్రభుత్వ సన్నాహములు

భారతదేశసేన నుపయోగించుకొను సంకల్పము

లండనులో రహస్యసంభాషణలు జరుగనున్నవి

భారతప్రజలకు సంగతిసందర్భము లేమియు తెలుపబడకుండుట

(స్వకీయవిలేఖరి)

న్యూఢిల్లీ, (టపాద్వారా)

ఆంగ్లేయుల యుద్ధసన్నాహములలో భారతదేశమొక్క పాలు, అనగా సామ్రాజ్యరక్షణమునుగూర్చి నిర్ణయములు లండనునందలి యుద్ధకార్యాలయములో రహస్యముగా గావింపబడుచున్నవి. చీఫ్ ఆఫ్ ది జనరల్ స్టాఫు సర్ పి వో ఎల్. బి. వేవీగారును, ఆర్థిక సలహాదారుడగు రోలెండ్సుగారును భారత సైనికాధికారుల యభిప్రాయమును ఆంగ్లయుద్ధ కార్యాలయము యెదుట తెలుపుటకు లండను మహానగరమునకు బయలుదేరి వెళ్లియున్నారు. మామూలు పద్ధతికి భిన్నములేకుండ భారతదేశ ప్రజలకును, పత్రికలకును యీత ముఖ్యవిషయములనుగూర్చి సంగతులేమియు తెలుపబడుచుండుటలేదు. భారతదేశమునందలి సైన్యము సామ్రాజ్య రక్షణమునకై యుద్దేశింపబడుటలేదని ఆంగ్లపత్రికలు చెప్పుచున్నను ప్రస్తుతసమయమున సామ్రాజ్యరక్షణమునకు భారతదేశ సైన్యమును ఆంగ్లసేనాధిపతులెందుకుపయోగింపదలచుచున్నారో తత్ పత్రికలద్వారా మాత్రమే తెలియుచున్నది.

కౌన్సిలులో యుద్ధమంత్రి ప్రకటనము

భారతదేశములో నుంచబడిన బ్రిటిష్ సైనికులపై ఆంగ్ల సైనికాధికారులు దృష్టులు బరపినట్లు డెయిలీ టెలిగ్రాఫు, మార్నింగ్ పోస్టు పత్రికలు ప్రచురించిన దానివలన తెలియుచున్నది. 'మధ్యప్రాచ్య' దేశములలో (మిడిల్ ఈస్టరన్ కంట్రీసు) ఆర్మీ సైనికులు అత్యవసరమైయుండ, అంతరాఖ్యముగాని పరిస్థితుల నెదుర్కొనుటకు భారతదేశములో ఆంగ్లసేనలుంచబడుచున్నవనియు, ఎప్పుడు బట్టినప్పుడు ఈసేనలు ఈజిప్టు, పాలస్తీనాదేశములకు వెళ్లి అచ్చట ఆంగ్ల సైనికులకు సహాయముచేయుటకును, అచ్చటి ఆంగ్ల సేనలు భారతదేశమువచ్చి తోడ్పడుటకును అవకాశము లుండవలెనని వారు తలంచుచున్నట్లు గూడ పత్రిక వ్రాతవలన తెలియవచ్చుచున్నది. భారతదేశ సేనలను తమ సరిహద్దులు దాటివెళ్లనిచ్చుటకు భారత ప్రభుత్వమువారిష్టపడకున్నను, అవసరము వచ్చినప్పుడు భారత ప్రభుత్వమువారట్లు పంపుచుండిరనియు, ఇందుకు సంబంధించిన విషయములలన్నిటిని చర్చించుటకు ఇండియామంత్రి అంగీకరించెననియు నటీవల ఆంగ్ల యుద్ధమంత్రి పార్లమెంటు మహాసభలో తెలిపియుండుటవలన లీలగా ఈ విషయము తెలియుచున్నది.

మను సుబేదారుగారి ప్రకటనము

దేశరక్షణ విషయమున భారతదేశ ప్రజలకును భారతప్రభుత్వమునకును యిప్పటికంటె యెక్కువగా పరస్పరాశ్రయ భావముండు టవసరమనిరి. ఒక ముఖ్యప్రకటనమును మను సుబేదారుగారు గావించుచు తమ యజమానులు అన్యుల దండయాత్రకు లోనై తమదేశములను నిలుపబెట్టుకొనుటకు పోరాడుచున్నప్పుడు భారత ప్రజ లెంతకాలము పశువులమందవలె నుండగలరని యడుగుచున్నాడు. దేశరక్షణము విషయమునను, సామ్రాజ్య రక్షణవిషయమునను ఆంగ్లేయుల భారతదేశ నాయకులతో సంప్రదించి, తమ పద్ధతులకు వారు అనగా దేశనాయకులు సంపూర్ణముగా తోడ్పడవలెనని కోరుట ఆంగ్లేయులకు లాభమని మను సుబేదారుగారు చెప్పుచున్నారు. ఆంగ్లేయు లట్టిపద్ధతి నవలంబించుచో బ్రిటిష్ ప్రభుత్వమువారికి భారత ప్రజలందరు అరమరలేక, హృదయపూర్వకముగా తోడ్పడుదురని మను సుబేదారుగారు తలచుచున్నారు. మను సుబేదారుగారి సూచనకు ఫలితమేమనునో చూడదగియున్నది. దేశరక్షణము రిజర్వుడుశాఖ యనుటవలనను, దానిలో భారతీయులకు జోక్యము కలిగించుకొనుటకు ఆంగ్లేయులెంతమాత్రమును యిష్టపడకున్నారు గనుకను మను సుబేదారుగారి సూచనలను ప్రభుత్వమువారు గమనింతురని తోచదు. ఈ సందర్భమున మరియొక విషయమునుగూడ విచారింపదగును. దేశరక్షణ విషయముగాని మరి యేమివిషయముగాని కాంగ్రెసు సభ్యులు ప్రభుత్వాధికారులతో భుజములు రాచుకొని తిరుగుటకు కాంగ్రెసువారు అంగీకరింపరు. సామ్రాజ్య యుద్ధములో భారతదేశము పాల్గొనగూడదని కాంగ్రెసువారు స్పష్టముగా ప్రకటించియుండిరి. ఐనను ఈ మహాతిక్రమ జాతీయసంస్థయందలి కొందరు సభ్యులు ఐరోపాఖండమునందలి విషమపరిస్థితులవలన భయభ్రాంతులై యుద్ధసన్నాహములయందు ప్రభుత్వమువారు తమతోగూడ ఆలోచించి నిర్ణయములు గావింపవలెనని కోరుచున్నారు.

రాజప్రతినిధి ఆహ్వానములు

దేశరక్షణము విషయమై నిర్ణయముచేయు నధికారము భారత శాసనసభవారికి లేకుండ రాజప్రతినిధి చేసియుండెను గదా! సైన్యములో నుండగీండ్రను ఆణచివేయు అజ్జరన్ మెంటు ప్రతిపాదనములు సభలో చర్చింపబడకాదని ఆయన నిర్ణయించియుండెనుగదా! ఇట్లు చేసియు రాజప్రతినిధి పార్టీ నాయకులతో ప్రత్యేకముగా మాట్లాడుటకు ఆహ్వానములు పంపినట్లు తెలియుచున్నది. పార్టీ నాయకులకు గలిగిన అసంతృప్తి తొలగించుటకై మెత్తని మాటలాడుటకిది యుద్దేశింపబడియుండవచ్చును. మంగళవారమునాడు రాత్రి కాంగ్రెసు పార్టీ నాయకుడగు భూలాభాయిదేశాయిగారు విందు గుడుచుచుండగా రాజప్రతినిధి భవనమునుండి అత్యవసరమగు లేఖ యొకటి వచ్చెను. దానిని తెరువవలసినదని దేశాయిగారు తన నౌకరులను కోరగా, గురువారము రాత్రి మాట్లాడుటకు దయచేయవలసినదని అందులో నుండెను. గురువారమునాడు రాత్రి వచ్చుట తనకు వీలుకాదని రాజప్రతినిధి ఆంతరంగిక కార్యదర్శికి తెలిపి దేశాయిగారు బుధవారమునాడు వర్కింగుకమిటీ సభలో పాల్గొనుటకు కలకత్తా వెళ్లెను.

ఈఆహ్వానములకు ప్రాముఖ్యము లేదు

ఈ సమావేశము రాజప్రతినిధికిని, కాంగ్రెసు పార్టీ నాయకునికిని జరుగుచున్నందువలన దానికి కొంతప్రాముఖ్యమున్నను రాజకీయమగు ప్రాముఖ్యము దానికేమియు లేదు. పూర్వపు రాజప్రతినిధులవలెనాక దేశములో నన్నిపార్టీల వారి యభిప్రాయములను కనుగొనుటకు లిన్‌లిత్గో ప్రభువు ఆసక్తి కలిగియున్నాడు. రాజప్రతినిధి మామూలు ఆచారములను గూడ అంతగా పాటించుటలేదు. రాజప్రతినిధి భవనమునకు రావలసినదని ఆహ్వానము గావింపబడవలసినచో 'విజిటర్ల పుస్తకము' (ప్రేక్షకులు పంతకము చేయవలసిన పుస్తకములో సంతకము చేయకతప్పదని విల్లింగ్డన్ ప్రభువు కాలములో కోరుచుండెడివారు కాని యిప్పుడట్టియావశ్యకతలేదు. ఈకారణముచే పూర్వముకంటె యిప్పుడు భారతశాసనసభ యందలి పార్టీనాయకులను ఆహ్వానించి వారితో శాసనసభా విషయములను, దేశస్థితిగతులను చర్చించుచుండుట తరుచుగా జరుగుచున్నది. ఈ సమావేశములవలన పాఠారణముగా నిర్ణయములు గూడ నేవియు జరుగుచుండుటలేదు.

వణిక్ శిఖామణుల సభ

ఈ వారాంతమున భారత వణిక్ శిఖామణులను, కోటీశ్వరులును, గొప్పపారిశ్రామికులును యిచ్చట సభ గావించిరి. వాణిజ్య మహామండలియు, గొప్ప మిల్లు యజమానులును తమ తమ సభ అచ్చట జరిపిరి. ప్రపంచమునకు తెలియనివిషయము లేమియు సర్. ఆర్. ఎమ్. చిదామ్‌గారు తన అధ్యక్షోపన్యాసమునందు తెలిపియుండలేదు. అంతర్జాతీయ చక్కెర ఒడంబడికను ప్రభుత్వమువారు అంగీకరించి నందుకు అసమ్మతి తెలుపబడెను. దక్షిణ ఆఫ్రికాతో తాత్కాలికపు వర్తక ఒడంబడిక చేసికొనబడి నందుకు అసమతి తెలుపబడెను. భారతశాసనసభవారి అంగీకారము లేకుండ ఆంగ్ల దేశముతో ఇండియా ప్రభుత్వమువారు ఒడంబడిక చేసికొనరాదని కోరబడెను. ఇవన్నియు మామూలు తీర్మానములే. ఇండో బ్రిటిష్ వాణిజ్య ఒడంబడిక విషయమై పత్యూర్తిగారి తీర్మానము ఎసెంబ్లీలో చర్చకు వచ్చినప్పుడు ఈ వాదమంతే తెలుపబడెనని ఈ సందర్భమున చెప్పదను. రయితులకు సహాయము చేయుటకై మద్రాసు, బొంబాయి మున్నగు రాష్ట్రములవారు చేయుచున్న శాసనములు (ఋణపరిష్కార శాసనము యిత్యాది) గాని, లేబర్ ఇన్‌క్వయిరీ నివేదిక సలహాలుగాని యజమానుల ప్రతిష్ఠాపనాధ్యక్షునికి రుచించినట్లు కనబడలేదు. రాబడిపన్ను బిల్లును ప్రతిపాదించుటకు పూర్వము ప్రజాభిప్రాయము కనుగొనవలెనని గూడ వారు కోరిరి.

బిల్లుపై కాంగ్రెసు వైఖరి

ఈ విషయమునుగూర్చి మాట వచ్చినప్పుడు భారత శాసనసభలో కాంగ్రెసుపార్టీ వైఖరి మనము తెలిసికొన దగుచుము. ఇందువిషయమై కాంగ్రెసుపార్టీలో భేదాభిప్రాయములు కలవు. అందరును కలసి ఆలోచించి బిల్లును ప్రజాభిప్రాయమునకు పంపవలెనని నిర్ణయించి యుండిరి. అంతటితో నందరికి సంతృప్తి కలిగెను. తరువాత సర్ జేమ్స్ గ్రిగ్గారికిని, పత్యూర్తికిని యిష్టాగోష్ఠిగా సంభాషణలు జరిగెననియు, వానిఫలితముగా సెలెక్టు కమిటీ ప్రతిపాదనమునకు పత్యూర్తిగా రనుకూలుడైనట్లు కనబడుచున్నది. పత్యూర్తిగా రిట్లుచేసినందుకు పార్టీ నాయకుడగు దేశాయిగారు కోపగించుకొనెను. ప్రభుత్వ సభ్యులతో పత్యూర్తిగారు రాయబారములు సడుపుట పనుంజపము కాదని దేశాయిగారు పత్యూర్తిగారిని మందలింపవలసి వచ్చెను. పార్టీనాయకుడు తప్పు మరెవ్వరును ప్రభుత్వ సభ్యులతో రాయబారములు చేయవలసపడదని పార్టీవారు తీర్మానము చేయుట గూడ తిటస్థించెను.

గ్రామపునర్నిర్మాణాభివృద్ధి

భారతదేశమందు నూతన జీవితోత్సాహము

(ఒకవిలేఖరి)

న్యూఢిల్లీ, (మెయిలు)

గ్రామజీవితమున పెక్కువిషయములందు అభివృద్ధి కన్పించుచున్నది.

ఈ యభివృద్ధి నిదానముగ సాగుచున్నది. మంచి ఫలితములు నిర్వడుచున్నవి. గ్రామాభివృద్ధినిగూర్చి గ్రామస్థులే తమకు తోచిన మార్గములను అవలంబించగల్గిరి.

ఇండియాఅంతటను గ్రామస్థులలో ప్రబోధము

ఇండియా ప్రభుత్వమువా రిచ్చిన గ్రాంటులు ఎటుల ఖర్చుపెట్టిరి?

మొదట ఇచ్చిన 92 $\frac{1}{2}$ లక్షల రూప్యములను పూర్తిగ రాష్ట్రములకు స్థానిక పరిపాలనమునకుపంచబడెను. రెండవసారి ఇచ్చిన 103 లక్షలరూప్యములను మొదట ఇచ్చినసొమ్ము ఆఖరయినపిదప ఖర్చుచేయవలెను. అవసరమైనంతవరకు ఖర్చుచేయవలెను. ఇంతవరకు మద్రాసు బెంగాలు ఢిల్లీమార్పుకీయబడెను. ఇంకను 9076700 రూప్యములను పంచవలసి యున్నది. 3 సంవత్సరములలో పూర్తియగు పనులకు సొమ్ము ఉన్నంతవరకు ఈ మొత్తమును ఖర్చుచేతురు.

గ్రామనీటి సప్లయి

15 $\frac{1}{2}$ లక్షలు గ్రామనీటిసప్లయికి ఖర్చుచేసిరి 9 $\frac{1}{2}$ లక్షలకు కొంచెముతక్కువగ గ్రామరోడ్లకు ఖర్చుపెట్టిరి. రమారమి 6 లక్షలు ప్రజారోగ్య సంరక్షణపనులకు ఖర్చుపెట్టిరి. వ్యవసాయము (పశుపోషణతోకూడ) పరిశ్రమలకు 16 $\frac{1}{2}$ లక్షలను ఖర్చుచేసిరి.

గ్రామస్థులుకూడ కొంతఇవ్వవలెను

ఈగ్రాంటుల సహాయమును బొందుగ్రామములవారుకూడ నగదురూపముగనో వస్తురూపముగనో $\frac{1}{3}$ వంతు ఇవ్వవలెను.

ప్రతిష్ఠానిక ప్రభుత్వమువారును ఆయారాష్ట్రములకు తగిన రెండుమూడు విషయములకు యీ సొమ్మును ఖర్చుచేయవలెను. గ్రామ నీటిసప్లయి రోడ్లసౌకర్యములకు చీటీ కలుగనున్న భూములన్నిటిని ఒకటిగ చేయుటకును ఈగ్రాంటును ఉపయోగించవలెను. గ్రామపారిశుధ్యమునుకూడ ఈవిషయములోనే చేర్చిరి. పశువులయభివృద్ధి నిమిత్తము మంచిచిత్తనములను పంచిపెట్టుటకును ఈగ్రాంటులను ఖర్చుచేయవలెను.

అస్సాము, గ్రామముల సహకారము

గ్రామస్థులు విస్తారముగ కాయకష్టముచేతను, రొక్కపూర్వకముగను తోడ్పడుచున్నారు. అస్సాంరాష్ట్రమున రొక్కము నిచ్చిరి. శరీరకష్టము నిచ్చిరి.

నీటిసప్లయికి గ్రామస్థులు భూమిని ఉచితముగనొసగిరి. రోడ్లనువేయుట కుచితముగభూములను గ్రామస్థు లిచ్చి శరీరకష్టమునుకూడ ధారపోసిరి. అనగా రోడ్లను వేయుటలో పాల్గొనిరి. అవలు ప్రభుత్వమువా రొసగిన గ్రాంటునుండి ఖర్చుచేసినదానికంటె వీరిసహాయమే ఎక్కువగనున్నది.

ఒరిస్సా

ఒరిస్సాప్రజలు యీవిషయమై గ్రహించిఅధికోత్సాహముతో పనిచేయుచున్నారు. ఆదిని వారు కొంత కంకించినను ఇపు డట్టి సందేహములు లేవు.

పోటీ

ఇప్పుడు రోడ్లుతక్కువగ కంటి కగపడుటచే గ్రామస్థులు తోడ్పడుటకు ముందంజ వేయుచున్నారని తెలియుచున్నది.

బీహారు

మొదట బీహారులో గ్రామస్థులు 1/3 వంతు ఖర్చు కొనగుటకు కష్ట మేర్పడెను. స్వయంసహాయము అలవడుటకు గ్రామస్థులు 1/3 వంతు తోడ్పడవలెనని నిర్బంధము చేయవలెనని ఆ ప్రభుత్వమువారు తెలుపుచున్నారు.

సంయుక్తరాష్ట్రములు పంచాబ్దముల విధానము

గ్రామస్థుల జీవితదృష్టి వైఖరి నంతను మార్చవలెనని ప్రభుత్వమువారు తెలిపిరి. గ్రామస్థులు తమ సహకార ప్రయత్నములచేతనే యభివృద్ధి గావించగల్గుదురని వచ్చ జెప్పవలెనిరి. గ్రామస్థులు క్షేమముకొఱకే పాటుబడవలెను. ఈ పనికొఱకు ప్రచారకులను నియమించిరి. ప్రతి జిల్లాలోను గ్రామస్థులలో స్వయంసహాయమును ఏర్పరచి వారి జీవితదృష్టి వైఖరిని మార్చుట వ్యవసాయము పారిశుధ్యము పరిశ్రమలలో యభివృద్ధిని జాపుటకును ప్రతి జిల్లాలోను ప్రచారకులను నియమించెదరు.

రాష్ట్ర గ్రామాభివృద్ధి సంఘము

రాష్ట్ర గ్రామాభివృద్ధి సంఘ మొకటి యుండును. ఇందు 31 మంది సభ్యులుందురు. 2/3 వంతు లిందు అనదికార సభ్యులు. అభివృద్ధిశాఖామాత్యుడే సంఘమునకు అధ్యక్షుడు. రాష్ట్ర గ్రామాభివృద్ధి యధికారి కార్యదర్శి జిల్లా గ్రామాభివృద్ధి సంఘములుకూడ గలవు. అధ్యక్షుడు 2, 3 సభ్యులు అనధికారులే యుందురు. రాష్ట్రములకు జిల్లాలకు మధ్యవర్తులుగ సంధానకర్తలుగ డివిజనలు నూపరించెదరు.

బీహారులో నీటిసప్లయి యభివృద్ధి

ఆయాజిల్లాలకు కావలసినపనులనేచేయవలెను.

నీటిసప్లయి నీటిపారుదల పనులే బీహారులో అందరికిని ఉపయుక్తమగునన్నవి.

సింధురాష్ట్రము

సింధురాష్ట్రమున నీటిసప్లయిని గ్రామములందు అభివృద్ధిచేయుటకును నూతులను త్రవ్వుటకును చెఱువులను లోతుచేయుటకును స్నానఘట్టములను నిర్మించుటకును ఈ సొమ్మును ఖర్చుచేయుచున్నారు.

బొంబయిరాష్ట్రము

బొంబయిరాష్ట్రమున పెక్కుజిల్లాలలో సేలబావులు చేదిబావులుగ మార్చబడెను. అనగా తోడుకొనుటకు వీలగు నూతులుగ మార్చబడెను. మైదానపుజిల్లాలలో 162 బావులు 24 చెఱువులు నిర్మించబడెను. 17 చెఱువులు బాగుచేయబడెను. కొండలయందును సరిహద్దుప్రాంతములందును 13 నూతులను తుత్తునాగము పూయబడిన చెఱువులను 18 ఆవలైన చెఱువులును పూర్తిచేసిరి.

మధ్యరాష్ట్రములు. బీరారు

ఈరాష్ట్రమున 19 జిల్లాలలో 211 నూతులను నిర్మించెదరు. రయిత్వారీప్రదేశములందు నీటిసప్లయిని అభివృద్ధిచేతురు. ఇందునిమిత్తము 29 క్రొత్తనూతులను త్రవ్వెదరు. ఒకనూతులను మరమ్మతు చేతురు. 25 చెఱువును నిర్మించెదరు. ఇంకొక 10 చెరువులను మరమ్మతుచేతురు. నీటికాలువను కట్టెదరు.

మద్రాసు

మద్రాసులో 600 నూతులు పూర్తిఅయెను. 340588 రూప్యములు గ్రామనీటిసప్లయి యభివృద్ధికి ఖర్చుచేసిరి.

మధ్యరాష్ట్రములు, బీరారు గ్రామములందు మంచిరోడ్లు

క్రొత్తరోడ్లనువేయుట కంగీకరించిరి. ఆదిమవాసులున్న ప్రదేశమునకు ఇదివరలో చేరుటకు వీలులేని ప్రదేశము. రోడ్డును వేతురు. అడవిపంటవిక్రయమున కిదితోడ్పడును. ఆదిమవాసుల ఐశ్వర్యమునకు ఈరోడ్డు సహాయకారిగనుండును.

అస్సాము

100 మైళ్ళ గ్రామరోడ్లు పెక్కువంతెనలు కల్వర్టులు నిర్మించబడెను. ఇతరరోడ్లను అభివృద్ధిచేసిరి.

అజ్మీరు మార్వారా

101 మైళ్ళరోడ్లులో 75 మైళ్ళరోడ్డును మరమ్మతుచేసి యభివృద్ధిచేసిరి. పాడైన వంతెనలను కల్వర్టులను మరమ్మతుచేసిరి.

మద్రాసు

90 మైళ్లు మట్టిరోడ్డును, 40 మైళ్లు కంకరరోడ్డును నిర్మించిరి. 180 మైళ్ల రోడ్డును నిర్మించిరి. ఉన్నరోడ్లను 70 మైళ్ల వరకు మరమ్మతు చేసిరి. మరియు పెక్కువంతెనలు కల్వర్టులు నిర్మింపబడెను.

మంచిపనులు, సం॥ రాష్ట్రములు

చాలచోట్ల వ్యవసాయమే ముఖ్యమగవృత్తి. విత్తనములను మంచిరకమును కయారుచేసిరి. ఎరువుల ఉపయోగమును క్రొత్తవ్యవసాయపద్ధతులను నేర్పిరి. 16153 మణుగుల విత్తనములను తక్కువధరలకు సప్లయిచేసిరి.

బొంబయి

బొంబయి రాష్ట్రమంతటను మంచివిత్తనములను పంచిరి.

అజ్మీరు మార్వారా

అజ్మీరు మార్వారాలో వ్యవసాయాభివృద్ధికర మగుపద్ధతులను ప్రదర్శించి ప్రచారమును గావించుచున్నారు. బొంబయిలో అన్నిజిల్లాలలోను అభివృద్ధిగాంచిన పనిముట్లను వ్యవసాయదారులకు సప్లయిచేసిరి.

పంజాబు

పంజాబులో 1,15,994 రూప్యములతో 65815 ఎకరముల నేలను చీలికలుగ నున్నదానిని ఒకేభూమిగా చేసిరి. ఎకరము 1 కి పగటున 1-11-5 అగును. ఇది అందరికిని ఇష్టమగునన్నది.

సంయుక్తరాష్ట్రములు

సంయుక్తరాష్ట్రములందుకూడ ఈపని యభివృద్ధిగాంచుచున్నది.

గ్రామములందు పండ్లయభివృద్ధి

బొంబయిలో అన్నిజిల్లాలలోను విస్తారముగా పండ్లు అభివృద్ధి గాంచుచున్నవి. ఫలవృక్షములను పెంచుచున్నారు. తక్కువధరకు మామిడి అంట్లు అనాసపుమొక్కలు ఫలవృక్షములు సప్లయి చేయబడెను.

సం॥ రాష్ట్రములు

పెక్కుగ్రామములందు ఫలవృక్షములను నాటిరి. కొన్నిచోట్ల జిట్లు వాడి చనిపోయెను.

మంచిపశువులు : ఆబోతులు

బెంగాలులో 12 జిల్లాలలో 1000 ఆబోతులను పంచిరి.

బిజాపూరులో పశువులను గొఱ్ఱెలను పెంచిపోషించుటకు 10,000 రూప్యముల నొసగిరి. మూడు సంవత్సరములలో ఈపని పూర్తికావలెను.

మధ్యరాష్ట్ర బీరారులకు 100 ఎడ్లను 19 దున్నపోతులను సప్లయిచేసిరి.

మంచికోళ్లు

ఇండియా ప్రభుత్వమువా రిచ్చినమొత్తముతో బొంబయిలో మంచికోళ్ల నుత్పత్తిచేయుటకు పూనుకొనిరి. బెంగాలులోకూడ ఇట్టిప్రయత్నములను చేయుచున్నారు.

ఉన్నిపరిశ్రమ

బొంబయిలో 2 గ్రామములందు ఉన్నికంబళము మంచిరకమును నేసి చూపించుచున్నారు.

మకాసాసంస్థానరైతుల సత్యాగ్రహము

31 మందిలో 19 మందిని విడుదలచేసిరనుసూచన

పొలము స్వాధీనపఱచుకొందుమను బెదరింపు

అహమదాబాదు, ఏప్రిలు 5:—

మకాసాసంస్థానమున పన్నుల నిరాకరణోద్యమసందర్భమున అరెస్టయి కారాగృహవాసశిక్ష అనుభవించుచున్న 31 మందిలో 19 మందిని విడుదలచేసిరి. విడుదలైన 13 మందికి నోటీసులను జారీచేసిరి. 15 దినములలోగా భూమిశిస్తు చెల్లించనిపక్షమున పొలమును స్వాధీనపఱచుకొందునను బెదరింపు ఆనోటీసులలో గలదు. ప్రభుత్వమువారు స్వాధీనపఱచుకొనిన పొలములను ఎవ్వరు కొనవద్దని ఎకాసాలైతులసంఘమువారు ప్రజలకు విన్నవించిరి. (ఆ. ప్రె.)

ఆదాయపుపన్ను చట్టపు సవరణ బిల్లు

సర్కులేటు చేయవలయునను సవరణను కాంగ్రెసుపక్షము బలపరచును

న్యూఢిల్లీ, ఏప్రిలు 5:—

భారతశాసనసభ కాంగ్రెసుపక్షపు సమావేశము నేటిదినము ఒల్లూభాయిదేశాయిగారి అధ్యక్షతను జరిగినది. ప్రభుత్వసభ్యుడు భారతశాసనసభలో ప్రవేశపెట్టిన ఆదాయపు పన్నుచట్టపు సవరణ బిల్లుపై ప్రజాభిప్రాయము తెలిసికొనుటకు సెప్టెంబరు 15వ తేదివరకు బిల్లును సర్కులేటు చేయవలయునని సవరణలనుప్రతిపాదింప ఎ. సి. దత్తుగారు సామి వెంకటాచలంచెట్టిగారు నోటీసు ఇచ్చియున్నారు. కాంగ్రెసుపక్షమువారు ఈసవరణలను బలపరుపవలయునని నేటి సమావేశమున తీర్మానింపబడెను.

సెప్టెంబరు 15వ తేది అనంతరము సిన్హాసమావేశమున సెలక్టుకమిటి నియామకము జరుగవలయుననియు, సదంబరునెలలో ఢిల్లీలో సెలక్టుకమిటి సమావేశములు జరుగవలయుననియు, బడ్జెటు సమావేశములోపుగ ఈబిల్లును చట్టముగ ఆమోదింపవలయునని బల్లు బాయిదేశాయిగారు ప్రభుత్వమువారిని కోరెదరు. (ఆ. ప్రె.)

బస్సుడ్రైవర్ల సమ్మె

సం॥ రా॥ ప్రధానమంత్రికి విన్నపము

లఖ్నో, ఏప్రిల్ 5:—

కుమయూన్ మోటారు యజమానుల సంఘపభ్యులలో ఒకరు సంఘమువారి నిబంధనలకు ప్రతికూలముగా, మెలంగుచుండెను. తక్కువ వేతనపు సరుకును తీసుకొని జెళ్లుచుండెను. డ్రైవరు చేత దినమునకు 120 మైళ్లకంటె ఎక్కువ ప్రయాణము చేయించుచుండెను. ఇందులకు తమ అసమ్మతిని వెల్లడించుటకుగాను కత్‌గోడం, నైనిటాల్, అల్మోరా, రాణిక్‌ఖేట్ మధ్య బస్సులన్నీ సమిఖాయినవి. రెండు బస్సులు మాత్రమే నడుచుచున్నవి. పైసంఘమునకు చెందిన న్యాయశాస్త్ర సలహాదారు డగు దయాకృష్ణపాండెగారు ఈ సందర్భమున నేను ప్రధానమంత్రి పండితగోవింద వల్లభ పంతుగారితో సంప్రదించిరి. (ఆ. ప్రె.)

రెండు సంవత్సరము. లిట్లువానును, బెంగాలులో వడుకుట చేయుటను చూపించుచున్నారు. పంజాబులో 75920 రూప్యములిందుకు ప్రత్యేకించబడెను. ఇందులో కొంతమొత్తమును జిల్లాదరులోనున్న పెంట్రలట్యాక్సిను పంపక్షిచ్చిరి. విద్యాధికులు ఈ వృత్తియందు అలవడినవారు (తోడ్డ పరిశ్రమ తిర్వీతును బొందుచున్నారు. సింధులో త్రాళ్లను జయప్రదముగ అల్లుచున్నారు. గ్రామములం దీపరిశ్రమను ప్రదర్శించుటకు పెక్కుమందిని నియమించిరి. ఇచట మందకగడ్డి ఈపరిశ్రమకు పనికివచ్చును.

పారిశుద్ధ్యము

సంయుక్త రాష్ట్రములందు గ్రామములందు ఇలడ్లను గాలి వెల్తురు వచ్చునటుల గవాక్షముల నేర్పరచిరి. గ్రామములన్నిటిని పరిశుభ్రముగ ఆరోగ్యవంతముగనే చేయుచున్నారు.

మద్రాసులో ఇండ్లలోఉన్న అనారోగ్యపరిస్థితులను కనుగొని వాటిని తొలగించుటకు 8017 ఇండ్లను పరీక్షించి ఎంతవరకు వీరు తమకొప్పగబడిన ఉత్తరువులను కొనసాగింతురో తెలిసికొనుటకు ప్రయత్నించుచున్నారు. గ్రామములందు లాంతరు ఉపన్యాసములతో గొప్పప్రచారమును సాగించుచున్నారు. ఆరోగ్యప్రచారమును గావించుచున్నారు. తల్లులకు పిల్లలను పెంచెడి పద్ధతులను నేర్పించుచున్నారు. గర్భవతులందరి పేర్లను ఆరోగ్యాధికారులు వ్రాసికొనిరి. తగిన వైద్యసహాయమును బడయవలెనని సలహా నొసగుచున్నారు మంత్రసానులు వారి డ్లకేగి పురుటిని పోసి 10 రోజులవరకు వారిని కనిపెట్టిచూతురు. ఇచట పంచాయతి వైద్యాలయములున్నవి.

మధ్యరాష్ట్ర బీరారులు

అజ్మీరు మార్వారాలో 100 మందులపెట్టెలను కొనిరి. అనారోగ్యముగనుండు గ్రామములందు మందులను ఉపాధ్యాయులదగ్గర నుంచిరి. గ్రామస్థులకీమందు లుచితముగ నిచ్చెదరు అంటువ్యాధులున్నపుడు శీఘ్రితిగతిని మందులను పంచిపెట్టెదరు కలరా రోజులలో ముఖ్యమును సూచనలు ఇచ్చెదరు.

జమీందారులనెత్తివేయుట

ప్రస్తుతరాష్ట్ర ప్రభుత్వములకు అధికారము గలదు

బీహారు అసెంబ్లీలో ప్రధాని హెచ్చరిక

పాట్నా, ఏప్రిల్ 5:—

"ఇండియాప్రభుత్వచట్టము ప్రకారము రాష్ట్రశాసనసభలకు విపరీతమగు మార్పులను తెచ్చిపెట్టు చట్టమునుచేయు అధికారము గూడ గలదు. ఫెడ్రల్ సెంటు సెట్లమెంటు ప్రకార మేర్పడిన జమీందారీలను గూడ ఎత్తి వేయవచ్చును. అనుకూల ప్రజాభిప్రాయబల ముండినచో గవర్నరు-జనరలు అట్టి చట్టమునకు అనుమతించక తప్పదు." అని శ్రీ కృష్ణసిన్హాగారు, ప్రధానమేము బకస్తుధూములు వాపసుయిచ్చి శిక్షతగ్గించునట్టి చట్టముపై చర్చకు ప్రత్యుత్తర మొసంగుచు దెలిపిరి.

ఈ చట్టమును సెలక్టుకమిటీ విచారణకు పంపవలెనని ప్రధాని యిదివరకు ప్రతిపాదించి యుండెను. ప్రజాభిప్రాయార్థము ప్రకటించవలెనని సర్ జి. డి. సింఘగారు సవరణ ప్రతిపాదించియుండిరి. దానిపై చర్చ జరిగెను. ఇండియాచట్టముప్రకారము, గవర్నరుల అధికార పత్రముల ప్రకారము యీ చట్టము యీ సభలో చర్చింపవీలులేదనియు, పైవేటు వ్యక్తులు ఆస్తులకు భంగము కలిగించు చున్నదనియు, ప్రతికూలపక్ష సభ్యులు ఆక్షేపణ దెలిపియుండిరి.

ప్రధానమంత్రి ఇండియా చట్టము అధికార పత్రముల నుదాహరించుచు ఈచట్టము చేయుటకు సభవారికి సర్వాధికారము గలదని, దెల్పిరి. విశేంబన సవరణ ఓడిపోయెను. మంత్రిగారి ప్రతిపాదనయే నెగ్గెను.

బీహారు వ్యవసాయ రాబడిపన్ను చట్టము నకు లెక్టుకమిటీ నివేదికను ప్రధాని తరువాత ప్రతిపాదించెను.

ఇందు యింకను కొన్నివిషయములు స్పష్టీకరింపబడలేదు కావున చట్టమును తిరిగి సెలక్టు కమిటీవిచారణకు పంపవలెనని ప్రతికూలపక్షనాయకుడు సి. పి. యన్. సిన్హాగారు ప్రతిపాదించిరి. ఆప్రతిపాదన చర్చానంతరము 79-17 వోట్లతో నిరాకరించబడెను. ఇదివరకే పూర్తిగ చర్చింపబడెను. ప్రజాభిప్రాయము కనుగొనబడెనని ప్రధాని జవాబుచెప్పెను. వారి ప్రతిపాదన నెగ్గెను. తరువాత చట్టము క్లాజుతరువాత క్లాజుచర్చింపబడుచున్నది. నాటికి సభ ముగిసెను.

(ఆ. ప్రె.)

సింగరేణి బొగ్గుగని ప్రమాదము

ప్రభుత్వ ప్రకటన

హైదరాబాదు (దక్కన్), ఏప్రిల్ 8:—

(టపా)

ప్రభుత్వమువారీక్రింది ప్రకటన గావించిరి:—

12-3-1938 తేదీ మధ్యాహ్నము 12-30 గంటలకు వరంగల్ జిల్లా, ఎలందు తాలూకాలోని సింగరేణి బొగ్గుగనులలో ప్రమాదము సంభవించెను. బొగ్గుగని మేనేజరు అప్పటి పరిస్థితులలో చేయుటకు వీలైనంత పనిని చేసిరి. సాయంకాలము 6 గంటలకు గనిలోనుండి 18 శవములను వైటికి తీసుకొని రాగల్గిరి. పొగ విపరీతముగా ఉండెను అందుచే రాత్రి 2 గంటలవరకు ఎట్టి ఫలితము లేదు. తర్వాతి ఇంకా కొందిపనివాండ్రను వైటికి తీసుకొని రాగల్గిరి. వీరిలో జాకాయంసుగారు గూడ గలరు. ఇంకొక గంటలో ఇంకా 14 మందిని వైటికి చేర్చిరి. వీరిలో ఆశ్‌డూన్, హోలియేయర్‌గార్లు గలరు. మొత్తము 43 మందిని వైటికి చేర్చిరి. వీరిని ఎప్పటికప్పుడే ఆసుపత్రికి పంపిరి. వైద్యులపరీక్ష, పోలీసు పంచాయతీ పూర్తియైతిర్వాతి శవములను బంధువులకు అందజేసిరి.

ప్రమాదమునకంగతి తంతివార్తా తెలుసుకొని గనులడైరెక్టరు వచ్చి, విచారణ ప్రారంభించిరి.

ప్రమాదమున ఆర్. యల్. జ్జీఆశ్‌డూన్ (జరలు మేనేజరు), హోలియేయర్ (మేనేజరు) జాకాయంసు (పిట్ మేనేజరు) ఇంకా 89 మంది పనివాండ్రు చనిపోయిరి. గాయపడినవారి సంఖ్

ఆంధ్రపత్రిక

1938-వ సం॥ ఏప్రిలు నెల 6-వ తేది బుధవారము

వర్తకపు టొడంబడిక

ఇండియా - బ్రిటను వర్తకపుటొడంబడిక యింతవరకును ముడిపడలేదే యను నాందోళనము బ్రిటనులో నెక్కువగ నున్నదని కామన్సుసభలో జరిగిన ప్రశ్నోత్తరములబట్టి స్పష్టమగుచున్నది. ఈదేశముతో బట్టలవర్తకము తగ్గిపోవుచున్నదే యని వారికి భయమగుచున్నది. బ్రిటనునుండి 1913 లో 9 కోట్ల 70 లక్షల పౌనుల విలువచేయు బట్టలు నానాదేశములకు యెగుమతి కాగా 1937 లో 4 కోట్ల 40 లక్షల పౌనుల విలువచేయునవి మాత్రము యెగుమతియయ్యెననియు భారతదేశమునకు మాత్రము ఆ సంవత్సరములలో మూడుకోట్ల 40 లక్షలును 50 లక్షలును మాత్రము యెగుమతి జరిగెనని ప్రత్యుత్తర మీయబడెను. దీనినిబట్టియే వర్తకపు టొడంబడిక జరుగవలసినయవసరము యెక్కువగలేదా యని టామ్లిన్సనుగారు అడిగిరి.

ఆఒడంబడిక యెంతలో నున్నదో మన కీదేశమున నింతవరకును దెలియదు. సర్ మహమ్మదు జఫరుల్లాఖాను గారు తిరిగి యీదేశమునకు వచ్చిరి. లండనులో సంభాషణ లెంతవరకు జరిగెనో, కర్తవ్యమేమో తెలియుటలేదు. భారతసహాయమంత్రిగారు కామన్సుసభలో నిన్న నిచ్చిన ప్రత్యుత్తర మిటులున్నది. "వర్తకపుటొడంబడిక రాయబారములు బహు క్లిష్టముగ నున్నవి. ఇప్పుడు వానిమధ్యలో నున్నాము. బట్టలు నూలుపరిశ్రమశ్రేయము యే మాత్రమును దృష్టినుండి తొలగలేదు. క్రొత్తఒడంబడిక యెపుడు పూర్తియగునదియు చెప్పలేము" అని చెప్పిరి. తివాచీల యెగుమతినిగురించియు నీయొడంబడికమాటలలో నాలోచనలో నున్నటుల జెప్పిరి. ఈ రాయబారము లింతవరకు ముగియకపోవుటనుబట్టి క్లిష్టత్వమున్నదని స్పష్టమగుచునే యున్నది. దానిని స్టాన్లీగారు ప్రత్యేకముగ చెప్పనక్కరలేదు. కాని ఆక్లిష్టత్వ మెట్టిదో అది యెందువలన నేర్పడినదో భారత శాసనసభ కార్యక్రమమందును యే విధముగను దెలియుటలేదు.

సంవత్సరన్నరక్రిందట ఆటవా ఒడంబడిక నంతరింపజేయుచు భారతశాసనసభ తీర్మానము చేసినను యింతవరకు క్రొత్తఒడంబడిక జరుగకుండ ఆ ప్రకారమే పనులు జరుగుచుండుట మాత్రము గర్హ్యమగుచున్నది. ఆఒడంబడిక చేసుకొనుటకు ముందు భారతశాసనసభతో సంప్రతించెదరా యనిన అట్టిది సాధ్యముకాదని యీమధ్య అసెంబ్లీలో భారతప్రభుత్వపక్షమున నభ్యుదిచ్చిన ప్రత్యుత్తరమునుబట్టి స్పష్టమగుచున్నది. అయినను శ్రీ సత్యమూర్తిగారి తీర్మాన మధికసంఖ్యాకులచే అంగీకరింపబడినందువలన ప్రభుత్వమువారు తమ ధర్మమును నిర్వహించుటలో భారత శాసనసభతో నాలోచించుట విధియని తెలుసుకొనవలయును లేకున్న జిన్నాగారి రాతీర్మాన చర్చి సందర్భమున జెప్పినటుల ప్రజలలో అసంతృప్తి అనుమానములకును వదంతులకును అవకాశము కలుగగలదు. ఒడంబడిక చేసుకొనుటకు భారతప్రభుత్వమున కధికారమున్నను భారతశాసనసభతో సంప్రతించి ఒడంబడికపరతులను సాధకబాధకములను వివరించి వారి యంగీకారమును బడసినయెడల నెంత అనుకూలముగనుండునో యోచించుకొనదగును. ఇంతవరకు ఒడంబడిక కుదురలేదే యని బ్రిటిషు కామన్సుసభ్యు లెంతయాందోళనమును జూపుచుండిరో, కుదిరిన నీదేశమున కెంతవరకు నపకారిగనుండును యీదేశపువారి శ్రమల నెంతవరకు ప్రోత్సాహపరచుననియు భారతశాసనసభాసభ్యు లాందోళనను గనుపరచుటలో నసంభావ్యమేమియును లేదు. ఇప్పటికైనను ఈ ఒడంబడిక సందర్భమున నేర్పడిన క్లిష్టత్వ మెట్టిదో దానిని యెటుల దాటెదరో భారతప్రభుత్వాలోచన యెట్టిదో భారతశాసనసభకు ముందు దెలియజేయుటనుగూర్చి ప్రభుత్వమువారాలోచించెదరని నమ్మెదము.

రాయలసీమలో కఱవు

అనంతపురం, బళ్లారి, కర్నూలుమండలములందు కఱవుచే బాధపడుచున్నవారికి ఉపశమనకార్యములు చట్టము ప్రకారము ప్రభుత్వమువారిచే జరుపబడుచున్నవి. కాని, భారతసేవకసంఘపక్షమున ఆర్. సూర్యనారాయణరావుగారు చేసినప్రకటనము మూచినయెడల ఆసహాయము చాలదనియు నింకను యెంతయో సహాయము కావలసియుండుననియు తెలియగలదు.

ప్రభుత్వమువారు పనిలేనివారికి పని గల్పించగా రోజుకు రోజు పనివారల సంఖ్య యెక్కువగుచుండెను. పంటలు పండకపోవుటయు పని లేకపోవుటయు నిందుకు కారణములని స్పష్టమగుచున్నది. పనిచేయించి కూలిడబ్బుల నిచ్చుటయగాక ప్రభుత్వము వారు అన్నము వండించిపెట్టియు రొక్కము నిచ్చియు సహాయము చేయుచుండిరి. ప్రస్తుతము డాయనుగారిని నియమించుటకు ముందు ఒకటిరెండుపర్యాయములాలోచించియుండవలె ననియు వారి అభిప్రాయమై యున్నది.

ఈ అభిప్రాయములను ఆంగ్ల-హైందవ పత్రికలును సమర్థించుచున్నవి. "ఎక్కడనో పొరపాటు జరిగినది. అందువలన గవర్నరుగా నియమింపబడిన డాయనుగారికే కంటకముగ నుండవచ్చును. ఈతప్పు దిద్దకపోయినయెడల రాష్ట్రీయ స్వాతంత్ర్యము పనిచేయుట కభ్యంతరము కలుగవచ్చును" అని కలకత్తా స్టేట్సుమనుపత్రిక వ్రాయుచు నింకను ఒకనెల యున్నది కావున యీలోపల చేసినతప్పు సవరించుకొనవలెనని సలహా నిచ్చుచున్నది.

గవర్నరుల నియామకములో మంత్రులకు సంబంధము యేమాత్రము నుండదనియు ఇండియాలో సివిలుసర్వీసునందు ప్రసిద్ధిగాంచినవారిని గవర్నరులుగా నియమించుటకు నిషేధ ముండరాదనియు జాయింటు సెలెక్టుకమిటీవారి అభిప్రాయమైనను ప్రస్తుతము బరిస్సావిషయమున చేయుచున్న ఆక్షేపణయొక్క ప్రాముఖ్యమును భారతమంత్రియు, రాజప్రతినిధియు దెలుసుకొనవలెను. బ్రిటిషు ఇండియా డెలిగేషనువారు యీదేశమున సివిలుసర్వీసులో పనిజేయువారిని గవర్నరులుగ నియమింపరాదని నిషేధింపవలెనని చేసిన సూచన అంగీకారార్హమనియు నిష్పక్షపాతులు తెలియగలదు. ఎంత అనుభవ మున్నను అధికారము హోదా ఎంత వేరగుచున్నను వ్యక్తిత్వము మరచి పనులు జరుగజాలవు. అందుచేత బరిస్సాగవర్నరు నిమూమకమునందు సరియైన ఆచారము నేర్పరుపవలసియుండును. ప్రస్తుత మీనియామకము రద్దగుననియు వర్కింగుకమిటీ చేసిన సూచన అంగీకరింపబడు ననియు నమ్ముచున్నాము.

బ్రిటను విదేశాంగవిధానము

బ్రిటిషు విదేశాంగవిధానమును కార్మికపక్షము అభిశంసింప దలచినను దగిన బలము చేకూరలేదు. ఆతీర్మానమునకు అనుకూలముగ 152 మంది అశక్తులు, పిల్లలు, వికలాంగులు యెందరో యుందురు. వారల కందరకును ప్రభుత్వము ఎంత సహాయము చేయుచున్నను ప్రజలనుండియు సహాయము రావలయును. అది యేర్పడు ననియే నమ్ముచున్నాము. వ్యాపారస్థులు తమ లాభములలో ప్రత్యేకముగా కొంత సొమ్ము నిందుకు పంపవలెను. సహకార సంఘములును ధర్మరక్షణనిధినుండి సహాయముచేయవలెను. ఈ విజ్ఞప్తిని ధర్మాత్ములందరును ఆలించి తోడ్పడెదరని నమ్ముచున్నాము.

ఒరిస్సాగవర్నరు

ఒరిస్సా రెవిన్యూకమిషనరుగ నున్న జాన్ రూథరుఫర్డు డాయనుగారు సర్ జాన్ హబ్బకుగారిస్థానే ఒరిస్సాగవర్నరుగ నియమింపబడిరి. హబ్బకుగారు మే 7-వ తేదీనుండి సెలవు పుచ్చుకొనెదరు. ఈ నియామకము ఒరిస్సామంత్రుల కిష్టములేదు. వారికింద పనిచేసిన ఉద్యోగిని వారినెత్తిపైబెట్టుట ఉభయులకును కష్టముగనే యుండును. అందుచేత భారతమంత్రియో రాజప్రతినిధియో యెవరీనియామకమును సూచించినను మార్పు చేయవలెనని వర్కింగుకమిటీ సూచించుచున్నది. ఇంతేకాక, రాష్ట్రముల ప్రధానన్యాయమూర్తిని ఆక్టింగుగవర్నరుగా నియమించునాచార మేర్పరుపవలె ననియు కోరుచున్నది. ఈప్రకారము జరుగకపోయినయెడల, ఒరిస్సా మంత్రివర్గము రాజీనామా నీయవలసిన పరిస్థితి యేర్పడునేమో!

ఈవిషయమున గాంధిమహాత్ముడు డెలాంగులో దమయభిప్రాయమును దెల్పుచును యిట్లే చెప్పిరి. వారు కాలనీలలో సుప్రీంకోర్టుల ప్రధానన్యాయాధిపతులను ఆక్టింగుగవర్నరులుగ నియమించు నాచార మున్నటుల దెల్పిరి. ప్రస్తుతము డాయనుగారిని నియమించుటకు ముందు ఒకటిరెండుపర్యాయములాలోచించియుండవలె ననియు వారి అభిప్రాయమై యున్నది.

ఈ అభిప్రాయములను ఆంగ్ల-హైందవ పత్రికలును సమర్థించుచున్నవి. "ఎక్కడనో పొరపాటు జరిగినది. అందువలన గవర్నరుగా నియమింపబడిన డాయనుగారికే కంటకముగ నుండవచ్చును. ఈతప్పు దిద్దకపోయినయెడల రాష్ట్రీయ స్వాతంత్ర్యము పనిచేయుట కభ్యంతరము కలుగవచ్చును" అని కలకత్తా స్టేట్సుమనుపత్రిక వ్రాయుచు నింకను ఒకనెల యున్నది కావున యీలోపల చేసినతప్పు సవరించుకొనవలెనని సలహా నిచ్చుచున్నది.

గవర్నరుల నియామకములో మంత్రులకు సంబంధము యేమాత్రము నుండదనియు ఇండియాలో సివిలుసర్వీసునందు ప్రసిద్ధిగాంచినవారిని గవర్నరులుగా నియమించుటకు నిషేధ ముండరాదనియు జాయింటు సెలెక్టుకమిటీవారి అభిప్రాయమైనను ప్రస్తుతము బరిస్సావిషయమున చేయుచున్న ఆక్షేపణయొక్క ప్రాముఖ్యమును భారతమంత్రియు, రాజప్రతినిధియు దెలుసుకొనవలెను. బ్రిటిషు ఇండియా డెలిగేషనువారు యీదేశమున సివిలుసర్వీసులో పనిజేయువారిని గవర్నరులుగ నియమింపరాదని నిషేధింపవలెనని చేసిన సూచన అంగీకారార్హమనియు నిష్పక్షపాతులు తెలియగలదు. ఎంత అనుభవ మున్నను అధికారము హోదా ఎంత వేరగుచున్నను వ్యక్తిత్వము మరచి పనులు జరుగజాలవు. అందుచేత బరిస్సాగవర్నరు నిమూమకమునందు సరియైన ఆచారము నేర్పరుపవలసియుండును. ప్రస్తుత మీనియామకము రద్దగుననియు వర్కింగుకమిటీ చేసిన సూచన అంగీకరింపబడు ననియు నమ్ముచున్నాము.

బ్రిటను విదేశాంగవిధానము

బ్రిటిషు విదేశాంగవిధానమును కార్మికపక్షము అభిశంసింప దలచినను దగిన బలము చేకూరలేదు. ఆతీర్మానమునకు అనుకూలముగ 152 మందియు, ప్రతికూలముగ 359 మందియు నుండిరి. అయినను చేంబర్లేను ప్రధాని చెప్పుచున్న మాటలను దప్పయింకొకరిమాటలను వినుటకు ఆదేశము సిద్ధముగలేదని స్పష్టమగుచున్నది. వివిధదేశములును ఆయుధనిర్మాణప్రయత్నముల జేయుచున్న యీ తరుణముననే శాంతిని స్థాపించుట కనుకూలముగ నున్నదని ప్రధానమంత్రి తలంచునపుడు అన్నిదేశములను జాతిసమితి కిందికి జేర్చ నుద్దేశించిరేమో! అందుచేతనే జాతిసమితి కి సంపూర్ణముగ నుపయోగించుకొనవలెనను తలంపును కామన్సు చర్చసందర్భమున వెల్లడించిరి.

జాతిసమితి జీవచ్ఛవముగ నున్నదని తెలిసియు నింకను దానిమూలముననే శాంతిని స్థాపింపదలంచుట చిత్రముగనే యున్నది. కాని ఇటలీకిని ఇంగ్లాండుకును జరుగుచున్న ఒడంబడిక పరతులప్రకారము జాతిసమితిచే ఇటలీ అబిసీనియా విజయము నంగీకరింపజేయుటకు బ్రిటనుపూనునని తెలియుచున్నది. ఆవిధముగ ఇటలీని జాతిసమితిలోనికి రప్పించెదరా? జర్మనీ ఆస్ట్రియా విజయమును బ్రిటను అంగీకరించి జర్మనీ కనుకూలముగ నున్నది. ఇట్లే కాలనీలసమస్యనుగూడ తృప్తిపరుచునా? జర్మనీని గూడ సమితిలోనికి రప్పించునా? ఏవిధముగనైనను నియంతల యిష్టప్రకారము పోయి యూరోపులో విభేదములేకుండ చేసి ప్రాచ్యదేశమే మహాయుద్ధరంగముగ మారునటుల పరిస్థితు లేర్పడునేమో తెలియగు. ధోరణినంతను జూడ బ్రిటను ఫాసిజము నొక విధముగ నంగీకరించుచున్నదా యనిపించును. ఆ విధముగ బ్రిటను యెన్నటికిని పైకిచెప్పదు. కాని బోల్షివిజమునకు ప్రతికూలముగ ఫాసిజమును ప్రోత్సహించునని మాత్రము స్పష్టమగుచున్నది.

కాంగ్రెసు కార్యసంఘము

షెరీఫ్ చర్యనుగూర్చి ప్రత్యేకవిచారణ

రాజకీయఖైదీల విడుదల

బెంగాలీ బీహారీసమస్య అసత్యప్రకటన

కలకత్తా, ఏప్రిల్ 6:—

మధ్యరాష్ట్రము న్యాయశాఖామంత్రి షెరీఫు గారు ఒక మామూలుఖైదీని విడుదలచేయుటను గూర్చి నిన్న సాయంకాలము 5 గంటలకు షెరీఫుగారు గాంధిమహాత్మునితో పావుగంట సేపు సంభాషించిరి.

నిన్నమధ్యాహ్నము 2 మొదలు 5 గంటల వరకును శరతుచంద్రబోసుగారి గృహమున మహాత్ముని యెదుటను అటుపిమ్మట సుభాషచంద్రబోసుగారి గృహమున రాత్రి 7½ గంటలవరకును మొత్తము 7 గంటలసేపు కార్యసంఘమువారు మంత్రి షెరీఫుగారి చర్యనుగూర్చి చర్చించిరి.

నేడు ఉదయమున జరిగినసభలో షెరీఫుగారి చర్య ఉచితమా అనుచితమా అను విషయమును నిర్ణయించుటకు హైకోర్టు జడ్జీగా నుండిన ఒక ప్రముఖుని న్యాయాధిపతిగా నియమించుటకు కార్యసంఘమువారు నిశ్చయించిరి. ఆఖైదీని షెరీఫుగారు వదలుట ఉచితమేయని న్యాయాధిపతి నిర్ణయించినచో ఆనిర్ణయమును కార్యసంఘమువా రంగీకరించెదరు. షెరీఫుగారి చర్య అనుచితమని న్యాయాధిపతినిర్ణయించినచో రాజీనామానియ్యవలెనని షెరీఫుగారినితోరెదరు అని తెలిసినది.

బీహారులో బెంగాలీబీహారీల సమస్యనుగూర్చి అసత్యప్రకటన

బీహారులో బెంగాలీలును, బీహారీలకును సంబంధించిన సమస్యనుగూర్చి కార్యసంఘమువారు మున్న చర్చించిరి. దీనినిపరిష్కరించుటకు రాజేంద్రప్రసాదుగారిని పి. ఆర్. దాసుగారిని మధ్యవర్తులనుగా నియమించిరి "అని పత్రికలలో ప్రతిటింపబడినవార్త నిరాధారము అని ఆచార్య కృపాలినీగారు విలేఖరుల కెరిగించిరి.

ఉత్కళము ఆక్టింగు గవర్నరు

జె. ఆర్. డయినుగారిని ఉత్కళము ఆక్టింగు గవర్నరుగా నియమింపగూడదని కార్యసంఘమువారుచేసిన ఆక్షేపణను దొరతనమువారు లెక్కచేయనిచో ఉత్కళమంత్రులు రాజీనామాలు నియ్యవలెనని కార్యసంఘమువారు తెలియజేసెదరుగాని దొరతనమువారు కార్యసంఘమువారి సూచనను తృణీకరింపరని పలువురు తలచుచున్నారు.

రాజకీయ ఖైదీలవిడుదల

స్టేటుప్రిజనరులతోనే మహాత్ముడు మాటలాడుటకు దొరతనమువా రవకాశమును కలుగజేయుచున్నారు. మహాత్ముడు వారితోసంభాషించిన పిమ్మటమరల హోమునిస్టరుతో సంభాషించును. స్టేటుప్రిజనరుల విడుదల సమస్య తేలిన పిమ్మట తక్కిన 868 మంది రాజకీయ ఖైదీల విడుదలనిమిత్తము మహాత్ముడు ప్రయత్నించును.

శ్రీమతి వేదబాలాదేవిగారు మహాత్ముని సందర్శించుట

ఆసామునుండి యిచటికివచ్చిన శ్రీమతి వేదబాలాదేవిగారు 2 వ తేదీ శనివారమునాడు మహాత్ముని సందర్శించి దరిద్రనారాయణుల నిధికొరకు మహాత్మునకు 501 రూపాయలనిచ్చిరి.

డాక్టరు పట్టాభి సీతారామయ్యగారు నిన్న రాత్రి మదరాసు మెయిలుమీద మదరాసువెళ్లిరి.

పద్దారు వల్లభాయిపటేలుగారు బొంబాయి వెళ్లిరి.

పండిత జవహర్‌లాలుగారు మున్నగువారు నేడిటనుండి బయలుదేరెదరు.

సామ్యవాద నాయకుల రాక

సామ్యవాద నాయకులగు డాక్టరు అహమదు, జయప్రకాశ నారాయణగార్లు డక్కానుండి నిన్న నిచటికివచ్చిరి. సుభాషబోసుగారును జవహర్‌లాలుగారును వారితో అరగంటసేపు సంభాషించిరి (అ. ప్రె.)

సేఠ్ జమనాలాలుగారి రాక

శంకరలాలు బాంకరుగారు వార్ధావెళ్లుట

వార్ధా, ఏప్రిలు 5:—

సేఠు జమునాలాలు బజాజుగారును ఆయన ఆంతరంగిక కార్యదర్శియును, మధ్యరాష్ట్రముల మంత్రి దేశముఖుగారును కలకత్తానుండి నేడిచటికి వచ్చిరి. శంకరలాలు బాంకరుగారు ట్రెయినులో వార్ధామీదుగా బొంబాయి వెళ్లిరి (యు. ప్రె.)

నేటి కార్యక్రమము

ఉదయమున మూడుగంటలసేపు సభ జరుగుట

కలకత్తా, ఏప్రిలు 6:—

నేడు ఉదయమున 8½ మొదలు 11½ గంటల వరకును కార్యసంఘసభ జరిగెడి. బీహారులో స్థిరపడిన బెంగాలీ వాకిళ్ల సమస్యను సురేంద్రప్రసాదుగారు పరిష్కరింపవలెనని సభవారు తీర్మానించిరి.

నేడు మధ్యాహ్నము 3½ గంటలకు మరల సభ జరుగును. నేడు సాయంకాలముతో సభ ముగియును. (అ. ప్రె.)

ఉత్కళమున ఆక్టింగుగవర్నరు పదవి

గాంధిమహాత్ముని అభిప్రాయము

వర్కింగుకమిటీ తీర్మానమునకు ఆంగ్లహైందవ పత్రికల సమ్మతి

(మా ప్రత్యేకవిలేఖరి)

న్యూఢిల్లీ, ఏప్రియలు 6:—

కలకత్తా స్టేట్సుమను పత్రిక

"ఉత్కళ గవర్నరు హబ్బగారి సెలవు మరియొక నెలరోజులకు గాని ప్రారంభముకాదు. ఉత్కళమున ప్రభుత్వోద్యోగిగా నున్న డయినుగారిని ఆక్టింగు గవర్నరుగా నియమించుట అనుచితమని ఉత్కళమంత్రులును, భారతకాంగ్రెసు కార్యసంఘమువారును గాంధిగారునుగూడ స్పష్టపరచిరి. దొరతనమువారీ విషయమున బాగుగా నాలోచించియుండలేదని అనకుండుటకు వీలులేకుండనున్నది. ఇపుడు దొరతనమువా రేమిచేయవలెను. ఈ పదవికి మరొకరిని నియమించనచో యీఉద్యోగిని అవమానించినట్లగును. అటులచేయనిచో మంత్రులు రాజీనామా నిచ్చెదరు. మంత్రులు రాజీనామానిచ్చుట కవకాశమును కలిగింపగూడదు. ఇటుపైని ఒకరాష్ట్రములో ఆక్టింగుగవర్నరు పదవులకు ప్రధాన న్యాయమూర్తిపదవిలోని వారినితప్ప ఆరాష్ట్రములోని యితర ఉద్యోగుల నెవ్వరిని నియమింపకుండుటకు దొరతనమువారు వాగ్దానము చేసినచో కాంగ్రెసువా రందులకంగీకరించెదరనియే మేము నమ్మెదము. ఈసారికి మాత్రము డయనుగారే ఆక్టింగుగవర్నరుగా నుండదరును. అని మదరాసు మెయిలు పత్రిక ప్రధాన వ్యాసమును వ్రాసెను.

మదరాసు హిందూ పత్రిక

ఒక రాష్ట్రములో హైకోర్టుప్రధాన న్యాయమూర్తిని ఆక్టింగుగవర్నరుగా నియమింపదగునని భారత కాంగ్రెసు కార్యసంఘమువారు సూచించిరి. ఇపుడు ఇండియాలో కొన్ని రాష్ట్రములలో హైకోర్టు లున్నవి మరికొన్నిటిలో లేవు. కావున లెజిస్లేటివు కౌన్సిలును అసెంబ్లీయును గూడ నున్నచో కౌన్సిలుకు ఎన్నుకొనబడిన అధ్యక్షుని కౌన్సిలు లేకుండ అసెంబ్లీ మాత్రమే యున్నచో అసెంబ్లీకి ఎన్నుకొనబడిన అధ్యక్షుని ఆక్టింగు గవర్నరుగా నియమింపదగును. ఇటుపైనను ఆక్టింగు గవర్నరులను నియమించుటను గూర్చి ఒక సిద్ధాంత మిపుడు జరుగవలెను" అని హిందూ పత్రిక ప్రధానవ్యాసమును వ్రాసినది.

మదరాసుమెయిలు పత్రిక

ఉత్కళరాష్ట్రమున ప్రభుత్వోద్యోగిగా నున్న డయినుగారిని ఆక్టింగుగవర్నరుగా నియమించుట అనుచితమని ఉత్కళమంత్రులును, భారతకాంగ్రెసు కార్యసంఘమువారును గాంధిగారునుగూడ స్పష్టపరచిరి. దొరతనమువా రీ విషయమున బాగుగా నాలోచించియుండలేదని అనకుండుటకు వీలులేకుండనున్నది. ఇపుడు దొరతనమువా రేమిచేయవలెను. ఈ పదవికి మరొకరిని నియమించనచో యీఉద్యోగిని అవమానించినట్లగును. అటులచేయనిచో మంత్రులు రాజీనామా నిచ్చెదరు. మంత్రులు రాజీనామానిచ్చుట కవకాశమును కలిగింపగూడదు. ఇటుపైని ఒకరాష్ట్రములో ఆక్టింగుగవర్నరు పదవులకు ప్రధాన న్యాయమూర్తిపదవిలోని వారినితప్ప ఆరాష్ట్రములోని యితర ఉద్యోగుల నెవ్వరిని నియమింపకుండుటకు దొరతనమువారు వాగ్దానము చేసినచో కాంగ్రెసువా రందులకంగీకరించెదరనియే మేము నమ్మెదము. ఈసారికి మాత్రము డయనుగారే ఆక్టింగుగవర్నరుగా నుండదరును. అని మదరాసు మెయిలు పత్రిక ప్రధాన వ్యాసమును వ్రాసెను.

మదరాసు హిందూ పత్రిక

ఒక రాష్ట్రములో హైకోర్టుప్రధాన న్యాయమూర్తిని ఆక్టింగుగవర్నరుగా నియమింపదగునని భారత కాంగ్రెసు కార్యసంఘమువారు సూచించిరి. ఇపుడు ఇండియాలో కొన్ని రాష్ట్రములలో హైకోర్టు లున్నవి మరికొన్నిటిలో లేవు. కావున లెజిస్లేటివు కౌన్సిలును అసెంబ్లీయును గూడ నున్నచో కౌన్సిలుకు ఎన్నుకొనబడిన అధ్యక్షుని కౌన్సిలు లేకుండ అసెంబ్లీ మాత్రమే యున్నచో అసెంబ్లీకి ఎన్నుకొనబడిన అధ్యక్షుని ఆక్టింగు గవర్నరుగా నియమింపదగును. ఇటుపైనను ఆక్టింగు గవర్నరులను నియమించుటను గూర్చి ఒక సిద్ధాంత మిపుడు జరుగవలెను" అని హిందూ పత్రిక ప్రధానవ్యాసమును వ్రాసినది.

జాతీయ వార ప్రారంభదినము

గాంధిమహాత్ముడు మౌనముతో ఉపవాస మొనరించుట

ఇరువది యేళ్లనుండి మహాత్ముడిటుల చేయుచుండుట

కలకత్తా, ఏప్రియలు 6:—

నేడు జాతీయవార ప్రారంభదినమగుటచే గాంధిమహాత్ముడు మౌనమును బూని ఉపవాస మొనరించెను. 6-4-1919 న గాంధి ఆశ్రమవాసులమగు మేము మొదటిసారి జాతీయవారమును ప్రారంభించిన నప్పటినుండియును జాతీయవార ప్రారంభదినమగు ఏప్రిలు 6వ తేదీని ఆత్మదినమగు 13వ తేదీని మౌనవ్రతమును పూని ఉపవాసమొనరించుపదతి యిరువదేళ్లనుండియు జరుగుచునేయున్నది. ఆప్రకారమే నేడు మహాత్ముడు మౌనవ్రతము పూని ఉపవాస మొనరించెను. 13-4-38వ తేదీనగూడ మౌనవ్రతమును బూని ఉపవాస మొనరించెను" అని మహాదేవదేశాయిగారు తెలిపిరి. (అ. ప్రె.)

మహాత్ముని రక్తపుపోటు తగ్గుట

డాక్టరు సునీలబోసుగారి ప్రకటన

కలకత్తా, ఏప్రిలు 6:—

నేడుదయమున డా॥ సునీలబోసుగారు మహాత్ముని పరీక్ష చేసిరి. రక్తపుపోటు కొద్దిగా తగ్గినదని తెలిపిరి. (యు. ప్రె. అ. ప్రె.)

అఖిలభారత రైతుసభాధ్యక్షత

ఆచార్య రంగాగారు అభ్యర్థిత్వమును వదలుకొనుట

సహజానందస్వామిగా రెన్నుకొనబడుట

ఏలూరు, ఏప్రిలు 6:—

అఖిలభారత రైతుసభాధ్యక్షతకు ఆచార్య గోగినేని రంగనాయకులుగారు అభ్యర్థిత్వమును వదలుకొనిరిగాన సహజానందస్వామిగా రెన్నుకొనబడిరి. కావున ఎవరును తమనోట్లను రాష్ట్రీయ రైతుసంఘ కార్యాలయమునకు పంపనవసరములేదు. అని సత్యనారాయణ మూర్తిగారు తెలియనంపిరి.

ఇంగ్లాండు ఇటలీ ఒడంబడిక

ఇటలీ ఒప్పుకొనిన షరతులు

బ్రిటిషువారి వాగ్దానము

మధ్యధరాసముద్రములో బ్రిటిషునౌకారహదారికి భంగములేదు

ఇటలీ జాతిసమితిలో చేరునా?

రోమ్, ఏప్రిలు 5:—

బ్రిటిషురాయబారియగు పెర్త్తు ప్రభువున్ను ఇటలీ విదేశాంగమంత్రియగు కియానోగారున్ను సాయంకాలం 6 గంటలకు సమావేశమై ఇంతవరకును సంప్రతించిన విషయములను మరొకమారు పునఃపర్యాలోకనము చేయుదురు.

మధ్యధరాసముద్రమునందు రెండుదేశాలకును యిదివరలోనున్న హక్కులు వ్యాపారలాభములు యథాప్రకారముగానే కాపాడబడును. స్పెయినుయొక్క హద్దు కు భంగము కలుగజాలదు. బెలెరిక్కు ద్వీపములకున్ను స్పెయినుయొక్క వలపరాజ్యములకున్ను భంగముకలుగజాలదు అని ఇటలీ అభయహస్త మొసంగుచున్నది.

మధ్యధరాసముద్రముండు అన్ని రాజ్యాల వారి నావలను పోవుటకు ఏవిధమైన అభ్యంతరములను ఉండరాదు. అన్ని రాజ్యాల వారికిని సూయజు కాల్వ సుండ సాధారణ శాంతిసమయములందును యుద్ధసమయములందును పోవుటకు హక్కు కలదని అంగీరించవలెను. ఆఫ్రికాలో అబిసీనియా రాజ్యమునకును ఈజిప్టులో ఆంగ్లేయులకు గల ప్రాంతమునకును, సూడాను, కెన్యాలకును సక్రమమైన పరిహద్దులను నిర్ణయించుటకు ఇటలీ అంగీకరించుచున్నది. ఇటలీ పరిహద్దులు మీదుగా దోపిళ్లు జరుగకుండ నివారింపబడవలెను. నైలు నదీ జలము అబిసీనియాలో నుండి దిగువ యీజిప్టులో నున్న బ్రిటిష్‌వారి ప్రాంతములోనికి సమృద్ధిగా ప్రవహించుటకు ఆటంకములను కలుగజేయము అని ఇటలీ ప్రభుత్వము వాగ్దానమిచేసెను.

ఎర్ర సముద్రములోను అరాబియా సముద్రములోను ఇటలీకి ఇంగ్లాండుకు గల ప్రాబల్య పరిమితి నిర్ధారణ చేయబడెను. ఒకరిని గూర్చి ఇంకొకరు ప్రతికూల ప్రచారములను పాలస్తీనా వగైరా దేశాలలో చేయకుండుటకు ఒడంబడిరి. పాలస్తీనా దేశ నూతన విభాగము జరుగునప్పుడు ఇటలీయొక్క వ్యవహార ప్రయోజనములకు భంగము కలుగకుండ కనిపెట్టబడును.

లిబియాలో నున్న ఇటలీ సైన్యములు కొన్ని తొలగింపబడవలెను. మధ్యధరాసముద్రతీరమందు ఇటలీ ఇకముందు క్రొత్త కోటలను దుర్గములను నిర్మింపరాదు.

ఈ ఒడంబడికమీద ఈస్టరు సెలవులలో సంతకములు చేయబడును. అటుపిమ్మట జాతిసమితిని బ్రిటిష్‌వారు ఒప్పించి అబిసీనియా దేశము ఇటలీ వారిదేయని జాతిసమితి తీర్మానించునట్లు చేయవలెను. ఆ ప్రయత్నము చేయుటకు బ్రిటిష్‌వారు అంగీకరించిరి.

(రాయిటరు)

లాహోరు విద్యార్థుల సమ్మె

ఆంగ్లో వేదిక్ కళాశాలముందు పికెటింగు

లాహోరు, ఏప్రియల్ 5:—

దయానంద ఆయుర్వేద కళాశాలముందు పికెటింగును నేటి ఉదయము మానివేసి, సమ్మెవిద్యార్థులు దయానంద ఆంగ్లోవేదిక్ కళాశాలముందు ప్రారంభించిరి. ఈ కళాశాలలో పరీక్షలు జరుగుచుండెను. పికెటింగు ప్రారంభముకాకముందు కొందరు విద్యార్థులు లోనికి వెళ్లియుండిరి. పికెటింగు ప్రారంభమైనతర్వాత ఎవరిని లోనికి వెళ్లనీయలేదు. కళాశాల ఉపాధ్యాయులు గూడ కళాశాలకు వెలుపలనే ఉండవలసివచ్చెను. (అ. ప్రె.)

వివరములు

సమ్మెవిద్యార్థులు ఉదయము 8-30 గంటల నుండి మధ్యాహ్నము 1 గంటవరకు పికెటింగు సాగించిరి. 300 మంది విద్యార్థులలో 50 మంది మాత్రమే పరీక్షకు కూర్చుండగల్గిరి. 1 గంట తర్వాత సమ్మెవిద్యార్థులు సమారు నూరు మంది చేనేజింగుకమిటీ ఆఫీసుకు వెళ్లి కేకలు వేసిరి తదనంతరము ఆయుర్వేదకళాశాలవద్దకు వచ్చి మరల పికెటింగు ప్రారంభించిరి. పికెటింగు సాయంకాలము 6 గంటలవరకు సాగుచుండెనన్నది. మంగళకు వచ్చిన గోనులను గూడ లోనికి వెళ్లనీయలేదు. కళాశాల అధికారులు పరీక్షలను వాయిదావేయవలెనని కోరుచున్నారు.

(యు. ప్రె)

ఫ్రెంచి ఆయుధనిర్మాణము: అధిక ప్రభుత్వాదాయము

సాలుకు 610 లక్షలపౌనుల అధికాదాయము కావలెను

ఫ్రెంచిప్రధాని ప్రసంగము

ప్యారిసు, ఏప్రిలు 5:—

ఫ్రాన్సులో ఆయుధ నిర్మాణాభివృద్ధికై ఫ్రెంచిప్రభుత్వమునకు ఇప్పుడున్న రాబడిచాలదు. ఇంతకన్నను అధికముగా సాలీనా 610 లక్షల పౌనులు ఆదాయముకావలెను. అందుకొరకై క్రొత్తపన్నులను విధించుటవగైరా క్రొత్తయేర్పాట్లను సూచించెడి చిత్తుచట్టము తయారుచేయబడి ఫ్రెంచి పార్లమెంటుయొక్క దిగువ సభయగు ఛేంబరులో ఫ్రెంచిప్రధానియగు బ్లంగారిచే ప్రతిపాదింపబడును. ఈ ఆర్థికచట్టమును ప్రతిపాదించుచు బ్లంగారు రెండుగంటలు ఉపన్యసించి ఇట్లు చెప్పిరి:—

మనము భరింపవలసిన ఖర్చులను మనము యే విధముగా చెల్లింపగలమని అహోరాత్రములు మనము నిద్రలేకుండ తపించుచుండుటకు వీలు లేదు. మనము అంగడివానివలె వ్యాపారలాభములు లేవని విరహవేదన చెందుచుండుటకు వీలు లేదు. ఆయుధనిర్మాణమునకు ఇప్పుడున్న ప్రభుత్వాదాయము చాలదు. ఇంతకంటెను అధికముగా సాలీనా 610 లక్షల పౌనులు కావలెను.

ఫ్రెంచిప్రభుత్వము ఏరోజున దివాలాతీయునో అని ఐరపు కెద్దసాహుకారు లనేవులు తమ ద్రవ్యమును ఇండ్లలోనే దాచియుంచుకొనిరి. లేదా, విదేశాలబ్యాంకులలో దాచియుంచుకొనిరి. ఈవిధముగా భయకంపితప్రజాద్రవ్యము 50 కోట్ల పౌనులవరకు కలదు. విదేశాలలో ఫ్రెంచిప్రభుత్వము అప్పుచేయజాలదు. విదేశాలలో మనము చేసిన ఋణపత్రములను తిరిగి వ్రాయుటకు వీలులేదు. మనము యుద్ధముకాకుండ విశ్వప్రయత్నములను చేయవలెను. మనము బతికి బాగుండాలి. ఇతరులకు చెల్లించవలసిన బాకీలను తీర్చవలెను. మనము వర్తిల్లవలెను. కనుక మామూలుగా లభించుచున్న ప్రభుత్వాదాయము చాలదు. మనము అప్పుచేయవలెను. ఇతరవిధములుగాకూడ మనము ద్రవ్యమును చేకూర్చవలెను.

ఈఆర్థిక చట్టమునుగురించి తీవ్రమైన చర్చ ఛేంబరుసభలో జరిగెను. రేపు సాయంకాలం 8 గంటలకు సభలో వోట్లు గయికొనబడును.

ఎగువసభలో ఆర్థికచట్టము ఆమోదింపబడదు

ప్యారిసు, ఏప్రిలు 5:

ఈచట్టము ఎగువసభయగు సెనెటుసభయందు గురువారమునాడుగాని శుక్రవారంనాడుగాని ప్రతిపాదింపబడును. సెనెటుసభలో యీచట్టము ఆమోదించువారు తక్కువగానున్నారు. చట్టము ఆమోదింపబడనియెడల బ్లంగారు తమ ప్రధాన మంత్రిపదవికి రాజీనామా నీయగలరు కనుక ప్రస్తుత ఫ్రెంచిమంత్రివర్గము తొలగిపోగలదు. పొట్యులరుఫ్రంటు (ప్రజాపక్షపు) పార్టివారి సంకల్పములకంటె యీచట్టము దారుణముగానున్నదని మితవాదులు ఆక్షేపించుచున్నారు.

(రూటరు)

బీహారులో మద్యపాన నిర్మూలన సన్నాహము

పటేలు, రాజేంద్రప్రసాద్‌గార్ల రాక

పాట్నా, ఏప్రెలు 6:—

పద్దాసువల్లభాయిపటేలు, బాబూరాజేంద్రప్రసాదుగార్లు కలకత్తా నుండి నేడు ఉదయమున నిచటికి వచ్చిరి. కరుణాజిల్లాలో యీ నెల మొదటి తేదీనుండి మద్యపాన నిర్మూలనము ప్రారంభింపబడినది. మద్యపాన నిర్మూలనచట్టము మింగను ఆమోదింపబడక పోయినను దీనిని ప్రారంభించిరి. పటేలు, రాజేంద్రప్రసాదు, పటేలుగారి కుమార్తె మణిబెన్ కన్యన్, ఎక్సయిజు మంత్రి జగలలు చౌదరి పార్లమెంటరి సెక్రటరీ పశుపులుహకు మధురప్రసాదుగార్లు యీసందర్భమున చప్రాకు వెళ్లిరి. (అ. ప్రె)

అహమదాబాదు మార్కెటుతగాదా

తాళము బద్దలు కొట్టిరి

అహమదాబాదు, ఏప్రిలు 6:—

దళాలో కంటెనీకి చెందినవారు కొందరు షేర్ మార్కెటుస్టాళ్లకు వేసిన తాళము బద్దలు కొట్టి అడుకున్నారు. కాని, వ్యాపారము చేయుటలేదు. సెలవుదినముగా పరిగణించిరి.

(అ. ప్రె)

పాశ్చాత్య దేశములందు భారతకళకు అనుకూలప్రచారము సాగింపవలెననియు, యూరపులో ప్రదేశీయ భారత కళా విశేషములను ప్రదర్శించుమండపాలె ననియు ఖాన్ బహదూరు రామ్నాథ్ చగ్‌టాయిగారు (లాహోరు) ఆసోసియేటెడ్ ప్రెసు విలేఖరితోడి సంభాషణసందర్భమున నడిపిరి.

స్పెయిను ప్రభుత్వపక్ష బలాతిశయము

ఆయుధముల ఫ్యాక్టరీ లన్నింటిలో స్త్రీలే పనిచేయుదురు

మాడ్రిడు, ఏప్రిలు 5:—

విద్రోహులను ఎదిరించి వారిని తరుమగొట్టుటకై ప్రభుత్వపక్షమువారు ప్రబల ప్రయత్నములు చేయుచున్నారు. 20 లక్షల మంది కార్మికులు పటాలములో చేరుటకు సిద్ధమైయున్నారు. వారు 1924-1928 సం॥ లో సైనిక శిక్షణమును పొందవలసియున్నారు.

ఆయుధములు తయారు చేయుటకు ఫ్యాక్టరీ లన్నింటిలోనూ మొగవాండ్రకు బదులుగా స్త్రీలే నియమింపబడుదురు. వీరుగాక క్షీణరోగులకు మంది వాలంటీర్లను పటాలములో చేర్చించుచున్నారు.

అండాలూసియాయందు ప్రభుత్వసేనల సైనిక బలము ఎక్కువగానున్నది. హుజాడీలా, సీరా, హిగ్వెరా, కలాట్రావా అనుప్రాంతములలో ప్రభుత్వసేనలు జయప్రదముగా పోరాడుచున్నవి. శత్రువులు ఆయుధసామగ్రిని చాలవరకు వదలివేసి కొనెను. (రూటరు)

కర్నాట రాష్ట్రము

బొంబాయి అసెంబ్లీ తీర్మానించుట

బొంబాయి, ఏప్రియల్ 5:—

బొంబాయి అసెంబ్లీ యందు నేడు విశ్వనాథ జాషుగారి కర్నాట రాష్ట్ర తీర్మానము రెండు రోజుల చర్చానంతరము అంగీకరించబడెను. వీలయినంత త్వరలో కన్నడభాష ఉపయోగింపబడు భాగము లన్నింటిని ఒక స్వతంత్ర రాష్ట్రముగ నేర్పాటు చేయవలెనని యీ సభవారి అభిప్రాయము, బ్రిటిషు ప్రభుత్వమువారికి తెలుపవలసినదిగా ప్రభుత్వమువారికి శిఫారసు చేయడమయినది, అని తీర్మానమున గలదు.

ఎస్. టి. కంబ్లిగారు, క్రొత్త శాసనసభయందు ప్రథమసారి నేడు తీర్మానము బలపరచుచు ఉపన్యసించుటకు లేవగ దీర్ఘ హర్షధ్వని కల్గెను. ప్రత్యేక కర్నాటక రాష్ట్ర మేర్పడినగాని రాజకీయముగ తమకుగల యిబ్బందులుతొలగవని కర్నాటకులు భావించుచున్నారు. సంయుక్త భారత సమాఖ్య ప్రభుత్వబలము, అందుచేరిన రాష్ట్రముల పత్తుంపై నాధారపడియుండును. భాషైక్యతాబలము గల్గియున్న రాష్ట్రము చిన్నదైనను శోభతలేదు. ప్రత్యేకింపబడిన కన్నడ రాష్ట్రము బొంబాయితో సఖ్యతగ నుండునని యు, ప్రత్యేకింపబడినచో కర్నాటకులు అభివృద్ధి చెందుదురనియు తలంచుచున్నానని కంబ్లిగారనిరి.

లోహసంపద, ప్రకృతి సంపదగల కర్నాటకం భారతదేశమున ఆదర్శవంతమగు రాష్ట్రముగ నుండగలదని జోషిగారనిరి. కర్నాటకులు సమర్థులని రుజువు చేయుటకు ఒక అవకాశ మివ్వవలెనిరి.

వరలగారు, ప్రత్యేక కర్నాటక రాష్ట్రము లింగాయతు బ్రాహ్మణ రాష్ట్రమయి, అల్పసంఖ్యావర్గములు అణచివేయబడు ననిరి. కాంగ్రెసు భాషాప్రయుక్త రాష్ట్ర, విభజన సిద్ధాంతము నంగీకరించెను. ఇంతకన్న ముఖ్యమగు విషయము లుండుటచే యింకకాలము యీవిషయమున శ్రద్ధవహింపలేదు ఇంతకు కర్నాటక మండలములవలన బొంబాయి రాష్ట్రమునకు ఏమి లాభము. వాటివలన 40 లక్షలరాబడి 25 లక్షల ఖర్చుగలదు. ప్రత్యేకరాష్ట్ర మేర్పడనున్నపుడు పదిపండ్రెండు లక్షలు నష్టమునవది లెక్కచేయరాదు.

జాగుగారి ప్రత్యుత్తరము

తీర్మాన ప్రతిపాదకులు జాషుగారు చర్చకు ప్రత్యుత్తర మొసంగుచు నూతన రాష్ట్రమునందు జాతీయ భావ మేప్రబలునుగాని, ఒంటరిభావ ముండదనిరి. కాంగ్రెసు విభిన్న రాష్ట్రములను భాషలనుబట్టి విభజించిన విమ్శలకు జాతీయోద్యమము పటుతర మయ్యెను. రాష్ట్రములందు ప్రచారము చేశభాషలలో జరిగెను. అని చెప్పిరి

తీర్మాన మంగీకరించబడెను.

స్థానికసంస్థల వోటింగు

జిల్లాబోర్డులు స్థానిక సంస్థలయందు వయోజన వోటింగు హక్కుండవలెనను అధికారేతర తీర్మానము నేడు బొంబాయి అసెంబ్లీలో చర్చింపబడెను. అన్ని పార్టీలవారు యీ పద్ధతిని ఏకగ్రీవముగ కోరుచున్నట్లు చర్చలో తెలసెనుగాని వెంటనే అమలు జరుపుటకుగల యిబ్బందులను కాంగ్రెసు పార్టీవారు సూచించిరి. తీర్మానోద్దేశముతో ప్రభుత్వమువారు పూర్తిగా ఏకీభవించుచున్నారు గాని అనుకూల జరుపుటలో కొన్ని చిక్కులు గలవని స్థానికశాఖ మంత్రిగారు చెలిపిరి. చర్చ ముగియలేదు. (అ. ప్రె.)

3 కోట్ల విషవాయు కవచములు

ఇంగ్లాండులో ఆబాలగోపాలమునకు సప్లయి చేయబడును

పశువులకు ఆహారపదార్థములకు కూడ కవచములు తయారుచేయబడును

రగ్బీ, ఏప్రిల్ 5:—

శత్రువిమానములు ఇంగ్లండుమీదకు దండెత్తివచ్చి విషవాయువులు గలబాంబులను ప్రయోగించిన సందర్భములో ఇంగ్లండులోని ప్రజలకందరకును ప్రతిపురుషునకును ప్రతిస్త్రీకిని ప్రతి శిశువుకును విషవాయుకవచమును ప్రభుత్వమువారు వెంటనే 8 గంటల లోపులో సప్లయి చేయుటకు తగిన ప్లానులు ఏర్పాట్లుపూర్తి చేశారి. ఇంగ్లాండులోని ఆయా ప్రాంతములలో లట్టి సప్లయిలుచేసెడి ఉద్యోగస్థులను ఏర్పాటుచేసిరి. ఆయాప్రాంతములకు గతిరాత్రి 2 వేల మంది ఉద్యోగులు పంపబడిరి. వారు యింటింటికి వెళ్లి యింటిలో నున్నవారందరియొక్క కొలతలను తీసికొన్ని ఏసైజు వ్వాపత్రాణములు ఎన్నెన్ని కావలెనో లెక్కలు తయారుచేయుదురు. ప్రస్తుతము ప్రభుత్వమువారివద్ద అట్టి విషవాయు కవచములు 3 కోట్లు తయారుగా నున్నవి. చంటిబిడ్డలకు కూడ తగిన పరిమాణములో కొన్ని వ్వాపత్రాణములు కలవు. ఇవిగాక వారమున కొక్కింటికి 5 లక్షల కవచములచొప్పున తయారుచేయబడును. ఈవిధముగా విషవాయుయుద్ధార్థమైన బందోబస్తులలో ఇంగ్లాండుతో పాటిగా ఏదేశమును లేదు. పశువులను ఆహారద్రవ్యములనుకూడ విషవాయుదోషమునుండి కాపాడుటకై తగిన సాధనోపాయములగూర్చి ఆలోచించుచున్నారు. విమానములపైనుండి బాంబులను వేసినయెడల ప్రజలు దాగుండుటకై లండనునగరములోనున్న నేలసొరంగపు రైలుమార్గములను ఉపయోగించవచ్చుననువిషయమై అధికారులాలోచించుచున్నారు. (రూటరు)

ఫ్రెంచి రాయబారుల సమావేశము

జర్మనీ ఇంకేమిచేయునోయని ఫ్రెంచిప్రభుత్వభయము

ప్యారిసు, ఏప్రిలు 5:—

రష్యాలోను, పోలండులోను, జర్మనీలోను, జెకోస్లోవేకియాలోను, రుమేనియాలోనున్నట్టి కంటి ఫ్రెంచి రాయబారు లందరును ప్యారిసు నగరమునకు రప్పింపబడిరి. ఫ్రెంచి విదేశాంగ మంత్రి ఆ రాయబారులతో సంప్రతించెను. ప్రస్తుతము ఐరోపాఖండమందు ఏర్పడిన పరిస్థితులనుగూర్చియు ఐరోపాఖండ తూర్పుప్రాంతములందు ఫ్రెంచివారి పలుకుబడి ప్రాబల్యము కట్టుదిట్టముచేయుట ఎట్లనువిషయమును మట్లాడిరి. ఎందుకల్లనగా, జర్మనీ మరొకక్రొత్త ప్రాంతమునుదాటకు దండెత్తితగలదు. (రూటరు)

ఆంగ్ల కార్మికులు ఆయుధ నిర్మాణము

ప్రభుత్వమునకు తోడ్పడుటకై కార్మికసంఘ వాగ్దానము

లండను, ఏప్రిలు 5:—

ఇంజనీరింగుసంఘములకు సంబంధించిన యజమానులతోను ఆంగ్లకార్మికసంఘనాయకులతోను ఇన్‌స్కిప్పు మరికొన్ని సంభాషణలు జరిపిరి. కార్మికసంఘమువారును ఆయుధనిర్మాణమునకై ప్రభుత్వమువారికి తోడ్పడెదమని చెప్పిరి.

(రూటరు)

వార్తాపత్రికారచనకు డిప్లమాలు

లక్నో విశ్వవిద్యాలయము నిష్ప్రయోజనమని నిర్ణయించుట

లక్నో, ఏప్రియలు 2:—

విద్యార్థికులలోని నిరుద్యోగసమస్యను తొలగించుటకు విశ్వవిద్యాలయముల వారు జర్నలిజము లోగూడ డిప్లమాల నియ్యవలెనని సర్ తేజ బహదరు సప్రూగారి అధ్యక్షతక్రింద నేర్పడిన సంఘమువారు సూచించిరి. లక్నోవిశ్వవిద్యాలయమువారు దీనినిగూర్చి చాలమంది పత్రికాధిపతులకును ప్రముఖులకును వ్రాసిరి. చాలమంది ప్రత్యుత్తరములను పంపిరి. జర్నలిజములో డిప్లమాను బడయుటకు చాలకాలము అనేక విషయములను చదువవలెను. డిప్లమాబడసినవారికి తగిన ఉద్యోగములు లభింపజాలవు- అని చాలమంది వ్రాసినందున లక్నోవిశ్వవిద్యాలయమువారు యీ ప్రయత్నమును వదలుకొనిరి. మదరాసు, కలకత్తా విశ్వవిద్యాలయములవారు ప్రస్తుతి మీప్రయత్నమును వదలుకొన్నట్లును దెలియుచున్నది.

(అ. ప్రె)

సింధులో ముస్లింలీగు శాఖల నేర్పరుచుట

సింధురాష్ట్ర ముస్లింలీగు అధ్యక్షుని రాక

ఢిల్లి, ఏప్రియలు 6:—

సింధురాష్ట్ర ముస్లింలీగు అధ్యక్షుడు షేకు అబ్దులు మజీదు ఎం. ఎల్. ఏ. గారు ఢిల్లికివచ్చిరి. సింధులోని మహమ్మదీయుల స్థితిగతులను జిన్నాగారి కెరిగించిరి. మజీదు, జిన్నా మౌలానా షౌకతాలీ, సర్ అబ్దుల్లా హరూనుగార్లు కలసి సంభాషించిరి. సింధులో అన్నిజిల్లాలలోను ముస్లింలీగు సంఘముల నేర్పరచుటనగూర్చి వీరాలోచించిరని తెలిసినది. (అ. ప్రె)

సం॥ రాష్ట్రశాసనసభ

అధికారేతరచట్టములు

లక్నో, ఏప్రిలు 5:—

అసెంబ్లీయందు నేడు నాలగు అధికారేతర చట్టములు మొదటిసారి ప్రవేశపెట్టబడి ప్రజాభిప్రాయార్థము ప్రకటించబడినవి. లక్నో విశ్వవిద్యాలయ చట్టము సవరించుటకు చంద్రభాను గుప్తగారు ప్రతిపాదించిరి. ఇటీవలనే పదరు విశ్వవిద్యాలయమునకు ఉపాధ్యక్షుడుగ యెన్నుకొనబడిన హబిబుల్లాగారు చట్టముయొక్క ప్రథమప్రతిపాదనకే ప్రతికూలముగ మాట్లాడిరి, అది సబబుకాదనియు, సాధారణముగ మొదటిసారి యెవ్వరూ అడ్డుచెప్పరాదనియు వి. ఎన్. తివారీగారు సూచించిరి. ముస్లిము లీగుపార్టీనాయకుడగు నవాబు ఇస్మేలు ఖానుగారు హబిబుల్లాగారి పారితకపునగాక స్వంతాభిప్రాయము దెలిపిరి. తా మేకీభవించుటలేదని దెలిపిరి. విద్యామంత్రి ప్రతిపాదన నంగీకరించుచు, విశ్వవిద్యాలయవిద్యావిధానమును విచారించుటకు ప్రభుత్వమువా రొకసంఘమును నియమించుచున్నారని దెలిపిరి.

అటపిమ్మట విద్యాలయ సవరణచట్టమును లాలా బహదూరుశాస్త్రిగారును, దేవాదాయ ధర్మాదాయముల నిర్వహణచట్టమును సర్ జె. పి. శ్రీవత్సగారును ప్రవేశపెట్టిరి. ప్రభుత్వమువారే యీవిషయమున చర్యకై కొనునున్నారని విద్యామంత్రి సంపూర్ణానందగారు దెలిపిరి.

దుకాణములందలి పనివారికి మేలు చేయు చట్టము, వ్యవసాయ ఫలసాయముల చట్టము, కార్మికసంఘములచట్టము కూడప్రవేశపెట్టబడినవి.

(అ. ప్రె.)

సాంఘిక వైషమ్యములు

అసెంబ్లీలో ప్రశ్నించుట ఉచితమా?

లాహోరు, ఏప్రిల్ 5:—

సాంఘిక ద్వేషమును ప్రకటించు ప్రశ్నలకు ప్రభుత్వమువారు శాసనసభలో ప్రత్యుత్తరమివ్వరాదని ప్రకటన యిటీవల అసెంబ్లీలో దెలుపబడిన దాని ననుసరించి నేడు చిన్న వాగ్వివాదము జరిగెను.

అధికసంఖ్యాకవర్గము అధికారమునందున్న రాష్ట్రములందు అల్పసంఖ్యాకవర్గములు కోరిన సమాచారము తెలుపకుండినచో క్షోభబలవంతముగ నోరు మూయుచున్నట్లే యెంచబడునని డా॥ గోకులచందు నారంగారనిరి.

ప్రధాని అందు కంగీకరింపక సభ్యులు స్టార్డుక్ బదులు అనుస్టార్డు ప్రశ్న లడిగినచో సమాచారము తెలుపఁడ గలవనిరి. అందువలన ఉపప్రశ్నల కవకాశముండదనిబర్కతాలీగారు, నారంగగారు దెల్పిరి. ప్రధాని ప్రశ్నల ఉద్దేశము సమాచారము తెలుసుకొనుట గాక, "బాణసంచా" ఉద్రేకమగపరచుటగ నున్నదనిరి. అంతట సభలో పలువురు అసమ్మతి దెల్పుచు గోలచేసిరి. అధ్యక్షుడు ప్రశ్నల సంతతితో నిలుపుచేసెను.

ఋణస్థుల రక్షణచట్టము

ఋణస్థులకు సంరక్షణ యొసంగుటకు 1938 చట్టమును బలపరచుటకై సవరణబిల్లును ఆర్థిక మంత్రి మనోహరిలాలుగారు అసెంబ్లీలో ప్రతిపాదించిరి.

క్రొత్తచట్టమునందు ఒకే క్లాజు చేర్చబడినదనియు అదైనను యిటీవల ఒకకోర్టుతీర్పు ననుసరించి చేయవలసి వచ్చినదనియు మంత్రిగారు దెలిపిరి. ప్రస్తుత న్యాయశాస్త్రప్రకారము జప్తుచేయుటకు వీలులేని భూములున్నచో ఆస్తులపై రిసీవరుని నియమింపరాదని క్రొత్తక్లాజు నిర్ణయించుచున్నది. ఈ చట్టము గడచిన కేసులకు సకాలమునకు వర్తింపదనియు, యిదివరకు నియమింపబడిన రిసీవరుల కాలముముగియుటకై ఆరువెలలు గడువొసంగబడునని మంత్రిగారు దెలిపిరి. చట్టము సెలక్టుకమిటీ విచారణకు పంపబడెను.

సభా కార్యక్రమమునకు సంబంధించిన నిబంధనలపరణపై చర్చ జరిగెను. ప్రతికూలపక్షమువారు నాలుగుసారులు ఓట్లు లెక్కింపగోరి, నాలుగుసారులును ఓడిపోయిరి. (అ. ప్రె.)

హైదరాబాదు (దక్కన్) లోని జిల్లాలోను, పందులలోను, మారుమూలలందు గూడ విద్యుచ్ఛక్తిదీపములను అమర్చుటకు గాను మునిసిపాలిటీవారు రు 1½ లక్ష మంజూరు చేసిరి. విద్యుచ్ఛక్తి పనుపాయములకు బడ్జెటులో రు 50 వేలు ప్రత్యేకించిరి. వచ్చే సంవత్సరమునుండి (1939) ఈ మొత్తము రెట్టింపు చేయుదురు.

స్పెయిను ప్రభుత్వ దీనాలాపము

టార్టోసావిద్రోహుల వశమయ్యెను

స్పెయిను ప్రభుత్వపు మంత్రివర్గము

సారగోసా, ఏప్రిల్ 5:—

ఫ్రాంకోసేనానియొక్క పటాలములు టార్టోసా వైపునకు పోవుచున్నవి. మోరెల్లానుండి జనరలు ఆరండాసుగారి నాయకత్వమున నడచుచున్నవి. కాని ఇంకను మధ్యధరాసముద్రతీరమునకు విద్రోహసేనలు చేరలేదు. లెరిడాగా ఈశాన్యమందున్న విద్రోహసేనలు విస్తరించి ముందుకు నడచుచున్నవి. 9.8-39 తేదీనుండియు గడచిన 8 వారాలలోను ప్రభుత్వసేనలతాలూకుసైనికులు 18312 మంది బైదీలుగా పట్టుకొబడిరి. 7,514 మంది పాతిపెట్టబడిరి.

జిబ్రాల్టరు, ఏప్రిలు 5:—

టార్టోసాను విద్రోహులు పట్టుకొనిరి.- అని సెవిల్లీ బ్రాడ్‌కాస్టు స్టేషనునుండి డెల్లానోగారు ప్రకటించిరి.

స్పెయినులో క్రొత్త మంత్రివర్గము

బార్సిలోనా, ఏప్రిలు 5:—

స్పెయిను ప్రభుత్వ మంత్రివర్గము మారినది. తిరిగి క్రొత్త మంత్రివర్గము ఏర్పడెను. ప్రధాన మంత్రిగా నుండిన నెగ్రినుగారు యుద్ధమంత్రిపదవిని ఇండెలిసియో ప్రీటోగారిస్థానమ స్వీకరించిరి

స్పెయిను ప్రభుత్వపు మొఱ

లండను, ఏప్రిలు 5:—

స్పెయిను ప్రభుత్వపు రాయబారి స్పెయిను ప్రభుత్వ విజ్ఞాపనను లండనులో బ్రిటిష్ విదేశాంగ కార్యాలయములో అందిచ్చెను.

విద్రోహులను ఓడించుటకు స్పెయిను ప్రభుత్వము ఇతరదేశాలనుండి ఆయుధములను కొనుటకు హక్కును అవకాశమును ఒసంగవలెను. ఫ్రాన్సు, ఇంగ్లాండు ప్రభుత్వములే యీ తాటస్థ్య విధానమును ఏర్పాటుచేసినవి. విద్రోహులను జర్మనీ, ఇటలీదేశములు నిస్సిగ్గుబడి బాహాటంగా సహాయము చేయుచున్నవి. సహాయము చేయునట్లుగా పబ్లికుగా ఒప్పుకొనుచున్నవి. తాటస్థ్యవిధానమును నిర్లక్ష్యముగా ఉల్లంఘించుచు విద్రోహులకు చేయూత నిచ్చుచున్నవి. ఈవిధముగా విద్రోహులకు చేయూత నొసంగుటకే తాటస్థ్యవిధానము అనుకూలించుచున్నది. ఇదంతయును అధర్మము, అక్రమము కాదా? ఫ్రాన్సు, ఇంగ్లాండు దేశాలకు అంతరాత్మ అనేది లేదా? జర్మనీ ఇటలీలు అతీతిగా విద్రోహులకు సహాయము చేయుటలేదని, వ్యవహార బాధ్యతకలవాడవడైనా అనగలడా? ఇటలీ, జర్మనీలు విద్రోహులకు పంపిన ఆయుధసామగ్రి ప్రభుత్వపు వల్లనే అరగాను యుద్ధరంగములో విద్రోహులు విజయముగాంచిరి. అందు కెట్టి సందేహమును లేదు. (రూటరు)

ఆస్ట్రియాలో అరెస్టులు

షూనిగ్గు స్వగృహమునందే నిర్బంధితుడై యున్నాడు

వియన్నా, ఏప్రిలు 5:—

1935-36 సం॥లో ఆస్ట్రియాపు ఖజానామంత్రిగానుండిన డా॥ డాక్టువెల్‌గారు అరెస్టు చేయబడిరి.

షూనిగ్గుగారు స్వంతభవనమునందే నిర్బంధితులయి సోల్జరుల పహరాలో నున్నారు. ఆరోగ్యంగానే ఉన్నారు. (రూటరు)

మాస్కాటుసుల్తానుకు లండనులో విందు

లండను, ఏప్రిలు 5:—

మాస్కాటు సుల్తానుగారికి లండనులో ఆర్. ఏ. బట్లరుగారు విందొసంగిరి. చాలమంది ప్రముఖులు విచ్చేసిరి. (రూటరు)

ఆస్ట్రియాలోని కాతలిక్కు క్రయిస్తవులు

బిషప్పు ఇన్నింజరు రోమునగరము కేగుట

వియన్నా, ఏప్రిలు 5:—

ఆస్ట్రియాలోని కాతలిక్కు క్రయిస్తవులు హిట్లరు పక్షమే వోటు నీయవలెనని హెచ్చరించుచు అనవసరముగా రాజకీయములందు ప్రసక్తి కలుగజేసికొనిన ఆస్ట్రియాలోని కాతలిక్కు బిషప్పగు ఇన్నింజరుగారు అందుకు తగిన సమాధానమును చెప్పగలందులకై కాతలిక్కులు జగద్గురువగు పోపుగారు రోమునకు రావలసినదని ఇన్నింజరుగారికి ఉత్తరవు చేసిరి.

రోమ్, ఏప్రిలు 5.—

ఇన్నింజరుగారు రోమునకు విచ్చేసిరి. పోపును సందర్శించి మాట్లాడెదరు. అయితే ఇన్నింజరుగారు తమంతతామే రోమునకు వచ్చిరనియు పోపుగారు ఉత్తరవు చేయుటవల్ల రాలేదనియు, ఇవటి కాతలిక్కు ప్రముఖులు చెప్పకొనుచున్నారు. (రూటరు)

ఇండియా ఇంగ్లాండు వర్తకపు ఒడంబడిక

ఎప్పటికి తయారగునో చెప్పజాలము

లండను, ఏప్రిలు 4 :—

కామన్సుసభలో వార్ధామిల్లేగా రడిగినప్రశ్నకు స్టాన్లీగా రిట్లు చెప్పిరి:—

1930 సం॥నాటికంటె నేడు ఇండియానుండి ఇంగ్లండుకు దిగుమతియగు తివాసీలు చెట్టింపుగా దిగుమతియగుచున్నవి. కాని ఇంగ్లాండునుండి ఇండియాకు దిగుమతియగు తివాసీలకు నూటికి 25 వంతు సుంకము ఇండియాశాసనములలో విధింపబడుచున్నది.

టామ్లిన్సనుగా రడిగినప్రశ్నకు స్టాన్లీగారిట్లు బదులుచెప్పిరి:—

1913 సం॥లో ఇంగ్లాండునుండి మొత్తము మీద 970 లక్షలపౌనుల విలువగలసుడ్డలు ఎగుమతియయ్యెను. 1937 సం॥లో 440 లక్షలపౌనులసుడ్డ ఎగుమతియయ్యెను. ఆ సంవత్సరాలలోనే ఇండియాసామ్రాజ్యము ఇంగ్లండు 840 లక్షలపౌనుల విలువగల సుడ్డయును, 50 లక్షలపౌనుల సుడ్డయును ఎగుమతియయ్యెను.

టామ్లిన్సనుగారు ఇట్టిస్థితిలో ఇండియా ఇంగ్లండు వర్తకపుఒడంబడిక వెంటనే కయారుకావలదా?

స్టాన్లీగారు ఆవర్తకపు ఒడంబడిక మరకులను గురించిన చిక్కుప్రశ్నలనే ఇష్టపడు ఆలోచించుచున్నాము. ఆఒడంబడిక ఎప్పటికి తయారుకాగలదో ప్రస్తుతం చెప్పజాలను. ఇంగ్లండులోని వస్త్రపరిశ్రమ వ్యాపారము లాభనష్టములను గూర్చి తప్పక ఆలోచింపబడును. (రూటరు)

ఆంధ్రముస్లింరాజకీయసభ

ఈనెల 8-9 తేదీలలో జరుగును

గుంటూరు, ఏప్రిలు 6:—

"బెంగాలులో జేవబందు వాస్తవ్యులసయ్యదులాలాసాహెబ్ సుహ్రవర్దియుగారి అధ్యక్షతక్రింద యీనెల 8-9 తేదీలలో ఆంధ్రముస్లిం రాజకీయ సభ జరుగును. మంత్రి యాకూబు హుస్సేనుగారు సభను ప్రారంభించెదరు. అధ్యక్షుడును ఫజలులు అఫజలురహీమానుగారును 8వ తేదీ ఉదయమునకు ఢిల్లీనుండి గ్రాండుట్రంకు ఎక్స్‌ప్రెసులో తెనాలిమీదుగా గుంటూరు వచ్చెదరు. తెనాలి స్టేషనులో యాకూబుహుస్సేనుగారిని ఫజలులు రహీమాను గారిని వీరు కలుసుకొందురు. యాకూబుహుస్సేను రహీమానుగార్లు మదరాసునుండి కలకత్తా మెయిలులో తెనాలి వచ్చెదరు. చాలమంది ప్రతినిధులు సభను వచ్చెదరు. అందరికిని ఉచితముగా బసలకు భోజనములను సమకూర్చుటకు సన్నాహసంఘమువా రేర్పాటు చేసిరి." అని సన్మాన సంఘాధ్యక్షుడు షేకు గాలిబ్ గారు తెలిపిరి. (స్వ. వి.)

ఫోర్టుసెంటుజార్జి గెజెటు

(5-4-38)

స్పెషలు

శ్రీ యస్. యస్. అరుణాచలం ఐ. సి. యస్. గారు సబ్ కలెక్టరు పార్వతీపురం తాత్కాలికముగ కర్నూలు జిల్లాకలెక్టరుగ మార్చబడిరి.

శ్రీ వి. వి. సుబ్రహ్మణ్యన్ ఐ. సి. యస్. గారు చంద్రగిరి డివిజను సబ్ కలెక్టరు తాత్కాలికముగ చిత్తూరు జిల్లాకలెక్టరుగ నియమింపబడిరి.

శ్రీ యస్. ఏ. అయ్యంగారు గూడూరు డివిజను సబ్ కలెక్టరుగా నియమింపబడిరి.

రెవిన్యూ శాఖ

శ్రీ వి. రాఘవాచారిగారు కొయంబత్తూరులో తహసీల్దారు, చిత్తూరుజిల్లా చంద్రగిరి డివిజనులో జనరలు డ్యూటీ డిప్యూటీ కలెక్టరుగ నియమింపబడిరి.

శ్రీ పి. డి. విశ్వాసంగారు చిత్తూరులో తహసీల్దారు బళ్లారిజిల్లా హోస్పేట డివిజనునందు జనరలు డ్యూటీ డిప్యూటీ కలెక్టరుగ నియమింపబడిరి.

స్థానిక పరిపాలనాశాఖ

శ్రీ టి. వెంకటనారాయణ పంతులుగారు గుంటూరు జిల్లాబోర్డు ఇంజనీరుగా మార్చి 26 నుండి మరొక నెలరోజుల వరకు నియమింపబడిరి.

శ్రీ పి. సి. జోసప్‌గారు తాత్కాలికము విజయవాడ జిల్లాబోర్డు ఇంజనీరుగ మార్చి 4 వ తేదీనుండి నెలరోజులవరకు నియమింపబడిరి.

శ్రీ జి. వెంకటాచలం పిళ్లగారు చిత్తూరు జిల్లాబోర్డు ఇంజనీరుగ మార్చి 10 నుండి నెలరోజుల వరకు నియమింపబడిరి.

బీహారులో ముస్లిములు

ప్రభుత్వప్రచురణ శాఖాధికారి ప్రకటన

పాట్నా, ఏప్రిలు 6:—

బీహారులో ముస్లిములస్థితిగూర్చి కలకత్తాలో ప్రకటింపబడుచున్న యొక ముస్లిం పత్రికలో నిరాధారములగు కొన్నివిషయములు వ్రాయబడెను. మన ఈ రాష్ట్రములో ముస్లింలనుగూర్చి కాంగ్రెసు మంత్రివర్గమువారు చేసిన యేర్పాటుల నీదిగువన వివరించుచున్నాను.

1. రివిన్యూ కోర్టులలో ఉరుదు అక్షరములలో పిటీషనులను వ్రాయవచ్చునని అనుమతి నిచ్చిరి.

2. ఉరుదు భాషాభివృద్ధికి 5000 రూపాయల గ్రాంటు నిచ్చిరి.

3. ముస్లిములలో వెనుకబడియున్న మోమిన్సు తెగవారికి స్కాలరుషిప్పుల నిచ్చుటకు 1938-39 బడ్జెటులో 10000 రూపాయలను ప్రత్యేకించిరి.

4. బి. ఏ. పాసర్లు ఎం. ఏ. తరగతులలో ఉరుదూ భాషను ముఖ్యవిషయముగా బోధించుట కేర్పాటుచేసిరి.

ప్రావిన్సియలు సివిలు సర్వీసు క్రిక్యూటిమెంటు బ్రాంచిలోను పబ్లిక్ సర్వీసు కమిషనులోను 100-కి 25 మంది చొప్పున ముహమ్మదీయ ఉద్యోగులున్నారు. మొదటిదానిలో ఆరు ఉద్యోగములలోను రెండును, రెండవదానిలో నాలుగు ఉద్యోగములలోను రెండును ముస్లిముల కియ్యబడెను. ఇది ప్రమోషనులు. క్రొత్తగా నియమింపబడిన 8 మందిలోను యిద్దరు ముస్లిములు.

18 మ్యానిసిపాలిటీలలోను మంత్రివర్గమువారు నియమించిన 41 మంది సభ్యులలోను 12 మంది ముస్లిములు అని ప్రచురణ శాఖాధికారి ప్రకటించెను. (యు. ప్రె.)

మెక్సికో కిరసనాయిలుకు కంట్రాక్టు బేరము

మెక్సికో ఏప్రిలు 5:—

రికెట్టుగారు మెక్సికోకు వచ్చిరి. మెక్సికోలోని కిరసనాయిలు గనులలో ఉత్పత్తియగు కిరసనాయిలులో చాలభాగమును కంట్రాక్టు బేరముగా తీసికొనుటకు వచ్చిరి. మరతులేట్లు ఏరీతిగా పైసలయ్యెనో చెల్లడియగుట లేదు. కాని సగటు మొత్తము అచ్చాన్సుగా చెల్లింపబడవలసే మరతు కలదు. ఈ కంట్రాక్టు వ్యాపారపు కంపెనీలో బ్రిటిష్ వర్తకులును అమెరికను వర్తకులును కలరు. మెక్సికో ప్రభుత్వ బజానామంత్రియగు సూయరెజాగారితో రికెట్టుగారు మాట్లాడిరి. (రూటరు)

యుద్ధ స్మారకచిహ్నమును జార్జిచక్రవర్తి బహిర్గత మొనర్చును

రగ్బీ, ఏప్రిలు 6:—

గత ఐరోపా సంగ్రామమందు 1918 సం॥ ఏప్రిలు నెలలో ఆస్ట్రేలియను పటాలము తాలూకు 11 వేలమంది సోల్జర్లు ఫ్రాన్సులో అంతమొందిరి. విల్లీర్స్ బ్రెటోనూ అనుచోట నొక స్మారకచిహ్నము వారిజ్ఞాపకార్థము నిర్మింపబడెను. జూలై 1 తేదీని జార్జిచక్రవర్తి ఆ స్మారకచిహ్నమును బహిర్గత మొనర్చుచు రాణీగారును గ్రైంచి ప్రెసిడెంటున్ను ఆనాడు హాజరగుదురు. రాజుగారు అధికారరీత్యా ఫ్రాన్సుకు వచ్చియున్నప్పుడు ఫ్రాన్సులో మరికొన్ని చోటులందు కొలములో ఆఖరురోజున యీ కార్యక్రమము జరుగును. (రూటరు)

కడపటి వార్తలు

విధిరములు

హైదరాబాదు(దక్కన్) ఏప్రిల్ 6:—

నిన్నటిరాత్రి యూరేగింపు సందర్భమున మంగళహాట్‌లో తటస్థించిన సాంఘికకలహమున 12మంది గాయపడిరనియు, పిరిలో పోలీసువారు నలుగురు గలరనియు తెలియుచున్నది.

అదేప్రాంతమున (రహీంపుర) నేటి ఉదయం లోడాసులకు (హిందువులు), మహమ్మదీయులకు కలహించిరి. ప్రజలలో ఉద్రేకము ఎక్కువగా ఉన్నది. పోలీసువారు తగుశ్రద్ధ వహించుచుండిరి. (ఆ. ప్రె.)

వసంతకుసుమాకరము
మధుమేహము (DIABETES), అతిమూత్రము, రాచపురుగులు మొదలగు వ్యాధులకు దివ్యౌషధము. తులం రు.20.
వేంకటేశ్వర ఆయుర్వేద నిలయము,
చింతలూరు, ఆలమూరుపోస్టు, తూర్పుగోదావరి.

వలసపోవువారి సౌకర్యములు

స్పెషలు ఆఫీసరు నియామకము

మద్రాసు, ఏప్రిల్ 5:—

నాగపట్టణము నుండి మలయా మొదలగు ప్రదేశములకు వలస పోవువారి కష్టములను విచారించుటకును, వారికి తగిన రక్షణలను సౌకర్యములను ఏర్పాటు చేయు విధానములను సూచించుటకును స్పెషలు ఆఫీసరుగా, ప్రస్తుతము తంజావూరు జిల్లా కలెక్టరునకు పర్యవలోకనిస్టెంటుగా వున్న కె. కె. రామకృష్ణాయరుగారిని ప్రభుత్వమువారు నియమించిరనియు రామన్ నాయరుగారి స్థానమునకు మహమ్మద్ బిందా సాహెబ్ గారు నియమింపబడెదరనియు తెలియుచున్నది.

మద్రాసు కార్పొరేషను సభ

మద్రాసు, ఏప్రియల్ 6:—

మద్రాసుకార్పొరేషను సాధారణ సభ నిన్న సాయంకాలము శ్రీ జే. పి. వడ్డుగంపిళ్లమేయరుగారి అధ్యక్షతను జరిగెను.

ప్రశ్నల సమయమున శ్రీ వి. చక్రయ్యచెట్టిగారు గగనమున గాలింపబడు ప్రకటనలకు పన్నులు విధింపబడునా యను విషయము తెలిసికొన కోరిరి.

ఆకాశమున ప్రదర్శింపబడు ప్రకటనలపై పన్ను విధించుటకు చట్టమున నిబంధన లేదనియు, అట్టి ప్రకటనలపై పన్ను విధించుటకు చట్టము సవరించువిషయముగూర్చి ఆలోచించెదరాయని శ్రీ కే. భాష్యంగారు కమిషనరుగారిని అడిగిరి.

కమిషనరు ఆటుల చేయబడునని ప్రత్యుత్తర మొసగిరి.

ప్రకటనలపై పన్ను విధింపబడుట ఏప్రిలు 20 వ తేదీనుండి ఆమలులో లేదలెనని శ్రీ వెంకటస్వామి నాయుడుగారు ప్రతిపాదించిరి. శ్రీ భాష్యంగారు బలపరిచిరి. ప్రతిపాదన ఆమోదింపబడెను. ప్రకటనల పన్నులను వసూలుచేయుటకు వలయు సిబ్బంది నియమింపబడుటకు సభవారు అంగీకరించిరి.

ఏప్రిలు 20 వ తేదీని జరుగు కార్పొరేషను ఎన్నికలందు ఓటుజేయుటకు ఫ్యాక్టరీలందలి పనివారలకు, యితర కంపెనీల పనివారలకు తన వ్యవధి నొసగునటుల ఫ్యాక్టరీలయొక్కయు, కంపెనీలయొక్కయు యజమానులను కమిషనరు కోరవలెనని శ్రీ భాష్యంగారు సూచించిరి. ఈ సూచనను కమిషనరు ఆలోచించునటుల పలికిరి.

పర్వేయరు పనికి నిబంధన ప్రకారము తగిన విద్యార్హతలేని, యం. యస్. హెచ్. హుసేను గారిని పై ఉద్యోగములో నియమింపబడుటకు అనుమతి నిరాకరింపబడెను. అల్పసంఖ్యాకుల సంఘమునచేరిన వైద్యుడికి అనుమతి నిరాకరింపకూడదని శ్రీ వి. చక్రయ్యచెట్టి, అబ్దుల్ హమీద్ ఖాన్, అజీజ్ మహ్మద్ గౌస్ గార్లు కోరిరి. శ్రీ. కే. భాష్యం, వరదాచారిగార్లు హుసేను గారు పై ఉద్యోగమున నియమింపబడుటకు అనుమతి యివ్వకూడదని పలికిరి.

వైద్యుడికి నియమింపబడు విషయమున అనుమతి యివ్వకూడదను సూచన 20-11 ఓట్లచే అంగీకరింపబడెను.

కప్పుస్వామి అను అటెండరు జబ్బుపడెననియు, నిబంధనల ప్రకారం ఆతనికిట్టి సెలవు లేకపోయిననూ, యిట్టిఅసమానమైన సందర్భమున సభవారు సానుభూతితో పైఅటెండరుకు పూర్తిజీతము మంజూరుచేయుటకు అనుమతియివ్వవలెనని సిఫార్సుచేయబడి సిఫార్సు అంగీకరింపబడెను.

క్షయరోగనివారణనిధికి విరాళము

క్షయరోగనివారణనిధికి 250 రూ. యివ్వవలెనని ఆర్థికసంఘమువారుకోరిరి. వైద్యనిధికి 500 రూ యివ్వవలెనని అజీజ్ అహ్మద్ గౌసుగారు ప్రతిపాదించిరి. కాని గౌసుగారి ప్రతిపాదన ఓడిపోయెను. ప్రధానసూచన అంగీకరింపబడెను.

మద్రాసు ట్రాంవే, విద్యుచ్ఛక్తి సప్లయి కంపెనీ పనివారల సభ

మద్రాసు, ఏప్రిల్ 6:—

మద్రాసు ట్రాంవే, మరియు విద్యుచ్ఛక్తి సప్లయి కంపెనీ పనివారల సభ నిన్నసాయంకాలము లోనుస్కూయరులో జరుపబడెను. అధ్యక్షతవహించిన శ్రీ సోమసుందరంగారు మాట్లాడుచు పనివారలకును, కంపెనీ యజమానులకును గల తగాదాను వివరించి ట్రాంవే కంపెనీ ఏజెంటు పనివారలకోర్కెలను సానుభూతితో తృప్తిపరుచుటకు అంగీకరింపకున్నాడనియు అతడు అటులనే మూర్ఖము పట్టినయెడల సమ్మెతప్పక జరుగుననియు పలికిరి.

శ్రీ కే. వెంకటస్వామినాయుడుగారు ఉపన్యసించుచూ, ఒకవేళ సమ్మె జరుగునెడల పనివారందరు ఐక్యతకలిగి యుండకపోవచ్చునని కంపెనీ ఏజెంటు తలచుచున్నాడేమో యనియు, పనివారందరు ఐక్యతతో సమ్మెసాగింపగలరను దృఢవిశ్వాసము తనకు గలదనియు ఒకవేళ సమ్మె జరుగవలసివచ్చునప్పుడు ట్రామ్‌బండ్లు, విద్యుద్దీపములు లేక యిబ్బంది పడవలసివచ్చు మద్రాసు పౌరులు పనివారల పోరాటము పట్ల సానుభూతి కలిగియుండవలెననియు కోరిరి. మరికొందరు ఉపన్యసించిన మీదట సభ ముగిసెను.

స్థానికవార్తలు

చెన్నపురియందు దీపాలు వెలిగించువేళ

	సాయంకాలము వెలిగించువేళ గం. ని.
7 తేది మంగళవారము	6-51
8 తేది బుధవారము	6-51

మదరాసు కార్పొరేషను రేడియోసంగీతము

రేపు 7 వ తేది సాయంకాలము 4 నుండి 4-30 గంటలవరకు సంగీతము (బడిపిల్లలకు గాను).

సాయంకాలము 5-30 నుండి 7-30 గంటల వరకు శ్రీ యస్. డి. విశ్వనాథన్ గారు - దక్షిణదేశపుసంగీతము (గాత్రము).

8 వ తేది సాయంకాలము 5-30 నుండి 7-30 గంటలవరకు శ్రీ టి. నాగరత్నమ్మాళ్ గారు - దక్షిణదేశపు సంగీతము (గాత్రము).

మద్రాసు సినిమటగ్రాఫ్ అసోసియేషను:—

చలనచిత్ర పరిశ్రమాభిమానులయొక్క బహిరంగసభ రేపు 7-వతేదీ సాయం. 5-30 గం. గోఖలేహాలులో జరుగును. శ్రీయుతులు యస్. జి. పటేళయ్యరు, కే. పి. కేశవన్, యం. కె. రాధా, పి. యస్. చెట్టియార్, రావు బహదూర్ పి. సంబంధముదల్యార్, పి. ఆర్. నారాయణరావు, శ్రీమతులు యం. ఆర్. సంతానలక్ష్మి, గోల్డన్ కారదాంబాళ్ గార్లు తదితరులు రెండవ చెన్నరాష్ట్రీయ ఫిలింసమావేశమునుగూర్చి ఉపన్యసింతురు. శ్రీమతి వి. యం. కోదనాయకిఅమ్మాళ్ అధ్యక్షత వహించెదరు.

శ్రీ కళ్యాణ వరదరాజస్వామి ఆళ్వార్ ఎంబెరుమానార్ సభ

తిరువత్తియూరు కాలాడిపేటయందలి పైసభయొక్క వార్షికసమావేశము గత ఆదివారము 3వ తేదీని దేవాలయమందు శ్రీమాన్ నల్లాన్ చక్రవర్తి దేశికాచారియార్ గారి అధ్యక్షతను జరిగెను. వార్షికనివేదిక సభవారిచే ఆమోదింపబడెను. నూతనకార్యవర్గము ఎన్నుకొనుట జరిగినమీదట శ్రీ. టి. తిరుమలాచారియార్ గారు రామానుజ ప్రభావముగురించి ఉపన్యసించిరి.

జాతీయవారము

రైలెలిన్ చేసిన్ డివిజను మరియు, సావుకార్పేట కాంగ్రెసుసభల యాజమాన్యమున రేపు 7 వ తేదీ సాయంకాలము 6 గంటలకు వాటర్ చేసిన్ వీధియందలి కార్పొరేషను వైద్యశాలయందు బహిరంగసభ జరుపబడును. శ్రీయుతులు టి. చెంగల్వరాయన్, యం. యస్. సుబ్రహ్మణ్య అయ్యరు, పి. జీవానందం, ఆర్. శ్రీనివాసరావు, ఏ. జి. వెంకటాచారి, పి. రామమూర్తి, బి. శ్రీనివాసరావుగార్లు తదితరులు "కాంగ్రెసు ప్రజలధర్మము"గూర్చి ఉపన్యసింతురు. శ్రీ గద్దెరంగయ్యనాయుడు యం. యల్. ఏ. గారు అధ్యక్షతవహించెదరు.

ఉద్యోగుల సెలవులు

జిల్లా పోలీసు సూపరింటెండెంటు రావు బహదూర్ టి. జి. సంజీవిపిళ్లెగారి సెలవు మార్చి 17 వ తేదీనుండి 1 నెల 15 రోజులు ఎక్కువ చేయబడినది.

రాజమండ్రి ఆర్ట్సుకాలేజి ప్రిన్సిపాల్ రావు సాహెబ్ డి. ఎస్. కర్మగారికి, వుద్యోగమునుండి విరమించుటకు ముందు జూన్ 20 తేదినుండి 1 నెల 5 రోజులు సెలవు యివ్వబడినది.

కోయంబత్తూరు గవర్నమెంటు కాలేజి ప్రిన్సిపాలు, టి. కె. దొరస్వామిపిళ్లెగారికి వుద్యోగమునుండి విరమించుటకు ముందు పగలు జీతము మీద ఏప్రిల్ 1 వ తేదినుండి 4 వ తేదివరకును, జూన్ 14 తేదినుండి ఆగస్టు 9 తేదివరకును సెలవు యివ్వబడినది.

మెడికల్ కాలేజిలో ప్రొఫెసరు రావుబహదూర్ ఏ. లక్ష్మణస్వామి మదలియారుగారికి, మే 3 వ తేదినుండి 1 నెల 17 రోజులు సెలవు యివ్వబడినది.

హైకోర్టుజడ్జి వరదాచారిగారు

హైకోర్టుజడ్జి రావుబహదూర్ ఎస్. వరదాచారిగారికి పూర్తి జీతము, అలవెన్సులతో ఏప్రిల్ 14-వ తేదినుండి 29 రోజుల సెలవు యివ్వబడినది. ఈ సెలవుతోపాటు, ప్రభుత్వ సెలవుదినము అయిన ఏప్రిల్ 18-వ తేదీని, మే 13-వ తేదినుండి జూలై 28 వరకు వేసంగి సెలవును, జూలై 24-వ తేదీ ఆదివారమును గూడ ఉపయోగించుకొనుటకు హక్కు యివ్వబడినది.

ఉదకమండలము వెళ్లు ప్రభుత్వాధికారులు

మదరాసు, ఏప్రిలు 5:—

రెవిన్యూ బోర్డు సభ్యులు ముగ్గురును, పోలీసు ఇన్స్పెక్టరు-జనరలును, విద్యాశాఖ డైరెక్టరును, ఇరిగేషనుశాఖ చీఫు-ఇంజనీరు, సర్జనుజనరలుగార్లు వేసంగిలో రెండునెలలు ఉదకమండలమునందు నివసించుటకు ప్రభుత్వమువారు అంగీకరించిరని తెలియుచున్నది.

మదరాసుఎలెక్ట్రిక్ ట్రాంవే పనివారలు

ఏజెంటు నిశ్చయము

మద్రాసు, ఏప్రిలు 5:—

మదరాసు యెలెక్ట్రిక్ ట్రాంవేకంపెనీ ఏజెంటు బర్కెట్ సాహెబుగారు నేడు కార్మికశాఖా మంత్రి గౌ॥ వి. వి. గిరిగారితో మాట్లాడి, తాము ఉద్యోగమునుండి తొలగించిన 5 సరను మరల చేర్చుకొనమని ఖండితముగ చెప్పిరనియు ఈవిషయములో తగవును పరిష్కరించుటకు సమాధాన సంఘమును నియమించవలయునని కార్మికుల యూనియనువారు ప్రభుత్వమువారిని కోరిరనియు తెలియుచున్నది.

సమ్మెకట్టు నోటీసు

పదునైదురోజులలో, ఆఅయిదుగురనుపనిలో చేర్చుకొననిచో కార్మికులు సమ్మెకట్టుటకు నిశ్చయించుకొనినారని నోటీసునుకూడ యూనియను వారు, కంపెనీవారికిని, ప్రభుత్వమువారికిని ఇచ్చినట్లుకూడ తెలియుచున్నది.

వాతావరణస్థితి

1938 సం॥ ఏప్రిల్ నెల 6-వ తేది బుధవారము ఉదయము 8 గంటలు

పట్టణములు	అత్యధికోష్ణము	అల్పోష్ణము	గత 24 గంటలలో వర్షము	సగటు లోటు లేదనుండి వర్షములోటు	మేమాసం కన్న ఎక్కువ, తక్కువ వర్షము
గోపాలపురం	88	79	0	0	— 0
విశాఖపట్టణము	90	80	0	0.1	— 0
కాకినాడ	98	79	0	0.1	— 0
మచిలీపట్టణము	95	75	0	0.1	— 0
కర్నూలు	103	79	0	0	— 0
బళ్లారి	101	79	2	0.1	— 0
[illegible]	105	80	0	0	— 0
[illegible]ల్లూరు	99	77	0	0	+ 0
కడప	88	7[illegible]	0	0.9	,, 0.9
నెల్లూరు	94	75	0	0.1	+ 0
నేలమర్రు	99	78	0.2	0.1	— 0
కోయంబత్తూరు	98	71	—	0.5	+0.4
నాగపట్టణము	87	79	0	1.0	+1.0
తిరుచునాపల్లి	96	79	0	0.1	— 0
మధుర	95	79	0	1.0	+0.8
పాంబన్	90	82	0	1 6	+0.5
పాలంకోట	0	0	0	1.9	+1 7
తిరువేండ్రము	88	77	0.2	1.1	+0.5
కొడైకెనాల్	85	78	0	0.8	+0.8
పంబన్	91	76	0	0	— 0
పెర్‌కారా	75	64	0.2	0 7	—0.4
మద్రాసు	93	78	0	0	,, 0
వెంకటగిరి	93	70	0	0	—0.1
కుడూరు	73	65	0.6	2.5	— 0
కొడైకెనాల్	65	55	0	1.1	—0.3
కాలికట్టు	91	78	0.6	2.3	+2.3
కొలంబో	86	73	0.3	6.2	+5.2
పాంబాయి	90	79	0	0	— 0
కలకత్తా	103	78	0	0	—0.2
కాన్పూరు	110	76	0	0	+ 0
ఢిల్లీ	101	71	0	0	+0.1
కరాచీ	90	74	0	0	+ 0
లాహోరు	0	0	0.	0	— 0
లాల్మా	107	69	0	0	—0 1
మైసూరు	92	70	0	0	—0.1
నాగపూరు	106	74	0	1 0	—0.9
పెషావర్	0	0	0	0	— 0
రంగూను	0	0	0	0	— 0
సిమ్లా	68	47	0	0	—0.4
అనంతపూర్	0	0	0	0	— 0
మూరీ	68	48	1.1	1.2	—0.2

పూనా, ఏప్రిల్ 4:—

పశ్చిమతీరమునందుండి వీచిన వర్షపుగాలి వలనసరిహద్దుపాట్టి మునుండి కాశ్మీరమువరకు, పంజాబు కొండలలోను అంతటను వర్షము కురిసెను. దక్షిణమదరాసు, పశ్చిమదక్కన్, అస్సాం బెంగాలులో వర్షము కురిసెను. అస్సాంలో నేడిమి మామూలుకంటె ఎక్కువగాను, పరిహద్దు రాష్ట్రము కాశ్మీరములో మామూలుకంటె తక్కువగాను ఉన్నది.

దిబ్రుగర్, మీరాజ్, సోనమర్గ్ 2, రవల్‌పిండి, మూరీ 1, సిబ్‌సాగర్, నౌహాతి, డల్‌హౌసి, కల్లికోట 1/2 శ్రీనగరు, ఫోర్టు సాండెమను పెషావరు, చేరట్, జేరా ఇస్మాయిల్ ఖాన్, క్వెట్టా, లేయా, కొచ్చిన్ తిరువనంతపురము 1/2 అం॥ వర్షము కురిసెను.

7 తేది సాయంకాలము వరకు పరిహద్దు రాష్ట్రమునుండి పం॥ రా॥ కొండలవరకు వర్షము కురియును. దక్షిణ మదరాసు, ఉత్తర దక్కన్, అస్సాం కాస్కర్, మధ్యరాష్ట్రము ఒరిస్సా, బెంగాలుకు పైరుతిమూల వర్షము కురియును. (ఆ. ప్రె)

మదరాసు "స్పీకరు" విదేశయాత్ర

కాంగ్రెసు కార్యసంఘమువారి నిర్ణయము

బొంబాయిలో క్రానికల్ పత్రిక వ్యాఖ్యానము

బొంబాయి, ఏప్రిలు 4:—

మదరాసు శాసనసభాధ్యక్షుని విదేశ యాత్రపట్ల కాంగ్రెసు కార్యసంఘమువారి నిర్ణయమును గూర్చి బొంబాయి క్రానికల్ పత్రిక సంపాదకీయ వ్యాసమున ఈ క్రిందిరీతిగా వ్యాఖ్యానము గావించెను:—

"కాంగ్రెసు స్పీకరు పార్లమెంటరీ విధానమును సమగ్రముగా తెలుసుకొనుటకు గాను ప్రజల ద్రవ్యముతో విదేశములకు వెళ్లవచ్చునా లేదా అను విషయమున కాంగ్రెసువాదులలో అభిప్రాయ భేదము లుండవచ్చును. మదరాసు స్పీకరు ఇదేపని మీద ఇంగ్లాండు వెళ్లవలెనని ఉద్దేశించిరి. తమ సంకల్పమును సెలరోజుల క్రిందట వెల్లడించియుండిరి. అట్టి విషయము తలపెట్టబడ్డని కాంగ్రెసు కార్యసంఘములోని ప్రముఖులు మదరాసు స్పీకరును కోరియుండిన బాగుండెడిది. అత్యధికసంఖ్యాకులగు కాంగ్రెసు సభ్యులతో కూడిన మదరాసు శాసనసభవారు, మదరాసు కాంగ్రెసు మంత్రివర్గమువారు, మదరాసుస్పీకరు విదేశప్రయాణమునకు ఏకగ్రీవముగా ఆమోదించియుండిరి. శాసనసభవారు ఆమోదించినతర్వాత కాంగ్రెసు కార్యసంఘమువారు ఆటంకపఱచుటవలన కాంగ్రెసునాయకులలో గల భేదాభిప్రాయములు అనవసరముగా వెల్లడిచేసినట్లున్నది. ఇట్టిచర్యవలన మదరాసు మంత్రివర్గమునకు, శాసనసభకు, శాసనసభాధ్యక్షునకుగూడ తలవంపులుగా ఉన్నది.

"ఇట్టి విషయములలో కాంగ్రెసు కార్యసంఘమువారికిగలహక్కును కాంగ్రెసువారు లెవరు ప్రశ్నింపరు. కాని పరిశీలనకమిటీవారు తమ నిర్ణయమును ముందుగా ప్రకటించియుండిన బాగుండెడిది. స్పీకరుప్రయాణమునకు ఆమోదించిన నూతన సంస్కరణ విధానమును ఆచరణయోగ్యము చేయుటకే కాంగ్రెసు ఉద్దేశించెననియు, అంచేతనే పార్లమెంటరీ విధానమునకు మూలస్థానమగు ఇంగ్లాండుకు మదరాసు స్పీకరును పంపుదుండిరనియు నలుగురు అనుకొందురని కాంగ్రెసు కార్యసంఘమువారి భయమై యుండవచ్చును. అట్టి భావమునకు అవకాశము లేదు. ప్రయాణమునకు ఆమోదించినంతమాత్రమున అట్లు అనుకొనుటకు అవకాశ ముండిన, కాంగ్రెసు మంత్రివర్గములు నిర్వహించుచున్న నిర్మాణ కార్యక్రమమును చూచినప్పుడు గూడ అదేమాదిరి అనుకొనియుండవచ్చును. సంస్కరణవిధానము భగ్నముచేయుటకు గూడ పార్లమెంటరీ విధానమును సమగ్రముగా తెలుసుకొనుట అవసరము.

కామన్సుసభలో కొట్లాట

పార్లమెంటుసభకు అప్రతిష్ఠ

లండను, ఏప్రియలు 5:—

నిన్న కామన్సుసభలో షిన్వెలుగారు బరువు అను మరొకసభ్యుని బర్చీబర్డుకు వెళ్లి అతనిని లెంపపై దారుణముగా దెబ్బకొట్టిరి. బరువుగారు తన్నుతూలునాడినందుకై కొట్టితినని షిన్వెలుగారు చెప్పిరి.

ఈ విషయమై సభాధ్యక్షుడు నేను సభలో యిట్లుచెప్పెను.

తప్పు ఎవరిదైనప్పటికిని దానితో నిమిత్తము లేదు. కాని, యిట్టిపని నిండుసభలో జరుగుట వల్ల పార్లమెంటుసభ గౌరవమునకు కళంకము కలుగుచున్నది. లోకమంతయును పరిహసించుచున్నది. పార్లమెంటుసభలో సభ్యుల సత్ప్రవర్తనమునకును, కట్టుదిట్టమైన క్రమశిక్షణమునకును పేర్వడసియున్నది. ఇటువంటి నిర్మయము లిక ముందు జరిగేయెడల తగిన దండన జరుగక మానదు. (రూటరు)

జ్వరము

జ్వరము వచ్చినప్పుడు నరములకు, మాంసధాతువులకు చెరుపుజేయు విషములు గొప్ప అపాయమును కలుగజేయును. అందుచేతనే నీకు వణుకు, నిస్త్రాణ కలుగుచున్నవి.

తిరిగి బలము కలుగవలెనంటే ధాతువులను బలపరచుకొనవలసి యున్నది. అయితే నీకు జీర్ణశక్తి తక్కువగా ఉండడం చేత మామూలు పదార్థములనే జీర్ణించు కొనజాలకున్నావు. జ్వరము వచ్చినప్పుడు రోగులు యితర ఆహారములను జీర్ణించు కొనలేనప్పుడు హార్లిక్సును తేలికగ జీర్ణించు కొనగలరని భారతదేశమంతటి వైద్యులు ధ్రువపరచినారు. యింకను హార్లిక్సు ధాతువృద్ధిని, తక్షణమే ఆరి నీ శరీరమంతటికి క్రొత్త బలము నిచ్చును, నిస్త్రాణ తగ్గించును.

అతి త్వరితముగ నీకు శక్తి, దేహపటుత్వము కలుగును.

స్టోర్సు నుండి నేడే హార్లిక్సును తెప్పించుకొనుడు.

షాహిద్‌గంజి తగాదా

ప్రారంభమై 140 దినములు

లాహోరు, ఏప్రిలు 4:—

షాహిద్‌గంజి ఆందోళన ప్రారంభమై నేటికి 140 దినములు గడిచినవి. నేడు అరెస్టయిన 5 గురితో సహా ఇంతవరకు అరెస్టయినవారిసంఖ్య 875. పరిహద్దురాష్ట్రీయులుండి ఇంకా వాలంటీర్లు వచ్చుచున్నారని తెలియుచున్నది. గురుద్వారముముందు ప్రార్థనసలుప ప్రయత్నించినవారి నద్దరిని అరెస్టుచేసిరి.

ఈ ఆందోళనసందర్భమున అరెస్టయిన 50 మందివాలంటీర్లనుండి సెక్యూరిటి కోరిరి. లేనిచో ఒక్కొక్కరు 6 నెలలు ఖయిదు అనుభవింపవలెనని ఉత్తరవు ప్రకటించిరి.

(అ. ప్రె. స్వే)

జాంజిబారు లవంగములు

అహమదాబాదు చేరెనను సూచన

అహమదాబాదు, ఏప్రియల్ 4:—

జాంజిబారు లవంగముల "కన్‌సైన్‌మెంటు" బొంబాయినుండి అహమదాబాదు చేరెనని తెలియుచున్నది. ఆ లవంగములను ఇక్కడ అమ్ముకుందునటుల తనశ్రద్ధ వహింపవలెనని మహాజన అధ్యక్షుని అహమదాబాదు నగర కాంగ్రెసు వారు కోరిరి. బొంబాయినుండి వీటిని పంపిన వారెవరో తెలుసుకొనవలెననికూడ వీరు బొంబాయిరాష్ట్రీయ కాంగ్రెసు సంఘమువారిని కోరిరి. (అ. ప్రె.)

హిందువుల సమావేశము

హరిద్వార్‌లో

ఈనెల 11, 12 తేదీలందు జరుగును

హరిద్వార్‌లో ఈనెల 11, 12 తేదీ లందు హిందూ సమావేశము జరుగును. దీనికి వివిధ మతాధిపతులు, హిందూ ప్రముఖులు హాజరగుదురు. (ఉ. వి.)

"తుంగభద్ర ప్రాజెక్టు కావలెను"

బళ్లారి పురపాలకసంఘ తీర్మానము

(స్వకీయవిలేఖరి)

బళ్లారి, ఏప్రిలు 4:—

దత్తమండలములను దీర్ఘముగా బాధించెడి క్షామములను తొలగించుటకు, తుంగభద్ర ప్రాజెక్టును వెంటనే ప్రారంభింతి, మిగిలిన ప్రాజెక్టులకంటె ముందుగా దానికి ప్రాధాన్యమొసగి ముగింపవలెనని ప్రభుత్వము వారిని వేడుచు, బళ్లారి పురపాలకసంఘమువారు, అంత్యసమావేశ సమయమున, సరల తీర్మానించిరి.

సి. నారాయణరావు, చేర్మన్‌గారు, అధ్యక్షత వహించిరి.

పురపాలకసంఘ భవనముపై కాంగ్రెసుపతాకము నుంచుటకు ఏకగ్రీవముగా తీర్మానింపబడెను.

చేర్మన్, వైస్‌చేర్మన్‌గార్లు సంఘమునకు పల్చిన ఉన్నతిసేవను పొగడుచు తీర్మానములు కావింపబడెను. కమీషనరుగారిని, కార్యాలయ వర్గమును, ప్రశంసించుచు తీర్మానములు కావింపబడెను.

కడపమండల మద్యనిషేధసంఘము

ప్రొద్దుటూరు, ఏప్రిల్ 4:—

1938 సం. మార్చి 27 వ తేది ఈ సంఘమునకు కడపజిల్లా ప్రొహిబిషన్ కాన్ఫరెన్సందు పునర్నిర్మాణము జరిగినది. శ్రీ. కె. కోటిరెడ్డి బారిస్టర్‌లా, ఎం. ఎల్. ఏ. గా రధ్యక్షులు. శ్రీ. ఎన్. రంగారెడ్డి బి. ఏ. బి. ఎల్. ఎం. ఎల్. ఏ. గారుపాధ్యక్షులు. ఏ. కే. ముని సెక్రటరీ. కవిసింహ డి. రాజశేఖర శతావధాని, కవిరత్న కే. వి. ఎస్. రెడ్డి. భూతపురి నారాయణస్వామిగార్లు జాయింట్ సెక్రటరీలు. శ్రీ ప్రభుత్వము వారు 1938 సం. అక్టోబరు 1 వ తేది నుండి కడపమండలములో నమలులోనికి దెచ్చు మద్యనిషేధోద్యమమునకు సర్వవిధముల దోడ్పడునట్లేకముతో నీసంఘము ఏర్పడినది. ప్రచారమండలమునందంతటను చాల చురుకుగ జరుగుచున్నది. గ్రామసంఘములను, తాలూకా సంఘములను అచ్చటచ్చటనుండు ప్రముఖులు వెంటనే స్థాపించి సర్వవిధముల జిల్లా ప్రొహిబిషన్ లీగువారితో దుష్టమద్య పిశాచమును రూపుమాపుదురు గాక! కేవలమన్నియు త్రాగుబోతులే చేయుచున్నారనుటలో నేలాటి అతిశయోక్తియు లేదు. కాంగ్రెస్ ప్రభుత్వమువారు మనజిల్లాను అనుగ్రహించి ఈ నిషేధోద్యమమును మన జిల్లాలో ప్రవేశపెట్టుచున్నారు. ఈ త్రగుణమును గోల్పోక మండల వాసులు శక్తికొలది పరిశ్రమచేసి ఈ ఉద్యమమును జయప్రదముగ సాగించి పుణ్యమును, పురుషార్థమును పాధించి కృతార్థులయ్యెదరు గాక! కరపత్రములు సుధ్యపత్రములు, భజనలు, హరికథలు, డ్రామాలు, సినిమాలు మున్నగువాని ద్వారా ఈ ప్రొపగాండాను చాల చురుకుగా జరుపవలసి యున్నది. ప్రోగ్రస్ రిపోర్టులను నెలకొక పర్యాయము ఈ జిల్లా సంఘమువారు పత్రికలకు బంపుదురు. పాటలు, పద్యములు మున్నగు ప్రొహిబిషన్ లీటలేచర్లు అచ్చులో నున్నవి. ఈ మద్యనిషేధోద్యమమునకు దోడ్పడగోరువారు ఈ జిల్లాసంఘ కార్యదర్శికి వ్రాయ ప్రార్థితులు. శ్రీ జిల్లాకలెక్టరు గారికిని కాంగ్రెస్ మినిస్ట్రీకిని ఈ సంఘమువారు నెలకొకపర్యాయము ప్రోగ్రస్ రిపోర్టులు పంపుచుందురు.

ఏ. కే. ముని,
కార్యదర్శి.

చిత్తూరు జిల్లా కాంగ్రెసు సంఘము

కార్యనిర్వాహకవర్గపు ఎన్నికలు

(స్వకీయవిలేఖరి)

చిత్తూరు, ఏప్రిల్ 4:—

నిన్నటి మధ్యాహ్నము 2 ఘంటలకు వరదాచార్యులుగారి ప్రాసాదమునందు శ్రీయుత కె. వరదాచార్యులు ఎమ్. ఎల్. ఏ. గారి యాజమాన్యమున పై సంఘ కార్యనిర్వాహకవర్గపు ఎన్నికలు ఏలాటి తగాదాలు లేక జరిగినవి. అప్పుడు, 93 మంది సంఘ సభ్యులు హాజరై ఎన్నికలలో పాల్గొనిరి.

దైవప్రార్థనానంతరము, అధ్యక్షులు జరుగవలసిన కార్యక్రమమును గూర్చి సభ్యులకెరుక పరచిరి.

అధ్యక్షస్థానమునకు శ్రీయుత అనంతశయనం అయ్యంగారువారు, డి. ఆర్. కృష్ణన్ గారిచే ప్రేరేపింపబడి, కె. శ్రీనివాసులు శెట్టిగారిచే బలపరచబడిరి.

శ్రీయుత, సుందరరాజయ్యంగారు వారు, సామ్యవాద పక్షము తరపున, బి. నారాయణస్వామినాయుడుగారిచే ప్రేరేపింపబడి వి. నాగప్పశెట్టిగారిచే బలపరచబడిరి. మరి యెవ్వరును లేనందున పైయిరువురి విషయమై ఓట్లు చేయబడి లెక్కపెట్టబడిన దానిలో అనంతశయనంగారికి 59 వోట్లున్ను, సుందరరాజయ్యంగారికి 33 వోట్లున్ను వచ్చినందున శ్రీయుత అనంతశయనంగా నెన్నుకొనబడిరి.

ఈస్థానమునకు శ్రీయుత ఆర్. వేంకటరెడ్డి గారు గోవిందురెడ్డిగారిచే ప్రేరేపించబడి నాగవరసిహ్మలుగారిచే బలపరచబడిరి.

శ్రీయుత డి. శ్రీనివాసయ్యంగారు సామ్యవాది) సుందరరాజయ్యంగారిచే ప్రేరేపించబడి, నాగప్పశెట్టిగారిచే బలపరచబడిరి.

ఓట్లుకాబడి లెక్కపెట్టబడినదానిలో వెంకటరెడ్డిగారికి 78 ఓట్లున్ను శ్రీనివాసయ్యంగారికి 18 ఓట్లున్ను వచ్చినందున, వేంకటరెడ్డిగారు ప్రధాన కార్యదర్శిగ నెన్నుకొనబడిరి.

శ్రీయుతులు దొరకణ్ణుగారును రాధాకృష్ణశెట్టిగారును సంధరిచే సహాయ కార్యదర్శులుగ నంగీకరింపబడిరి.

ఈ స్థానములకీ క్రింద పేర్కొనబడినవారు అధికఓట్లచే నెన్నుకొనబడిరి.

శ్రీయుతులు ఆర్. బి. రామకృష్ణరాజుగారు, టి. ఎన్. రామకృష్టారెడ్డిగారు, మురాద్ పాషాగారు, నురవారెడ్డిగారు, వరదాచార్లుగారు, శ్రీనివాసులుచెట్టిగారు సింహముగారు, వేంకటరాజుగారు మునిస్వామిచెట్టిగారు, పార్థసారథిఅయ్యంగారువారు, గోవిందురెడ్డిగారు.

ఈ క్రిందివా రేకగ్రీవముగా నెన్నుకొనబడిరి. రామకృష్ణ రాజుగారు, రామకృష్ణారెడ్డిగారు, వరదాచార్లుగారు, సుందరరాజయ్యంగారు, డి. ఆర్. కృష్ణన్ గారు.

అనంతరము, శ్రీయుత, కల్లూరు సుబ్బారావుగారు రానున్న ఆంధ్రమహాసభ కధ్యక్షులుగ శిఫార్సుచేయబడిరి.

అంతటితో రాత్రి 8 ఘంటలకు కార్యక్రమము ముగిసెను.

ప్రభుత్వముపట్ల అన్యమతములపట్ల ద్వేషమును పురిగొల్పిన నేరము

తిరువనంతపురము, ఏప్రియల్ 5:—

ప్రభుత్వముపట్ల, అన్యమతములపట్ల ద్వేషమును పురిగొల్పువ్యాసమును పత్రికకు పంపిన నేరమునకు అడ్వకేటు ఎ. నారాయణపిళ్లగారికి తిరువాన్కూరు పీనల్ కోడులోని 117, 145 "ఎ" సెక్షనుల ప్రకారము తిరువనంతపురము ఎడిషనల్ సెషన్సుజడ్జి 18 నెలలు విడిఖైదు, 205 జరిమానా లేక 2 నెలలు విడిఖైదు విధించిరి.

ముద్దాయి ఇంకొక వార్తాపత్రికకు వ్రాసిన వ్యాసము సందర్భమున గూడ వేరొక కేసును దాఖలు చేసియుండిరి. ఆ కేసు విచారణను నిలిపివేయుటకు ఉత్తరవు యొసంగవలెనని గవర్నమెంటు ప్లీడరుకోరగా జడ్జి అందులకు అనుకూలముగా ఉత్తరవు ప్రకటించిరి. హైకోర్టులో అపీలు గాని లేక రివిజన్ దాఖలుచేసి, వీరో ఒకవిధముగా ఈ కేసు పరిష్కార మగువరకు రెండవకేసును నిలిపివేయవలెనని జడ్జి ఉత్తరవులో గలదు. (అ. ప్రె.)

కొత్తకోట రాట్నము

శ్రీయుత మోదుకూరి చలమేశ్వర రావుగారిచే కనిపెట్టబడినది

గంటకు వేయిగజముల దారము తీయవచ్చును

పరిశ్రమల మంత్రిగారగు శ్రీయుత గిరిగారిచే కొనియాడబడినది

విజయనగరం, ఏప్రియల్ 4:—

కొత్తకోట కాపురస్తులగు శ్రీయుత మోదుకూరి చలమేశ్వరరావుగారు, వారు తయారుచేసిన రాట్నము నిన్నటిదినము యిక్కడకు తీసికొనివచ్చి, యెన్నికలకై యిచట పనూతేశమయిన విశాఖపట్టణ జిల్లాకాంగ్రెసు సంఘసభలో ప్రదర్శించిరి. దీనియొక్క వ్యాప్తికై చేయగల సహాయము చేయుదుమని చాలమంది జిల్లాకాంగ్రెసు సభ్యులు వాగ్దాన మొసంగిరి. సుప్రసిద్ధ కాంగ్రెసు సేవకులును, జిల్లాకాంగ్రెసు సంఘసభ్యులును అగు శ్రీయుత అధికార్ల జగన్నాథస్వామిగారు దీనికి రు 25 లు విరాళ మొసంగినారు. ఇది కొలదికాలములో భారతదేశ మంతటను వ్యాపించి నూలువడకి జీవించువారికి కోజనకు 0-4-0 కు తక్కువకాని జీవనాధారమును ఇచుకూర్చగలదు. దేశాభిమాను లందరును దీనియొక్క ప్రస్తుత ప్రాథమిక స్థితియందు సర్వవిధముల తోడ్పడుదురని నమ్ముచున్నాను. (ఉ. వి.)

తెనాలితాలూకా గ్రంథాలయ సంఘము

ఒకవిజ్ఞప్తి

ఏప్రిల్ మాసములోగాని, మేమాసములోగాని పైసంఘముయొక్క వార్షికసమావేశముతోపాటు ఏవన తెనాలితాలూకా గ్రంథాలయ మహాజన సభను జరుపవలసియున్నది. ఈతాలూకా మొత్తముమీద 300 మంది సంఘసభ్యులను చేర్పించుటకు కార్యనిర్వాహకవర్గమువారు నిర్ణయించిరి. కార్యసంఘసభ్యులేగాక గ్రంథాలయోద్యమాభిమానులను ఇందుకు పూనుకొననే తప్పత్వరలో పై సంఖ్యను పూర్తిచేయుట కవకాశము కన్పడదు.

కొన్నిఫిర్కాలలో ప్రస్తుతమువనిచేయుచున్న గ్రంథాలయముల చరిత్రలను మేము సంపాదించితిమి. తక్కినఫిర్కాలలోకూడ ప్రస్తుత మచటలనున్న గ్రంథాలయముల చరిత్రలును, పనిలేక మూలబడియున్న భాండాగారముల వివరములును కార్యనిర్వాహకసభ్యులు ఇతర అభిమానుల సహాయముతో వెంటనే సేకరించి పంపగోరుచున్నాము. వార్షికసభలనాటికి తాలూకా గ్రంథాలయోద్యమగత పక్షర చరిత్రను సంఘనివేదికను తయారుచేసి ప్రకటించవలసియున్నందున కార్యవర్గసభ్యులికనైనను త్వరపడి తమ ధర్మమును త్వరలో నిర్వహింతురని నమ్ముచున్నాను.

ఈ తూరి సమావేశములలో తీర్మానములు, అధ్యక్షులు, అహ్వానసంఘాధ్యక్షోపన్యాసములతోపాటు గ్రంథాలయ సేవకులయొక్కగాని అభిమానులయొక్కగాని అనుభవపూర్వకమగువ్యాసంగమును సహిత మేర్పాటు చేయుట బాగుండునని తోచెడిని. అప్పుడే పదిమంది కలియుటవలన ప్రయోజన ముండును. ఒకరి యనుభవముల నొకరు తెలిసికొని పరస్పరము బాగుపడుటకు చక్కని యవకాశమును కుదురును.

పై చెప్పిన వ్యాసంగముల గావించ సెంచువారెవరుగాని ముందుగ తా మేవిషయముపైమాట్లాడసెంచెదరో అవిషయమును మా కార్యాలయమునకు క్రింది చిరునామాకు తెలియజేయుచు వార్షిక సభకు మూడుదినములు ముందుగనే తాము చర్చించు విషయముపై పూర్తి విశ్వాసముగాని క్లుప్తమైన సారాంశమునుగాని ఆహ్వానసంఘము వారికందజేయవలెను. వార్షికసభలోగాని మహాజన సభలోగాని తీర్మానములు వేనిపైన ప్రవేశపెట్టదలచు వారును మూడు దినములు ముందుగనే వారివారి తీర్మానముల క్రింద ఉపపాదకులు ఆమోదకులు సంతకము చేసి ఆహ్వాన సంఘమువారికి అంద జేయవలెను. వార్షికసభలో తీర్మానములు ప్రవేశపెట్టుటకు సంఘ సభ్యులును, మహాజన సభకు వీరితోపాటు ప్రస్తుత మచటలనందున్న గ్రంథాలయ పక్షాలయ ప్రతినిధులును మాత్రమే అర్హులు.

కాన దయచేసి ఉద్యమాభిమానము చొప్పున చందాలను చెల్లించి ముందు సంఘసభ్యులగుటకును, తమతమ ఉత్సాహ, ప్రోత్సాహములచే గ్రంథాలయోద్యమమునకు తగినబలముగలిగించి దాని లక్ష్యమునది చేరుటకును చేతనైన సాయము చేయుదురు గాక.

వివరములకు

పా. నాగభూషణం,
కార్యదర్శి,
తె. తా. గ్రం. సంఘము, సేవాశ్రమము,
పెదపాలెము, గుంటూరు.

శ్రీరామనామక్షేత్రము

అగ్రహారము, గుంటూరు

గుంటూరు, ఏప్రిలు 4:—

మా మందిరమందు జరుగుచున్న అఖండహరినామ సంకీర్తన సందర్భమున 3-4-38 ఆదివారము సాయంకాలము 5 గం. నమ్మాళ్లారిచరిత్ర వైభవమునుగూర్చి శ్రీమాన్ బెల్లంకొండ రాఘవాచార్యులుగారు ఉపన్యసించిరి.

కార్యదర్శి.

ఖైదీలకు సౌకర్యములు

కారాగృహములందు రేడియోలు స్థాపింపబడును

మధ్యపరగణాల ప్రభుత్వపుత్తరువులు

నాగపూరు, ఏప్రిలు 5:—

రాజకీయ ఖైదీలకు ప్రత్యేక సౌకర్యములను కలుగజేయుటకై మధ్యపరగణాల ప్రభుత్వమువారు ఒకబిల్లును శాసనసభయందు ప్రవేశపెట్టియున్నారు. కారాగృహములందు సాధారణఖైదీలకుకూడ యీ క్రిందిసౌకర్యములను కలుగజేయ ప్రభుత్వమువారు తీర్మానించుకొనిరని ప్రకటింపబడినది:—

1. ప్రస్తుతము వేసవికాలమున ఖైదీలకు పప్పు పప్పయి నిలిపివేయబడుచున్నది. ఇట్లుకాక ప్రతిదినము ఖైదీలందరకు పప్పు పప్పయిచేయబడును.

2. ఉదయము ఖైదీలకు చద్దిఅన్నముగాక వేడి అన్నము ఇవ్వబడును.

3. ఒక్కొక్కఖైదీకి రెండుజతల ఉడుపులు సప్లయిచేయబడును. సంవత్సరమున కొక కొత్త జత ఉడుపులు ఇవ్వబడును.

4. ప్రతిఖైదీకి ఒక ఇత్తడిలోటా ఇవ్వబడును.

5. వ్యాయామక్రీడలయందు పాల్గొనుటకు ఖైదీలకు తగు సౌకర్యములు కలుగజేయబడును.

6. తమడబ్బుతో వార్తాపత్రికలు కొనుటకు ఖైదీలకు అనుమతి ఇవ్వబడును.

7. నిర్ణీతకాలములందును నిర్ణీతప్రదేశములందు ఖయిదీలు పొగ తాగవచ్చును.

8. వెండ్రుకల నంటక త్రిరింపవలయునను నిర్బంధము రద్దుచేయబడును.

9. తిరుగుబాటొనర్చినవారికి తప్ప ఇతరులకు జాటీదెబ్బలశిక్ష విధింపబడదు.

10. కారాగృహములందుమరుగుపాయిఖానాదొడ్లు ఏర్పరుపబడును.

11. పెద్ద కారాగృహములందు రేడియోపైరు లేసు సెట్లు స్థాపింపబడును.

12. ఆర్థికసౌకర్యముల ననుసరించి అన్ని కారాగృహములందును క్రమక్రమముగ యంత్రములు నెలకొల్పబడి ఖయిదీలచే కాయకష్టము చేయించుపద్ధతి తప్పింపబడును.

కారాగృహములందు పరిశ్రమలనభివృద్ధిపరచుటకు, రాట్నములపై నూలుతీయుటను ప్రోత్సహించుటకు ఒకనిపుణులసంఘమును ప్రభుత్వమువారు త్వరలో స్థాపింప తీర్మానించుకొనిరి. అంతేకాక ప్రతిఖయిదీ శిక్షాకాలపరిమితిలో రెండు నెలలు తగ్గింప ప్రభుత్వమువారు తీర్మానించుకొనిరి. రెండునెలలకన్న తక్కువకాలముశిక్ష ననుభవింపవలసిన ఖయిదీలందరు విడుదల చేయబడుదురు. సాధ్యమయినంతత్వరలో ఈసంస్కరణము లన్నియు అమలునకు తేబడును.

(యు. ప్రె.)

తిరువాన్కూరులో టెలిఫోను సౌకర్యములు

విద్యుచ్ఛక్తికి ఉపయోగము అధికమగుట

తిరువనంతపురం, ఏప్రిలు 5:—

తిరువాన్కూరు రాజ్యమునందంతయు టెలిఫోను ఏర్పాటులు గావించి ఇండియా ప్రభుత్వపు టెలిఫోను సిస్టమతో దీనిని చేర్చువిషయమై తిరువాన్కూరు ప్రభుత్వము వారికిని, ఇండియా ప్రభుత్వమువారికిని ఉత్తరప్రత్యుత్తరములు జరుగుచున్నవని తిరువాన్కూరు ప్రభుత్వపు విద్యుచ్ఛక్తిశాఖ పరిపాలనానివేదికయందు ప్రభుత్వముగారు తెలుపుచున్నారు. రాజ్యమునందలి ప్రధానగరములలో టెలిఫోను ఏర్పాటులు గావించుటకు ఇండియాప్రభుత్వపు టెలిగ్రాఫు డిపార్టుమెంటునందు పనిచేసిన ఒకఉద్యోగి ప్రత్యేకాధికారిగ నియమింపబడిరి. తిరువాన్కూరులో బ్రాడ్‌కాస్టింగు స్టేషను స్థాపించుటకై స్కీము తయారుచేయబడినదనియు రాజ్యములో ప్రజలు విద్యుచ్ఛక్తిని అధికముగ ఉపయోగించుచున్నారనియు నివేదికయందు సూచింపబడినది. (అ. ప్రె.)

మధ్యపరగణాల మంత్రిని చంపుటకై ప్రయత్నము

హరిజనయువకునిపై కేసు

నాగపూరు, ఏప్రియలు 5:—

న్యాయశాఖమంత్రి జాఫరు హుస్సేను అను ఖైదీని విడుదలచేసినందులకు నాగపూరులో 27 వ తేదీన ఒక పౌరసభ జరిగియుండెను. ఈ సభకు న్యాయశాఖమంత్రికూడ వచ్చియుండెను. సీతారాం గైక్వాడు అను నొక హరిజన యువకుడు ఒక చాకును తనవద్దనుంచుకొని ఈ సభకు వచ్చి న్యాయశాఖమంత్రి వెనుకప్రక్కగ తిరుగుచుండ పోలీసువారు చండేహముపై అరెస్టుచేసిరి. ఆయుధ కాపనము నుల్లంఘించినందులకును హత్యప్రయత్నమొనర్చి నందులకు పోలీసువారు సీతారాంపై కేసుపెట్టిరి. మాజిస్ట్రేటు నిందితుని జామీనుపై విడుదలచేసి మే 5 వ తేదీకి కేసువిచారణ వాయిదావేసిరి. (అ. ప్రె.)

హిందువులు తమ హక్కులను వదలుకొనకూడదు

అల్పసంఖ్యాకుల కోరికలకు మితము లేకుండుట

లక్నో ఒడంబడికకు—సర్కారుగారి ఖండనము

లక్నో, ఏప్రిలు 5:—

హిందూమహాసభ అధ్యక్షులను వి. డి. సవర్కారుగారు నేటిదినము సాయంకాలము లక్నో చేరిరి. వీరికి నగరవాసులు గొప్పస్వాగతమొసగిరి. కన్యాకుబ్జకళాశాల విద్యార్థులు సమర్పించిన సమ్మాన పత్రమునకు ప్రత్యుత్తరమిచ్చుచు సవర్కారుగారిట్లు చెప్పిరి:—

విద్యార్థులు - సైనికశిక్ష

భారతదేశమున వివిధసంఘముల ప్రత్యేకతను అంతమొందించి ఐకమత్యమును వృద్ధిచేయవలయునని మేము ఉద్దేశించుచున్నాము. విద్యార్థులందరు ఇటీవల స్థాపింపబడిన సైనిక కళాశాలయందు చేరి సైనికశిక్ష పొందవలయుననికోరుచున్నాను. ఇది తుపాకుల నుపయోగించువిద్య నేర్చుకొనవలసినసమయము, విద్యార్థులకు చారిత్రికజ్ఞానము లేకన్నను చిక్కులేదు. ఏలయనిన, ఇకమీద విద్యార్థులే చారిత్రికనిర్మాత లయ్యెదరు.

సాయంకాలము గొప్ప ఊరేగింపుతో సవర్కారుగారు అనుచరుల్లా పార్కుకు తీసికొనిపోబడిరి. టిళాయరాజుగారి అధ్యక్షతను పౌరసభ జరిగెను. ఈ సభలో సవర్కారుగారు ఉపన్యసించుచు ఇట్లుచెప్పిరి:— అల్పసంఖ్యాకుల మతము, భాష, విజ్ఞానమును సంరక్షించు విషయమై పూచీ ఇచ్చుటకు హిందువులు సిద్ధముగనున్నారు. కాని ప్రజాప్రతినిధిసంస్థలయందు అల్పసంఖ్యాకులకు తమ జనాభాపట్టియే ప్రాతినిధ్య ముండవలెను. హిందువులు అధికసంఖ్యాకులైనందులకు తమ హక్కులను వదలుకొనవలయునని కోరుట ఎంతమాత్రము న్యాయముగలేదు. అల్పసంఖ్యాకులకు ప్రత్యేకముగ కొన్ని హక్కుల నివ్వవచ్చునుగాని జాతీయాభివృద్ధికి అవాంతరముగనుండు ఏర్పాటులను హిందువులు అంగీకరింపజాలరు. అల్పసంఖ్యాకుల ఆందోళనకు లొంగిపోయి మనము లక్నో ఒడంబడికకు గావించుకొనినట్లే మనదేశమునకు అనర్థము ఏర్పడినది. అల్పసంఖ్యాకుల కోరికలకు మితమున్నట్లు కనపడుటలేదు. (అ. ప్రె.)

క్రొత్త బట్టలువలె
చాలాకాలమునుండును
—వాట్లను ఇంటివద్దనే, సన్‌లైట్ సబ్బుతో
చలువచేయుము.

దానియొక్క శుభ్రతవలనను మేలైన గుణమువలనను తేలికవలనను, సన్‌లైట్ సబ్బు చేతులుకుకూడా సౌఖ్యమైనది.

★

ప్రతిదిన చలవకుకూడ సన్‌లైట్ సబ్బునే వుపయోగించుము. ప్రతిదినము ఉతకదగిన బట్టలను సన్‌లైట్ సబ్బును ఉపయోగించిన క్రొత్తగాను నువాసనతోను నుండును. చక్కగా సబ్బుతో చలవ చేయునప్పుడుమిక్కిలి నురుగులోపులుముటవలన, మీబట్టలు కొంచమైన ముతికి లేక, శుభ్రముగానుండును. సన్‌లైట్ సబ్బుతో ప్రతిరోజు చలవచేయుము.

మీ బట్టలనన్నిటిని, మీయింటివద్దనే; సన్‌లైట్ సబ్బుతో చలువచేయునట్లుచేయుము. అవి చక్కగా చలవ అగుటవలన, మీకు తృప్తికరము. సరళమైన గెట్టిసబ్బుతో బట్టలను చలువ చేయుటవలన, సులభముగా నురుగు నివ్వక పోవుటవలన, వుతికియు, రుద్దియు, శుభ్రపరచవలిసి వచ్చును. సన్‌లైట్ సబ్బు మంచి కందమూలాదుల నూనెలనుండి చేయపడిన దానివలన వుతికియు, రుద్దియు, చెడుపులేకయే ముతికిని యెత్తివేయును గావున సన్‌లైట్ సబ్బుతో చలవచేయబడు బట్టలన్నియు చాలాకాలము అటి రావడముగాక శుభ్రముగాను చలవ అగును. సన్‌లైట్ సబ్బు శుద్ధముగాను మృదువుగాను నుండును. తేలికైన మంచిబట్టలమన్ను రంగుబట్టల చలవకునున్ను పెద్దవాటికిన్ని చాలాసౌకర్యమైనది.

ఇండియాయొక్క జనాభిమానమును పొందిన సబ్బు. ఇండియాలోనే ఇండియా పనివాండ్రచే మంచి కందమూలాది నూనెలనుండి తయారింపబడినది.

గ్రామాల కవ్వియులు సౌకర్యమైన పెట్టలలో కొనుండి పెద్ద పిల్లలు పెద్దలు వాటిని అడుగుము



సన్‌లైట్ సబ్బు

X-S 1272-238A

LEVER BROTHERS (INDIA) LIMITED

TELUGU

ఆర్థిక, వ్యాపారవిషయములు

లండను స్టాక్ మార్కెట్టు

(హా. స్వా. కేబిల్)

లండను, ఏప్రిల్ 5:—

నేటిదినము లండను స్టాకు ఎక్సుఛేంజి మార్కెటునందు ధరలు మందముగ నుండెను. పారిశ్రామిక కంపెనీ వాటాలకు గిరాకీవీర్పడెను. కోలోధర అస్థిరముగ నుండెను.

వాల్ స్ట్రీటు వ్యాపారము స్థిరముగనుండెను.

బంగారు వెండి ధరలు

(అసోసియేటెడ్ ప్రెస్)

బొంబాయి, ఏప్రిల్ 5:—

వెండి 100 తులములకు తయారు	48-11-0	
మెరుగుపరచిన వాణిజ్య (డ్యూటితో)	48-11-0	
వెండి వాణిజ్య ,,	48-10-0	
ఇంగోట్ బంగారు తయారు తం 1-8	34-14-9	
మెరుగుపరచిన వాణిజ్య (డ్యూటితో)	34-14-8	
వెండి వాణిజ్య	34-12-8	
పసరము ఒకతికి	22-11-6	

(హూటరు) లండను, ఏప్రిల్ 5:—

	కడపటి ధర	నేటిధర
వెండిపోయిన	18-7/8	19-1/8
బంగారు	18-7/16	18-5/8
కాన్సుబార్ బంగారం. ఔ.	7 0-0½	7-0-0½

పేరు పెనగలు

పెన్నపురి, ఏప్రిల్ 6:—

కోకమండల్ మిషిన్ తన్ను ప్రెంటి	28.0-0	28-12.0
పేరు పెనగలూరు (ఇంగ్లీషుకాంతి 500 పౌనులు గలది 1-8) ఎస్పెల్లర్		
బ్రాడ్డుటూరు రేటి	44 8-0	
తిరువళ్లూర్ రేటి	రు. 44-8-0	
కొచిలీ అయిల్ (పరంగేణి) జిన్	5-14-0	
అలాయాయూరు కాంతి కొచ్చిరకము 500 పౌనులు గలది ఒక కొలాంబో	55-0-0	
మువ్వలూరు (894 పౌనులు తూకము గల దస్తా) సరంగల్ పరకు స్టాపులేదు		
ఆమదురు (సెంట్ తిరియర్) ఎస్పెల్లర్ ఫర్ ఇంగ్లీషు కాంతి 500 పౌనులు గలది	60-0-0	

(హూటరు) లండన్, ఏప్రిల్ 5:—

కోకమండల్ రకము	కడపటి ధర	నేటిధర
పేరు పెనగ టన్ను 1-8		
,,	9-15.0 మే	9-10 0
	చెల్లించినవి	చెల్లించినవి
,,	9-16-8 జూను	9-11-8
	చెల్లించినవి	చెల్లించినవి

చక్కెర ధరలు

పెన్నపురి, ఏప్రిల్ 6:—

చక్కెర (3 కాంట్రాక్టు పైకి అన్ను 1 8)		
వ్యవసాయ కృష్ణలో పండకాలు	22-2-0	22-12-0
బాగా రకి		26-0-9
వ్యాపార కంపెనీ మధ్యర్ అన్ను		22-12-0
కరకాలాల ఇండియన్ షుగర్		23-1-9

విదేశ ధరలు

(తూటరు ప్రత్యేక కవ్వన)

లండను స్టాక్ యాక్సేంజి రకము

లండను, ఏప్రిల్ 5:—

	కడపటి ధర	నేటిధర
కూపాయిపత్రాలు 5½% పా	72½	72½
కాకి పత్రాలు 4½% పా	74-1/8	74.0/8
కన్సోలు 2½% 1961	100⅞	101⅛
యుద్ధపత్రాలు 4½% 1929	101⅞	102.1/4
కంపెనీలు 4½% 1960/90	112⅝	111¾
కన్సోలు బాండ్లు 4% పా	100⅞	110⅛
బాగ్దాద్ బ్యాంకు ఇ. ఎ. బాండ్ పి.	11½	11
కుస్తంతినా బ్యాంకు పా	6/-	6/-
హాంగ్ కాంగ్ బ్యాంకింగ్ కార్పొరేషన్ పా	87/-	87/-
కేప్ ఆఫ్ గుడ్ హోప్ ఎలక్ట్రిక్ పా	33½	33½

లండను మూరకము

లండను, ఏప్రిల్ 5:—

రకము	కడపటిధర	నేటిధర
లండను - న్యూయార్కు	4.96.59	4.96 59
లండను-పోర్టరికోను	159.18	160 56
,, కెర్లినకు	12 38¾	12.37
,, మాడ్రిడ్	80.00	80.00
,, మాంట్రియల్	4.99-3/8	4.99-5/16
,, అమ్స్టర్‌డమ్	8.96-7/16	8.96-21/32
,, బ్రుస్సెల్సుకు	29.48½	29.50¼
,, మిలాన్	94.35	94.37
,, జురిచ్‌కు	21.64-3/32	21.64-13/16
,, బొంబాయికి	1/6-1/8	1/6-1/8
,, హాంగాయి(కా)	1/0-1/4	1/0½ ‡
,, హాంగాయికి (అ)	1/0¾	1/1 ‡

‡ నామకము

లివర్‌పూల్ దూది

లివర్‌పూల్, ఏప్రిల్ 5:—

	నిన్నటిధర	నేటిధర
మార్చి	4.70	4.67
ఏప్రిలు ,,	4.74	4 71
మే	4.78	4.75
జూన్ ,,	4.83	4 80
జూలై ,,	4.86	4.83
ఆగస్టు ,,	4 89	4.87
సెప్టెంబరు ,,	4.92	4 90
అక్టోబరు ,,	4.93	4 91
నవంబరు ,,	4.95	4.93
డిసెంబరు ,,	4.97	4 95
జనవరి ,,	4.99	4 97
ఫిబ్రవరి ,,	5.01	4.99
మార్చి ,,	5.03	5.01
మే ,,	5.05	5.03
జూలై 1939	5.08	5.06
అక్టోబరు	5.11	5.10
మధ్యస్థరకము మోటరు	4.86	4.80

మార్కెటు నిలకడగా నుండెను.

అమెరికా దూది

లివర్‌పూల్, ఏప్రిల్ 5:—

	నిన్నటిధర	నేటిధర
ఎఫ్. జి. ఎఫ్. మోటరు	8.06	7.97
(అప్లర్)		
మార్చి ,,	5.79	5.74
మే ,,	5.85	5.80
జూలై ,,	5.85	5.80
సెప్టెంబరు ,,	5.90	5.86
అక్టోబరు ,,	5.90	5 86
నవంబరు	5.95	5.90
జనవరి ,,	6.00	5.95
ఎఫ్. జి. ఎఫ్. స్పాట్	5.92	5.82
(గీజ)		
మార్చి ,,	5.62	6.60
మే	5.71	6.68
జూలై ,,	5.71	6.68
సెప్టెంబరు ,,	6 80	6.76
అక్టోబరు ,,	6.80	6.76
నవంబరు ,,	6.84	6.80
జనవరి ,,	6.89	6.85
ఎఫ్. జి. ఎఫ్.	7.11	7.02

మార్కెటు నిలకడగా నుండెను.

న్యూయార్కు దూది

న్యూయార్కు, ఏప్రిల్ 5:—

	కడపటిధర	నేటిధర
మే	8.57	8.53
జూలై	8.63	8.58
అక్టోబరు	8.71	8.67
మధ్యస్థరకము మోటరు	8.63	8.59

అమెరికా

లండను, ఏప్రిల్ 5:—

	కడపటిధర	నేటిధర
కొట్టుతీసినది లండను-మాంచెస్టరు పైకి		
,,	24/7½ ఏప్రిల్ విక్రేతలు	24/1½ విక్రేతలు
,,	24/7½ మే-ఆగస్టు విక్రేతలు	24/1½ విక్రేతలు

మార్కెటు నిలకడగా నున్నది.

లండను భాస్యాయములు

(తూటరు) లండను, ఏప్రిల్ 5:—

రకము, టోకియా	కడపటి	నేటిధర
టన్ను పా	11-17-6 ఏప్రిల్-మే విక్రేతలు	11-15-0 విక్రేతలు
అనుదయగింజలు బొంబాయి టన్ను	11-12-6 ఏప్రిల్-మే విక్రేతలు	11-10.0 విక్రేతలు
బొంబాయి ప్రత్యేకించిన పేరంటేరు		
పొట్టిత్తు నల్లని	5-9.9 ఏప్రిల్ విక్రేతలు	5-5 0 విక్రేతలు
,, పాకిస్థాన్		

శ్రీ కృష్ణా రాజేంద్రమిల్లు నూలుధరలు

మదరాసు, ఏప్రిల్ 6

నం 13½	రు 10 రకములు	పౌ 1 8 కు.	4 0.0
20	20 రకములు	,,	4-10.0
30	30 రకములు	,,	5-10.0
40	40 రకములు	,,	6-12.0

చెన్నపురి ధరలు

చెన్నపురి, ఏప్రిల్ 6:—

మూరకము

టి. సి. రేటు తంతి	పె 18 1/16 డి
టి. సి. రేటు దర్శనము	18 1/16 డి
న్యూయార్కు తంతిమూరకము	18 3/32 డి
అమ్మకము (లండనుకు)	18 3/32 డి
న్యూయార్కు దర్శనము, కొనుగోలు	18 3/16 డి
	18 5/32
బ్యాంకు (కొనుగోలు) 3 నెలల వాయిదా	పె. 18-1/4 డి
,, 6 నెలల వాయిదా	పె. 18-9/32 డి
ఫ్రాన్సు బ్యాంకుల (అమ్మకము) దర్శనము	1130 ఫ్రాంకులకు రు 100
జర్మనీ బ్యాంకుల (అమ్మకము) దర్శనము	91 మార్కులకు రు 100
అమెరికా చాలర్సు బ్యాంకులు(అమ్మకము దర్శనం	రు 2821½ లంకు 100 జాలరులకు
అమెరికా చాలర్సు బ్యాంకు (కొనుగోలు)దర్శనము	రు 262 లంకు 100 జాలరులకు
సింగపూరు చాలర్సు బ్యాంకులకు (అమ్మకము) దర్శనము	రు 157-0-0 లం 100 జాలరులకు
సింగపూరు చాలర్సు బ్యాంకులకు(కొనుగోలు) దర్శనము	రు 152 లం 100 జాలరులకు
బోర్నియో బ్యాంకు (అమ్మకము)	84½
హాంగాయి ,,	33
జపాను బ్యాంకులకు (అమ్మకము) దర్శనము లేక తంతి	రు 100 యెన్ 77¾
జపాను బ్యాంకు (అమ్మకము) దర్శనము లేక తంతి	65 రు 100 యెన్
జపాను బ్యాంకు (కొనుగోలు) తంతి జాబితము	
న్యూయార్కు లండను క్రాస్ 1.59.18	ఫ్రాంకులు పౌను స్టర్లింగులకు
లండను-న్యూయార్కు లండను 4.96.59	పౌను స్టర్లింగులకు

వడ్డీ రేటు

రిజర్వు బ్యాంకు ఆఫ్ ఇండియా వడ్డీరేటు	3%
బ్యాంకు ఆఫ్ ఇంగ్లాండు వడ్డీరేటు	2%
న్యూయార్కు ఫెడరల్ రిజర్వు బ్యాంకు రేటు	1½% ( ) నుండి
బ్యాంకు ఆఫ్ ఫ్రాన్సు రేటు	4% (6 4-1938) నుండి

గవర్నమెంటు పత్రములు

2½% 1948/52 పత్రములు	100-5-0 నుండి
3% మదరాసు ఋణము 1941	103-0-0
3% ఇండియా గవర్నమెంటు 1951-54 పత్రములు	రు 102-6-0 నుండి
3½% ఇండియా గవర్నమెంటు తూకాయి కాని పత్రము	రు 97-9 0 నుండి
3½% ఇండియా గవర్నమెంటు 1947-50 ఋణ పత్రము	రు 105-15-0 నుండి
4% ఋణము 1943	107-14.0 నుండి
4% ఇండియా గవర్నమెంటు 1960-70 ఋణము పత్రము	రు 114-2-0 నుండి
4½% ఇండియా గవర్నమెంటు 1955-60 ఋణ పత్రములు	రు 118-10-0 నుండి
4% ఇండియా గవర్నమెంటు 1959-64 ఋణ పత్రము	రు 104-0-0 నుండి
5% ఇండియా గవర్నమెంటు 1940-43 ఋణ పత్రము	రు 107-0.0 నుండి
5% ఇండియా గవర్నమెంటు 1945-55 ఋణ పత్రము	రు 118-8-0 నుండి
5½% ఇండియా గవర్నమెంటు 1933-40 బాండ్లు	రు 101-15.0 నుండి
3% గవర్నమెంటు ఆఫ్ మైసూరు 1953-61	101-8-0 నుండి
3½% మైసూరు స్టేటు ఋణపత్రము 1951-58	రు 106-1-0 నుండి
4% మైసూరు స్టేటు 1958-68 ఋణపత్రము	రు 112-11-0 నుండి
5% మైసూరు సంస్థానపు 1955 ఋణపత్రములు	రు 134-14-0 నుండి
5½% మైసూరు ప్రభుత్వ 1936 ఋణము	రు 102-0-0 నుండి
6½% మైసూరు ప్రభుత్వ 1940 ఋణము	రు 109-6-0 నుండి
6½% మైసూరు ప్రభుత్వ 1941-51 ఋణపత్రము	114-6-0 నుండి
5% కొచ్చిన గవర్నమెంటు 1948-55 ఋణము	108-8-0 నుండి
3½% తిరువాంకూరు ఋణము 1956-61	నుండి 102 2
3½% కొచ్చిన గవర్నమెంటు 1937	104-2 0 నుండి
4½% మదరాసు గవర్నమెంటు 1957 ఋణము	99-11.0

బొంబయి షేర్ మార్కెటు

(అసోసియేటెడ్ ప్రెస్)

బొంబాయి, ఏప్రిల్ 5:—

నేటిదినము బొంబాయి స్టాకు ఎక్సుఛేంజి మార్కెటునందు వ్యాపారము మందముగ నుండెను. వాల్‌స్ట్రీటు వ్యాపారముకూడ మిగుల మందముగ నుండెను. 3½ వడ్డీ ప్రభుత్వపత్రముల ధరలు స్థిరముగ నుండెను.

ముగింపుధరలు ఈ క్రిందివిధమున నుండెను.

మూరకము

తంతిద్వారా (తయారు)	పె 1-6-3/32
	పె 1-6-3/32
జీమాండు బ్యాంకి బిల్లు	పె. 1-6-7/32
న్యూయార్కు టి. టి.	267¾

ఎక్సుఛేంజీపై బోనస వడ్డీ 1½%

గవర్నమెంటు సెక్యూరిటీలు

3% ఋణము 1941	103-0-0
3% ,, 1951/54	102-9 0
3½ వడ్డీ ప్రభుత్వపత్రములు	98-1-0
3½% ఋణము 1947/50	106-1-0
4% ,, 1948	108-1-0
4% ,, ఋణపత్రము 1960/70	114-4-0
4½% ,, 1955/60	119-2-0
5% ,, 1939/44	103-14-0
5% ,, 1940/43	106-15 0
5½% ,, 1939/40	101-15.0
5% ,, ,, 1945/55	118-4-0
2¾% ,, 1948/52	100-7-0

మిల్లుల వాటాలు

ఆహమ్మదాబాదు అడ్వాన్సు	400-0-0
బొంబాయి కలంకారి	857-8-0
సెంట్రల్ ఇండియా	230-10-0
సెంచరీ	237-8-0
కొలబా	157-8-0
గోకాక్	158-12 0
ఇండియన్ స్లీపింగ్	142-8-0
కోహినూర్	266-4-0
ఫోనిక్స్	248-12-0
మోలాపూరు	1910-0-0
సింప్లక్సు	78-12-0
స్వదేశీ	208-12-0
విష్ణు	1285-0-0

మిశ్రమములు

ఆల్‌కాక్	337-8-0
బెలాపూర్ షుగర్	157 8 0
బొంబాయి, బర్మా	542-8-0
బొంబాయి బ్రూవరీ	192-8-0
బొంబాయి స్టీం	235 0-0
బొంబాయి టెలిఫోన్	40-8 0
బొంబాయి ట్రామ్	128-2-0
బ్రిటిష్ బర్మా పెట్రోల్	8 5-6
సింధియా స్టీంనావిగేషన్ కంపెనీ	17-12-0
స్టీల్ రాజ్	49-8-0
న్యూ ఇండియా ఇన్సురెన్సు	37-12-0
ఆంధ్రవల్లి	1420-0-0
టాటా స్టీల్ (డిఫర్డు)	955-0-0
టాటా ,, (అర్డినరీ)	224-8-0
టాటా కాస్ట్రక్షన్	70-0-0
టాటా హైడ్రో	146-4-0
టాటా పవర్	1336-4-0
ఇండియన్ బరన్ అండ్ స్టీల్	27-4-0
బర్మా కార్పొరేషన్	6-4-0
ఇండియన్ కాపర్	2-8-0

సిమెంటు

అసోసియేటెడ్ సిమెంటు కంపెనీ	120-0-0
టాటాస్టీల్ 6% 1 వ ఋణము	206-4-0
7½% 2 వ ఋణము	172-8-0

బ్యాంకులు

సెంట్రల్ బాంకి	31-0-0
ఇంపీరియల్	1547-8-0
,, (కాంట్రిబ్యూటరీ)	388-2-0
రిజర్వు బ్యాంకు	117-0-0
ఆక్సిజన్ ఎలెక్ట్రిక్ సిటి	
బొంబాయి సుబర్బన్	

బొంబాయి ప్రత్తిధరలు

బొంబాయి, ఏప్రిల్ 5:—

బొంబాయి ప్రత్తిమార్కెటులో బ్రోచ్ ఏప్రియల్-మే ప్రత్తిధర నేడు రు 168-14-0 జూలై ఆగస్టులతో ప్రారంభమైనది.

ధర నిలకడగా ఉండెను. ముగింపుధరలీ క్రింది విధముగా ఉన్నవి:—

	రూ. అ. పై
బ్రోచ్ ఏప్రిల్-మే	157-12.0
,, (జూలై-ఆగస్టు)	161-8-0
ఉప్రా (మార్చి)	
,, మే	142-8-0
,, జూలై	144-4-0
బెంగాలు (మార్చి)	
,, మే	122-10-0
,, జూలై	123-14-0
బ్రోచ్ (ఏప్రిల్-మే)	
,, ,, అత్యల్ప ధర	164-0-0
,, అత్యధిక ధర	161 8 0

కలకత్తా షేర్ మార్కెటు

(అసోసియేటెడ్)

కలకత్తా, ఏప్రిలు 5:

నేటిదినము కలకత్తా స్టాకు ఎక్సుఛేంజి మార్కెటునందు జనపనార వాటాల ధరలు స్థిరముగ నుండెను. జొన్న వాటాలధరలు మందముగ నుండెను. తేయాకు వాటాలకు గిరాకి లేకుండెను. ప్రభుత్వపు సెక్యూరిటీల ధరలు స్థిరముగ నుండెను.

ముగింపుధరలు ఈ క్రిందివిధమున నుండెను.

గవర్నమెంటు సెక్యూరిటీలు

3½% గవర్నమెంటు పత్రములు	98-1-0
3% 1951/54 సంవ ఋణము	102-13-0
3½% 1947-50 సంవ ఋణపత్రము	106-5-0
5% 1945/55 సంవ ఋణము	118-4-0
5% 1989/44 సంవ ఋణము	104-2-0

బ్యాంకి వాటాలు

ఇంపీరియల్ (కొంతవరకు చెల్లించినవి)	388-0-0
రిజర్వు బ్యాంకు	116-0-0

దూది వాటాలు

ఎల్ జిన్ మిల్లు	121-0-0
కిశోరాం	7-4-0

జొన్నగనుల వాటాలు

బెంగాల్	302-0-0
బుర్రాకూరు	18 6-0
ఫీనిక్స్ మెయిన్	9-6-0
ఈస్టు ఇండియా	22-0-0
ఈక్విటబుల్	34-4-0
సియర్ సోల్	4-0-0
సౌత్ కరన్‌పుర	4-11-0
టాల్‌బర్	1-4-0
వెస్టు జమూరియా	25 8-0

నారమరల వాటాలు

అక్లాండు	151-0-0
బార్నాగూరు	119-0-0
బిర్లా	16-4-0
క్లైవ్	20-12-0
జగాదా	42.12.0
హుకుంచంద్	91-0-0
కంకనార	334-0-0
లాన్సుడౌన్	141-0-0
నేషనల్	20-6-0
ప్రెసిడెన్సీ	8-6-0

మిశ్రమములు

బర్మా కార్పొరేషను	6-4-0
ఇండియను కాపర్	2-8-0
రోడీషియా కాపరు	1-10-0
డాల్మియా సిమెంటు (అర్డినరీ)	8-8-0
,, ,, (ప్రిఫర్డు)	87-0-0
,, (డిఫర్డు)	2-7-0
ఫ్రాంకు రాస్	5-0-0
రావల్పిండి ఎలెక్ట్రిక్	24-0-0
సూజపోర్ పూరు విద్యుచ్ఛక్తి	6-10-0
హుకుంచందు స్టీలు	9-0-0
ఇండియా వరన్	27-4-0
ఇండియనుస్టీలు పైప్ ప్రొడక్సు	273-0-0
టమార్ ధూబి ఇంజనీరింగు	65-0-0
మార్టిన్ అండ్ కంపెనీ	1-3-0
స్టీల్ కార్పొరేషను	5-6-0
,, ,, (ప్రిఫర్డు)	77-8-0
టి. వి. కార్పొరేషను	3-0.0
ఇండియన్ కేబిల్సు	11-4.0
ఇండియన్ నేషనల్ పరుకన్	8-12-0
టొమాటాస్ ఇండస్ట్రీస్	21-0-0
వాల్చర్డ్ ట్రాన్సుపోర్టు	1-8-0
మూలధనాలు	1-1-0
టిటాఘర్ పేపరు	165-0-0
హుకుమయూన్ ప్రాపర్టీ	7-8-0
విజ్జపూర్ జమీందారీ	83-0-0
బులాండు	11-3-0
కారు కంపెనీ	11-8-0

తేయాకు వాటాలు

విశ్వనాథ్	25-6-0
గిల్లీకరి	22-8-0
నంబులునాది	6-4-0

డిబెంచరులు

3% కలకత్తా పోర్టుట్రస్టు	99-11-0

మద్రాసు మార్కెటు రిపోర్టు

(6-4-1938)

స్వదేశీ మిల్లునూలు ధరలు

	రు. అ. పై
30 నెంబరు ఇండియా నూలు (5 పౌనుల కట్ట) మధుర మిల్లులు	రు. 6-9.0
60 నెం॥ నూలు (5 పౌనులకట్ట) మధుర మిల్లు	5-3-0
40 ,, (5 పౌనులకట్ట) కోయం బత్తూరు మిల్లు	3-4-0
32 నెం॥ ఇండియన్ నూలు (5 పౌనులకట్ట) మధుర మిల్లు	స్టాపులేదు
30 నెం నూలు (5 పౌనులకట్ట) ,, మధుర మిల్లు	2-14-0
20 నెం॥ నూలు (10 పౌనులకట్ట) ,, మధుర మిల్లు	4-10-0
,, గోకాక్ మిల్లు	

ఇత్తడి రాగిలేకుల ధరలు

ఎల్లో మెటల్ షీట్స్ "డిటోమాస్"	164-0-0
ఎ. సి. సి.	168-0-0
రాగిలేకులు(బారజ) 1-8 రు	216-0-0

లోహములు:—పౌనులధర నిలకడతో నున్నను స్థానికమార్కెట్టు పరపడై యున్నది. ముద్రాసులో యీ వారాంతపు ఖరీదులకుగుటకు కారణ మేమనగా బొంబాయినుండి తక్కువధరతో బంగారము దిగుమతి యగునని నిరీక్షింపబడు చున్నది.

సిమెంటు ధరలు

గిల్లండం ("చెయ్యి" బ్రాండు)	
సీపా 1-8	9-2-0
,, 24 పౌను బస్తా 1-8	2-4-0 2-6-0
టార్ మినార్ బ్రాండ్ పోర్టుమాండ్	
సిమెంటు 112 పౌను బస్తా 1-8 రు	2-2-0
నీలగిరి బ్రాండ్ కోయంబత్తూరు	
సిమెంటు మూట 112 పౌనులు	2-2-8

పదునుచేసిన తోళ్ల ధరలు

అవుతోలు (8-8-½) అవ్ కంట్రీ	రు 0-8-9 టు 0-9-0
పదునుచేసిన అవుతోలు అవ్ కంట్రీ	
(7-7½) ,,	రు 0-8-9 టు 0-9-4
,, (5½-5¾) ,,	0-10-3 టు 0-10-6
,, (8-8½)	రు 0-8-9 0-9-3
పదునుచేసిన (5½-5¾)	రు 0-10-6 టు 0-10-9
కుమవాడ (7-7½)	రు 0-8-9 టు 0-9-3
గేదెతోలు (10 పౌ 12)	రు 0-6-3 టు 0-6-9
(రకం) టు	0-9-0 తేలిక 0-9-9
గేదెదూడతోలు	రు 0-10-6 టు 0-10-
ఆవుదూడతోలు	రు 0-15-6 టు 1-0-0

పదునుచేసిన మేకచర్మములు

5½/6 ప్రైమాస్	రు 1-9-6 టు రు 1-11-0
ప్రైమ్స్ మేలురకము	రు 1-7-6 టు 1-8-6
7/8 ప్రైమ్స్	రు 1-8-0 టు రు 1-9-0
7/8 ప్రైమ్స్ మేలు	రు 1-7-6 టు 1-8-6
9/10 ప్రైమ్స్	రు 1-8-6 లు టు రు 1-9-6
8జతున్న	రు 1-4-0 లు నుండి 1-8-0 లు వరకు

పదునుచేసిన గొర్రెచర్మములు

సూపర్ ప్రైమ్స్	రు 1-7-6 నుండి 1-9-0
కిండిగల్ మీడియం	రు 1-7-6 లు నుండి రు 1-9-0
8జతున్న	రు 1-2 0 లు నుండి రు 1-4-0

మదరాసు బంగారు వెండి ధరలు

పెన్నపురి, ఏప్రిల్ 6:—

పవరను 1-8 (తోరధర)	22-12 6
పవరను 1-8 (చిల్లర ధర)	23-13 0
మింటుబార్ గోల్డు తులము 1-8(రేటి)	34-12 0
,, (బొంబాయి తిరిగి)	34-13 6
గోల్డుమోహరు తులము 1-8	34-6 0
నీరుపెండి తులము 100-8 రేటి	48 15-0
వెండి (వెండిటి వాణిజ్య) బొంబాయి తిరిగి	50-2-0
వెండి తులము 1-8	0 2-6

రైల్లు రాకపోకలు

మద్రాసు సెంట్రలుస్టేషను

బండ్లపేరు		బయలు దేరువేళ	వచ్చు వేళ
కలకత్తా మెయిలు	రా.	8 10	ఉ. 8 10
గ్రాండ్‌ట్రంకుఎక్స్‌ప్రెసు	ఉ.	8 0	సా. 5 37
పూరీ పాసింజరు	రా.	8 45	ఉ. 10 15
కావలి పాసింజరు	మ	12 40	మ. 2 40
బొంబాయిమెయిలు	రా.	9 0	ఉ. 5 55
బొంబాయి ఎక్స్‌ప్రెసు	ఉ.	8 40	సా. 4 55
జాజుపూరు పాసింజరు	ఉ.	9 25	సా. 3 25
రేణిగుంట పాసింజరు		—	ఉ. 9 40
రేణిగుంట పాసింజరు		—	రా. 9 15
ఇంగ్లాండు మెయిలు	రా.	9 50	ఉ. 6 10
ఇంగ్లాండు ఎక్స్‌ప్రెసు	మ.	1 0	మ. 1 50
ఇంగ్లాండు పాసింజరు	ఉ.	6 50	రా. 7 50
ఇంగ్లాండు పాసింజరు	రా.	9 40	ఉ. 5 30
తోలాగుట పాసింజరు	మ.	1 5	మ. 1 30
కాట్పాడి పాసింజరు	సా.	5 30	—
అరక్కోణం పాసింజరు	సా.	6 30	—
కొచ్చిన్ ఎక్స్‌ప్రెసు	రా.	7 25	ఉ. 6 20
మలబార్ ఎక్స్‌ప్రెసు	రా.	8 16	ఉ. 7 25
నీలగిరి ఎక్స్‌ప్రెసు	రా.	9 15	ఉ. 6 25

జి. ఎస్. ఆర్. (ఎగ్మూరుస్టేషను)

ఇంజోసిలోను ఎక్స్‌ప్రె	రా.	9 0	ఉ. 6 55
మైసూరు పాసింజరు	ఉ.	7 10	రా. 7 5
కడపలాకు పాసింజరు	సా.	3 35	ఉ. 11 3
తిరువేంద్రం ఫాస్టు	రా.	9 35	ఉ. 6 5
తిరుచినాపల్లి పోర్టులు	రా.	10.20	ఉ. 5 15
తిరువేంద్రం ఎక్స్‌ప్రెసు	రా.	48 25	ఉ. 6 55
కడుపోట్టై ఫాస్టు	ఉ.	11 35	మ. 2 45

(కొనసాగును.

ప. గోదావరిజిల్లా కాంగ్రెసుసంఘము

కార్యనిర్వాహక సంఘపుఎన్నికలు

(స్వకీయవిలేఖరి)

ఏలూరు, ఏప్రిలు 5:—

ప. గోదావరిజిల్లా కాంగ్రెసుసంఘ అధ్యక్ష కార్యదర్శులూ, కార్యనిర్వాహకవర్గము యొక్కయూ ఎన్నికలు నేటిసాయంకాలము జరిగియుండెను.

ఈ ఎన్నికలు ఈ నెల 3 వ తేదీని జరుగవలసియుండినను, కొన్ని పోలింగులలో జిల్లాకాంగ్రెసుసభ్యుల ఎన్నికల సందర్భమున దౌర్జన్యము జరిగియుండుటవలన, ఎన్నికలు నిలుపుదల చేయబడి మరల జరుపవలసివచ్చుటచేతనూ, ఆ ఎన్నికల ఫలితములు 3 వ తేదీకి ప్రకటించుటకు వీలుకానందున ఈ ఎన్నికలు నేటివరకూ నిలిచిపోయియుండెను.

గొట్టిపాటి బ్రహ్మయ్యగారి రధ్యక్షత వహించుట

నూతనముగా జిల్లాకాంగ్రెసు ఎన్నుకొనబడిన తరువాత ఇదే ప్రథమసమావేశము. జిల్లాకాంగ్రెసు సభ్యుల ఎన్నికలలో అచటచట దౌర్జన్యము జరిగియుండుటవలన, నేటి ఎన్నికలలో కూడ అట్టివి జరుగవచ్చునను యుద్దేశముతో ఆంధ్రరాష్ట్ర కాంగ్రెసుసంఘాధ్యక్షులు శ్రీ డాక్టరు పట్టాభి సీతారామయ్యగారు స్వయముగావచ్చి యీ ఎన్నికలు జరిపించెదమని ప్రకటించిరిగాని వారు కలకత్తాలో నిలిచిపోవలసి వచ్చుటవలన వారిస్థానే అం. రా. కాంగ్రెసు ప్రధానకార్యదర్శిగారైన శ్రీ గొట్టిపాటి బ్రహ్మయ్యగారు బ. దరునుండివచ్చి అధ్యక్షుని ఎన్నికమాత్రము జరిపియుండిరి. ఎన్నికలలో శాంతికాపాడుటకు పోలీసులసహాయము కోరబడెను. గాని ఎన్నికలు బహుప్రశాంతముగా జరిగియుండెను.

సమావేశము పరిగా 5 గంటలకు ప్రారంభింపబడెను. సమావేశములోనికి సభ్యులనూ, పత్రికా విలేఖరులనూ తప్ప ఇతరులు రాపింపబడలేదు. సంఘమొత్తము సభ్యులసంఖ్య 151 లో 142 మంది సభ్యులు హాజరైరి.

జిల్లాకాంగ్రెసు సంఘాధ్యక్షుని ఎన్నిక

సమావేశము ప్రారంభింపబడగనే జిల్లాకాంగ్రెసు సంఘాధ్యక్షుస్థానమునకు, సోషలిస్టుపార్టీ తరపున వెనుకటి కాంగ్రెసు సంఘాధ్యక్షుడు అల్లూరి సత్యనారాయణగారి పేరునూ, డాక్టరు ముల్పూరి రంగయ్యగారి పేరునూ, అఫిషియల్ కాంగ్రెసుపాలిసీగల వారితరఫు అభ్యర్థి కొమ్మారెడ్డి ఆంజనేయులుగారి పేరునూ, సభ్యులచే ప్రతిపాదింపబడి ఆమోదింపబడెను.

దీనిపై ఓటింగు ప్రారంభింపబడుటకుముందు సభ్యులలో నొకరైన రె. మండేశ్వరశర్మగారు, ఈ మన్గురు అభ్యర్థులపై ఓట్లను తీసికొనుటలో మొదటి వోటింగులో అందరినక్క తిక్కవ ఓట్లు వచ్చినవారిని పట్టీలోనుండి తొలగించి, మిగిలిన ఇరువురి అభ్యర్థులకు మరల ఓట్లు తీసికొని అందు గెలిచినవారిని అధ్యక్షుణ్ణిగా ప్రకటింపవలెనని గోరిరి. శ్రీపరిమాచుసేని వెంకటనారాయణగా రాపిధానమున కాక్షేపణదెల్పుచూ, మువ్వురు అభ్యర్థులూ పోటీచేయగా వారిలో ఎవరికధికసంఖ్యాకమైన ఓట్లు వచ్చునో వారే ఎన్నుకొనబడినట్లు ప్రకటింపబడవలెనని దెల్పుచూ, అందులకుదాహరణగా, ఈమువ్వురు అభ్యర్థులే రాష్ట్ర కాంగ్రెసు ఎన్నికల సందర్భములో పదరు సంఘకార్య నిర్వాహకవర్గమునకు పోటీచేసి రనియూ, అపుడు ఆత్యధికముగా ఓట్లువచ్చిన శ్రీ కొమ్మారెడ్డి ఆంజనేయులుగారే ఎన్నుకొనబడిరనియూ దెల్పిరి. అధ్యక్షులైన బ్రహ్మయ్యగారు, వెంకటనారాయణగారి వాదనే అంగీకరించుచూ తమ నిర్ణయ మొసంగిరి.

అనంతరము మన్గురు అభ్యర్థుల మధ్య నూబాలెటువిధానమున పోటీజరుగగా శ్రీ కొమ్మారెడ్డి ఆంజనేయులుగారికి 82 ఓట్లునూ, అల్లూరి సత్యనారాయణగారికి 42 ఓట్లునూ, డాక్టరు ముల్పూరి రంగయ్యగారికి 18 ఓట్లునూ వచ్చియుండెను. అందువలన శ్రీ కొమ్మారెడ్డి ఆంజనేయులుగారు అధ్యక్షులుగా ఎన్నుకొనబడినట్లు శ్రీ బ్రహ్మయ్యగారు ప్రకటించిరి. తరువాత ఎన్నికలు శ్రీ ఆంజనేయులుగారే జరిపించిరి.

ప్రధానకార్యదర్శి ఎన్నికలు

అటు పిమ్మట ప్రధానకార్యదర్శి పదవికి శ్రీ ముచుగంటి జగన్నశాస్త్రిగారిపేరునూ, శ్రీ రెబ్బాప్రగడ మండేశ్వరశర్మగారిపేరునూ ఉపపాదింపబడెను. అందు శ్రీ జగన్నశాస్త్రిగారికి 92 ఓట్లునూ, మండేశ్వరశర్మగారికి 48 ఓట్లునూ వచ్చుటచే జగన్నశాస్త్రిగారు ఎన్నుకొనబడిరి

సంయుక్తకార్యదర్శుల ఎన్నిక

అటుతరువాతి సంయుక్తకార్యదర్శి లిరువురి స్థానములకు శ్రీయుతులు భూపతిరాజు బాపిరాజు, కొమ్మారెడ్డి సూర్యనారాయణగార్లిరువురు ఎన్నుకొనబడిరి.

కార్యసంఘసభ్యుల ఎన్నిక

1. బుద్ధిరాజు రాజగూడణరావు, 2 విశాల వీరభద్రరావు, 3 అబ్బిరెడ్డి ముత్యాలరావు, 4 నడింపల్లి సూరవరాజు, 5 పోపూరి పేరాజు, 6 దాట్ల వెంకట నరసింహరాజు, 7 గొదవర్తి సుబ్బన్న, 8 అడపా నరసయ్య, 9 గడా రఘునాయకులు, 10 అడ్డాల అరవాల, 11 మాగంటి సీతారామచౌదరుగార్లు పోటిలేకుండగనే కార్యనిర్వాహక సంఘసభ్యులుగ ఎన్నుకొనబడిరి.

జిల్లాకాంగ్రెసు సీరకుబోర్డు ఎన్నిక

అడ్డేపల్లి సత్యనారాయణ, కోదూరి కృష్ణరావు, దాట్ల తిరుపతిరాజు, పెక్కలపు వీరయ్యచౌదరి నారాయణరాజు గార్లు సివిసు బోర్డు సభ్యులుగా ఎన్నుకొనబడిరి.

ఆంధ్రమహాసభాధ్యక్షత

తుంగభద్రలో జరుగనున్న ఆంధ్రమహాసభాధ్యక్షపదవికి మల్లిపూడి పల్లంరాజుగారి పెన్నుకొనవలెనను తీర్మానము ఏకగ్రీవముగా నామోదింపబడెను.

సేము రాత్రి 11 గంటలకు సభ ముగిసినది. గొట్టిపాటి బ్రహ్మయ్యగారికి వందనములు తెలుపబడెను.

లేఖలు

నర్సాయపాలెం సెక్షను కాలువ

(ఆంధ్రపత్రికా సంపాదకులకు)

అయ్యా!

కయికలూరు తాలూకాలోని నరసాయపాలెం సెక్షను కాలువల మరమ్మతు నీటి యిబ్బందులను గురించి అప్పుడప్పుడు ప్రకటించెడి జాబులను జూచితిని.

ఎన్ని జాబులవర్తపత్రికలలో వ్రాసినను ప్రయోజనము కనిపించుటలేదు.

మా యిబ్బందులు తీరునట్లు గాని, మాకింక నీటివసతి కల్గునట్లుగాని కన్పించుటలేదు.

డి. పి, డబ్లియు వాక్ ఎన్ని అర్జీలు పంపుకున్నను ఎన్ని పర్యాయములు స్వయముగ మనవి చేసుకొన్నను మా కోదన మరణ్య రోదన మగుచున్నది. ఈ కాలువలు ప్రతి సంవత్సరము మొదటి నుండి చివరవరకు పూర్తి త్రవ్వు తవ్వనే గాని పీకరాదు. ఈ విషయమును అధికారులకు చెప్పిన వారికి తవ్వు అనే విషయమే నచ్చదు. మరియొక విధమున ఈ ప్రాంతమునకు వారు నీరు సప్లయి చేయుచూంటారు. రి మొదలింగు స్కీముకన్న ప్రతి సంవత్సరమును త్రవ్వునట్లు శాశ్వత ఏర్పాటు వుండిన మాకు ఈ నీటికరువు తీరగలదనిన్న అట్లు ఒకసంవత్సరము మరమ్మతుచేసిన ఎడల మీకే అందలి విషయము స్పష్టపడగలదనిన్నీ ఈ సెక్షను కాలువల క్రింద అందరు రయితులము ఈ పం॥ ఇరిగేషన్ కాన్ఫరెన్సుసందర్భమున ఎస్సెక్యూటివ్ యింజనీరుగార్కి స్వయముగ మనవిచేసుకొనిఉంటిమి. ఈవేసు అట్టి త్రవ్వు ఏర్పాటుచేసెదమని చెప్పియుండిరి గాని యింతవరకు ఏమియూ జరిగించినట్లు కన్పింపదు. సాగుకాలము సమీపించుచున్నది. తిరిగి వ్యవసాయకాలమునకుమాయిబ్బందులు ఎట్లుండనున్నవోనని మిక్కిలి ఆదుర్దాపడుచున్నాము.

ఈ మధ్య మంచినీటి యిబ్బందికి ప్రత్యేకము వంతుచేసి నీరుపంపినను ఈ సెక్షను కాలువలైన, శాతవల్లి రామవరం, నరసాయపాలెం కాలువలకు 3, 4 మైళ్లుదాటి క్రిందనున్న మిగతమైళ్లకు ఒక్కసారి అయినను నీరురాలేదు. కాలువలు తడువకపోవలేదు. మాయిబ్బంది మాకరువు అట్లనే వుండి. యిప్పుడైనను శ్రీ ఎగ్జిక్యూటివ్ యింజనీయగారు యీ కాలువలు వెంటనే తవ్వించుయేర్పాటు చేయించనియెడల పకాలమున యీ ప్రాంతీయపభూములు సాగుగాక నీటిమంపులకు లోనై రైతులు తీరనికష్టముల పాలుగావలసి వచ్చును.

ప్రతివర్షరము వెనుకపాలై మంపులవల్ల నష్టపడు భూములకు ఎంతడబ్బయినను రిమిషనిచ్చుటకు వినియోగించుటకంటె యీ 3 కాలువలు 3 వేలరూపాయలు ఖర్చుపెట్టి త్రవ్వించుచుండిన విశేషలాభమును రైతులకు విశేషసౌఖ్యమును జరుగగలదు. ప్రతిమీటింగునందును ప్రతిఅధికారి వద్దను పెట్టుకొనుమొరయే ఇది.

కాంగ్రెసు మంత్రులు వచ్చినపిదపకూడ యీ కష్టములు నాకు తప్పకపోవుట మా దురదృష్టము ఇంచుమించుగా తెల్గుజిల్లాలన్నియు పర్యటనము పట్టి అన్నిప్రాంతముల కష్టనిష్ఠురములను స్వయముగ జూచిన మంత్రివర్యులకు, గుంటూరు జిల్లా, పశ్చిమగోదావరిజిల్లా స్వయముగ తిరిగి భీమవరం, యెనమదుర్రు కాల్వ లోపర ప్రాజెక్టులను పరిశీలించిన రిపిన్యూ, పబ్లికువర్కు మంత్రివర్యులకు మధ్యనుండి ములకలతోను నీటికరువుతోను మాడుచున్న మా తాలూకామాట జ్ఞాపకము రాకుండుట, మాదేవలెనని ఊహఅయినను కలగకుండుట మా దరిద్రమునకు దురదృష్టమునకు నిదర్శనముగాని వారిలోపముగాదు.

యిప్పుడయినను ఘనతవహించిన మద్రాసు మంత్రులు మా తాలూకాను మాయిబ్బందులను విని స్వయముగజూచి మా కష్టములను సాధ్యమైనంత వరకు తగ్గించెదరుగాకయని ప్రార్థించుచుంటిమి. లక్షలు రిపిమనిచ్చుటకంటె కొన్ని వేలతో అట్టి యిబ్బందిరాకుండ చేయుట వారి విశ్వుక్త ధర్మమున వీరలకష్టములబాప కంకణముగట్టుకొన్న మంత్రివర్యులు మా మొరలువిని మా తాలూకా ప్రజలకు తగిన విధమున సహాయము చేయుదురుగాకయని ప్రార్థించుచుంటిమి. ఈ ఒక్క శ్వాసనేకాక యిట్టి యిబ్బందులతో బాధపడు గ్రామములు ఈ తాలూకాలో యింకా పెక్కుగలవు. వాటివిషయమై మరియొక పర్యాయము వ్రాయగలము.

పండ్రంగి భాస్కరరావు.

డిస్మిసుకాబడిన ప్రభుత్వోద్యోగులు-అసహాయోద్యమము

(ఆంధ్రపత్రికాసంపాదకులకు)

1921 సంవత్సరమున దేశీయమహాసభవారి ప్రత్యేక సమావేశపు తీర్మానానుసారము అసహాయోద్యమమున దేశక్షేమావసరమునుగుర్తించి పిలిచినతోడనే దేశనాయకుల యుద్బోధనల నమ్మి హృదయపూర్వకముగ బహిరంగముగ పాల్గొని పూర్ణత్యాగములతో తమ ధర్మముల నెరవేర్చిన వారలలో వంశపరంపరాగత హక్కులుంగల గ్రామోద్యోగస్థులును, నియమితహక్కులుంగల ప్రభుత్వోద్యోగులును గలరు. ఈవర్గమున ఉద్యమమున పాల్గొనినట్లుకూడ కొందరు అనుమానింపబడిరి. ఉభయులను తమయుద్యోగములనుండి తొలగింపబడి ప్రభుత్వమువారిచే బాధనొందిరి.

అప్పటినుండియు వీరు యథాశక్తిని ప్రజాసేవలో నిమగ్నులయి యనేకవిధముల జైళ్లకువెళ్లియు, కొంపగోడులమ్ముకొని నిరాధారులయి కుటుంబములెల్ల అల్లల్లాడుచుండ పలుకష్టములకు లోనయ్యు కాంగ్రెసు ఆదేశానుసారము తమ జీవితముల ధారవోయుచునే యున్నారు.

రాష్ట్రపరిపాలనలో కాంగ్రెసువారు ప్రవేశించుటతోడనే తమతోటియోధులకు తగినస్థానపరిహార మిప్పించెదరను ఆశతో వీరందరును కాంగ్రెసు మంత్రివర్గమునకు జిల్లా, రాష్ట్రీయ కమిటీలద్వారాను, శాసనసభ్యులద్వారాను, స్వయముగను తమదరఖాస్తులను పంపుకొనియుండిరి.

ఇందు గ్రామోద్యోగీయులు శ్రీప్రధాన, రిపిన్యూమంత్రిగార్లవద్దకు డెప్యుటేషన్లు వగైరాలు జరిగిందిన ఫలితముగ వారిలో కొలదిమందిని మాత్రమే నియమింపకు పునరుద్ధరించినట్లును, కొందరిదరఖాస్తులు పూర్తిగా నిరాకరించినట్లును శాసనసభా చర్యావివరములద్వారా తెలియుచున్నది. వారివిషయమైకూడ గవర్నమెంటువారు తటస్థధోరణితో నాలోచించుచున్నట్లు కనుపట్టదు.

అసలీ సమస్యాపరిష్కారమునకు గడంగినపుడు, రాజకీయముగ బర్తరఫుకాబడిన ఉద్యోగవర్గమునే మినహాయించిరో తెలియకున్నది. ఐనను శ్రీయుత దేశభక్తకొండా వెంకటప్పయ్య పంతులు, గద్దె రంగయ్యనాయుడు, కళా వెంకటరావుగార్లు మొదలగు ఎస్సెంబ్లీసభ్యులును, ఆంధ్రరాష్ట్ర కాంగ్రెసు సంఘాధ్యక్షులగు డాక్టరు పట్టాభిసీతారామయ్యపంతులుగారు, దేశనాయకులలో శ్రీ సర్దారు గొల్లపూడి సీతారామశాస్త్రిగారును శాసనసభలలో పలువు వెలువలనూ కొంతవరకు కృషిచేయుచున్నారు. తత్ఫలితముగ సెట్టికేలకు బాధితులకు నీయుద్యోగీయుల విషయమున కూడ విచారించుటకు మంత్రివర్గమువారు పూనుకొనిరి. ఈవిషయమై శ్రీ సర్దారు గవర్నమెంటువారికి సభ్యపరచవలసియుండెను. వారు కోరియు, వెలలోలదని ఉత్తరప్రత్యుత్తరములు జరిపియు పెద్దలచే సిఫారసులు చేయుంచియున్నప్పటికి ని తవరకు పూర్తిఫలితము తేలకపోగా ఏమచ్చువాని కండ్లనీరు తుడచినట్లు ఏవో వినారించినను పూర్తి న్యాయము జరుగకుండుట శోచనీయము.

పేరికి ధర్మబద్ధమైన పరిహారము కలుగనియెడల అయ్యది కడుంగడు శోచనీయమును, కాంగ్రెసు గౌరవము నేమాత్రము నిలుపుండింపచేయజాలకపోవుటయే గాక కాంగ్రెసు సంస్థయందు గల ప్రజానమ్మకము భంగము వాటిల్లగలదని నమ్ముచున్నాము. ముందు రాబోవు ఘట్టముల పీరలయిక్కట్టులే యుదాహరణములు కాగలవు.

ఈ సమస్యా పరిష్కారములో కాంగ్రెసు మంత్రివర్గమునకును, ప్రభుత్వపు భాయపు ఉద్యోగస్థులకును పరిహసు దృక్పథము కలుగలేదని భయ మనుచున్నది.

ఇట్టిసమయమున బాధితులగు నీయుద్యోగులందరును వ్యక్తిగతమైన మనవులు బంపుటతో తృప్తిచెందక సమష్టిచర్యకు పూనవలసియున్నది. ఇందులకై వీరల నందరకు ప్రత్యేక సమావేశము నేర్పాటుచేసి ముందు కార్యక్రమము నాలోచింపవలసి యున్నది. అట్టి యేర్పాటు విషయమై ముందు ప్రకటింపబడును. ఇందులకు పర్యవిధముల తోడ్పడుటకు శ్రీయుత గొల్లపూడి సీతారామశాస్త్రిగారు వాగ్దానము చేయుటకుభరసూచకము.

ఈలోపుగ రాజధాని మొత్తముగ కనీసము ఆంధ్రదేశమున నిట్టి ప్రభుత్వోద్యోగీయులే యే శాఖలలో నేరిధముగ నుద్యమముల పాల్గొన్నదియు, ఇవు దేవిధముగ నష్టపరిహారములకై శ్రీ గవర్నమెంటువారిని కోరినదియు తత్ఫలితముగ వారివల్ల నేమి జవాబువచ్చినదియు మొదలగు పూర్తి వివరములు తెలుపుచూ వారి ప్రస్తుత వయసున్ను పూర్తి అడ్రసుతో ఖర్చులకుగాను ఒక రూపాయతో "కాశీరాజు యోగానంద లక్ష్మీనరసింహారావు సి/ఒ గుంటూరుజిల్లా ఖద్దరుసంఘం గూంటూరు".

చిరునామాకు పంపకోరుచున్నాము. ఇందుపై వారి యభిప్రాయముల కూడ పత్రికా ముఖమున చెల్లడింప ప్రార్థితులు.

ఈ విషయమును జిల్లా కాంగ్రెసు సంఘమును, రాష్ట్రసంఘమువారును చేకొని తమకు జవాబుదారియగు కాంగ్రెసు ప్రభుత్వమువారికి నచ్చచెప్పి ఈ సమస్య తృప్తికరముగ పరిష్కారము చేయించి కాంగ్రెసు ప్రతిష్ఠను కాపాడవలసియున్నది. కాంగ్రెసుని నమ్మిన దీదేశసేవకుల రక్షణభారము వహించవలసినది రాష్ట్రకాంగ్రెసు సంఘమువారిదయ యున్నదని హెచ్చరించుచున్నాము. త్వరలో చర్యగయికొని అవసరమైనయెడల అఖిలభారత కాంగ్రెసుకార్యనిర్వాహక వర్గమువారి యోచనలోనికి దీనిని తీసికొని పోవలయును. మరీ అవసరమైన యెడల మహాత్మునికిగూడ నివేదింపవలసియున్నది.

ఆంధ్రదేశమునగల పత్రికాధిపతులును, ప్రజానాయకులును, ప్రజాసంస్థలును ఈ యుద్యమమునకు తోడ్పడ ప్రార్థించుచున్నాము. ముఖ్యముగ కాంగ్రెసు వాసనసభా సభ్యులనును ఉభయ శాసనసభలలో నొకబిల్లును ప్రవేశపెట్టి తోటి దేశసేవకులకు కలిగిన కష్టముల తొలగింపచేయరలెనని మనవి చేయుచున్నాము.

కాశీరాజు యోగానంద

లక్ష్మీనరసింహారావు,

చిత్తజల్లు వేంకటాచలపతిరావు,

గుంటూరు, 4—4—38.

గుంటూరు జిల్లా కాంగ్రెసు సంఘము

నూతన కార్యనిర్వాహకవర్గపు ఎన్నికలు

(స్వకీయవిలేఖరి)

గుంటూరు, ఏప్రిల్ 5:—

గుంటూరుజిల్లా కాంగ్రెసు నూతన సభ్యుల సమావేశము 3 వ తేది మధ్యాహ్నము 2 గంటలకు గుంటూరు కనకరత్న హాలులో శ్రీ గౌసుబేగ్ సాహెబుగారి అధ్యక్షతను జరిగెను. నూతన అధ్యక్షుని ఎన్నికతో రాత్రి 8 గంట లగుటచే సభ చాలించబడెను. తిరిగి నిన్నటిరోజు మధ్యాహ్నము 11 గంటలకు సమావేశమై యీదిగువ వారు నూతన కార్యనిర్వాహక వర్గమునకు అధిక సంఖ్యాకులచే ఎన్నుకొనబడిరి. ప్రధానకార్యదర్శి శ్రీయుత పుకుంబాక శ్రీరాములుగారు (జిల్లాబోర్డు మెంబరు) సహాయకార్యదర్శులు శ్రీయుతులు మేకా కోటిరెడ్డి, లావు అంకమ్మగార్లు.

కార్యనిర్వాహకవర్గమునకు 80 మంది పోటీ చేయగా యీదిగువ 11 మంది అధికసంఖ్యాకులచే ఎన్నుకొనబడిరి.

1. దేశభక్తకొండా వెంకటప్పయ్య, 2. గొల్లపూడి సీతారామశాస్త్రి, 3. అన్నాప్రగడ కామేశ్వరరావు, 4 కాసు బ్రహ్మానందరెడ్డి, 5. వాసిరెడ్డి చంద్రశేఖరం, 6 జి. వి. పున్నయ్యశాస్త్రి, 7. రాపర్ల శివరామకృష్ణయ్య, 8. చిర్రా రామిరెడ్డి, 9. పెలికోలు సీతారామయ్య, 10. నుండ్లి ఆదినారాయణ, 11. కుడితిపూడి సత్యనారాయణగార్లు.

సివిక్ బోర్డునకు 7 గురు పోటీచేయగా, యీదిగువవారు యెన్నుకొనబడిరి.

1. ధారా గోపాలశాస్త్రి, 2 కల్లూరి చంద్రమౌళి యం. యల్. ఏ., 3. వావిలాల గోపాలకృష్ణయ్య, 4. మంతెన వెంకట్రాజు, 5. కాసు వెంకటరెడ్డిగార్లు.

రాయలసీమలో జరుగనున్న ఆంధ్రమహాసభకు అధ్యక్షులుగా శ్రీయుతులు మల్లిపూడి పల్లంరాజు, కల్లూరి సుబ్బారావు, అల్లూరి సత్యనారాయణరాజుగార్ల పేర్లు సూచించగా, శ్రీయుత మల్లిపూడి పల్లంరాజుగారు అధికసంఖ్యాకులచే యెన్నుకొనబడిరి.

అభివందనములు

యిందివరలో జిల్లాకాంగ్రెసుకు కార్యదర్శులుగా నుండి పనిచేసిన వారికి శ్రీఅభివందనములను శ్రీయుత జి. వి. పున్నయ్యశాస్త్రిగారు సభవారి తరపున అర్పించిరి. అల్లాహోఅక్బరు అను జయజయధ్వానములతో రాత్రి 12 గంటలకు సభ సమాప్తిచేయబడెను.

అందమైన తెల్లని పండ్లే

ఆమె లావణ్యమునకు కారణము

కోల్‌గేట్ పద్ధతివలన ఆమె తన నోటిని సువాసనగా నుంచుకొనును.

మీరుగూడ మీ పండ్లు పరిశుభ్రముగా నుండి ప్రకాశించుటకు నోరు సువాసనగా నుండుటకు క్రిందిమాదిరి చేయుము.

పండ్లు తోముటకు కోల్‌గేట్ పద్ధతి

ఉదయము రాత్రి కోల్‌గేట్ డెంటల్ క్రీము వాడుచు పైపండ్లను దిగువకును, క్రిందిపండ్లను పైకిని దవడపండ్లు గుండ్రముగాను, బ్రషుతో తోముకొని కడిగివేయుము. కొంచెము కోల్‌గేట్ వాలకమీద రాచి నీళ్లు పోసికొని బాగుగా పుక్కిలించి తుడుచుకొనుము.

ఈ కోల్‌గేట్ పద్ధతి మీ పండ్లకు క్రొత్తగా కాంతికలుగజేయును. చిగుళ్లను బలముగాను ఆరోగ్యముగాను నుంచును. పొడరు కావలసినచో, కోల్‌గేట్ టూత్ పౌడరు గూడ కోల్‌గేట్ డెంటల్ క్రీముతలెనే మంచిఫలితములనొసంగును

కోల్‌గేట్ 5

ఫలితముల నొసంగును.

1. పండ్లను అందపరచును
2. పూర్తిగా శుభ్రపరచును
3. చిగుళ్లను బలపరచును
4. నోటిదుర్వాసనపోగొట్టును
5. మంచివాసనకలుగజేయును

డబుల్ సైజు 14 అణాలు
మామూలు సైజు 8 అ.
మధ్యసైజు 4 అణాలు

593.EL

Frices apply to Port Cities only



క్రొత్తగా ఫ్రెంచివారిచే కనిపెట్టబడినది.

ఇంజక్షనులతో అవసరములేకుండ ఎటువంటికఠినస్థితిలో నున్న సహా మేహమునుగూడ పోగొట్టును. ఇండియా, బర్మా, సిలోన్ దేశములకు సోల్ యేజంట్లు, French Medical Depot, Ltd., P. B. No. 655, Bombay. మద్రాసు యేజంట్లు:

అప్పా అండ్ కో., 286, వైనాబజారురోడ్.



పరిశుభ్రమై ఆరోగ్యకరమయిన తాతాస్ కొబ్బరినూనె

1/4 పా. 1/2 పా. 8 పా. 86 పా. సీలుడబ్బాలలో అమ్మబడును.



అనుమానముగా నున్న రకము కొబ్బరినూనె వాడద్దు. తరచు అది మలినముగా నుండి ఆరోగ్యమును చెరచును.

తాతాస్ కొబ్బరినూనె మంచి మలబార్ కొబ్బరినుండి చేయబడును. అది జాగ్రతగా వడపోయబడి పరీక్షింపబడును. దాని పరిశుభ్రత నాణ్యతనము గ్యారంటీ చేయబడును.

తాతా ఆయిల్ మిల్సు కంపెనీ, లిమిటెడ్.,
తాతాపురం - బొంబాయి.

TATA

టాంకో సేల్సు డిపో,
19-5, వానియర్ వీధి,
మద్రాసు.



1938-39 సంవత్సరపు కంట్రాక్టుకు ఐ. యస్. డి. వారిచే అంగీకరింపబడినది.

మద్రాసులో సోల్ యేజంట్లు:—
పి. నటేశన్ అండ్ కో, లిమిటెడ్,
123, పూనమల్లి హైరోడు, మద్రాసు.
మాడర్న్ యెలెక్ట్రికల్ హౌస్, మైసూరుపాల్, బెంగుళూరు.

WHEN YOU USE

ORIENT fans

MADE IN INDIA

కలకత్తా ఎలెక్ట్రికల్ మాన్యుఫాక్చరింగ్ కంపెనీ, లిమిటెడ్
మేనేజింగ్ యేజంట్లు:—దయారాం అండ్ సన్స్,
4, లాయిడ్స్ రేంజి, కలకత్తా. Telegram: "RIENTO"

కర్నూలు మండల కాంగ్రెసు సంఘము

కార్యనిర్వాహకవర్గపు యెన్నికలు

(స్వకీయవిలేఖరి)

కర్నూలు, ఏప్రిల్ 4:—

క్రొత్తగా యెన్నకొన్న కర్నూలుమండల కాంగ్రెసు అధ్యక్షు, కార్యదర్శుల, కార్యనిర్వాహకవర్గసభ్యులను యెన్నకొనుటకుగాను నిన్న సాయంత్రము కర్నూలునందు దుబ్బా శేషిరెడ్డి గారి అధ్యక్షతక్రింద సమావేశ మయ్యెను.

ఈ మండల కాంగ్రెసు చరిత్రలోనుండు యే కాంగ్రెసుసంస్థ అధికార సమావేశమునకున్న నూటికి నూరుమంది సభ్యులు వచ్చియుండిరి. నిన్నమాత్రము కర్నూలుజిల్లా అన్ని ప్రాంతముల నుండి ఈ సంవత్సరము యెన్నకొనబడిన జిల్లా కాంగ్రెసుకమిటీ సభ్యులందరూ వచ్చి మండల కాంగ్రెసుకార్యనిర్వాహకవర్గపు యెన్నికలయందు పాల్గొనిరి.

సభ్యులందరు ఖద్దరుచే ధరించిరి.— పూర్వపు మండల కాంగ్రెసు అధ్యక్షుడైన దుబ్బా శేషిరెడ్డిగారే యెన్నికలజరుపు నిమిత్తం అధ్యక్షత వహించిరి.

జిల్లాకాంగ్రెసుకమిటీసభ్యులు కానివారి నెవ్వరిని యెన్నికలజరుగు హాలులోనికి రానివ్వలేదు.

అధ్యక్షస్థానమునకు శ్రీ నాయకంటి శంకరరెడ్డిగారు యమ్. యల్. సి. (జిల్లాబోర్డు ప్రెసిడెంటు) దుబ్బా శేషిరెడ్డిగారు పోటీచేసిరి.

ఎన్నికల జరగబోయేముందు అధ్యక్షుని అనుమతిపైన పి. రంగారెడ్డిగారు ఈ సమావేశము పరిధియైనది కాదనియూ, కంభంతాలూకాలో జిల్లా కాంగ్రెసుకమిటీ 4-గురి సభ్యుల యెన్నికలజరుగ లేదనియు, జిల్లాలోని అన్నిస్థానములకు యెన్నికల జరుగనిది జిల్లాకాంగ్రెసు సమావేశము జరుగగూడదనియు, ఆ స్థానములకుకూడ యెన్నికల జరిగినతరువాత, జిల్లాకాంగ్రెసుకమిటీ సమావేశముజరుపుట సమంజసమైనదనియు, అడ్జర్న్ మెంటు తీర్మానము నుపపాదించెను.

అంతట అధ్యక్షుడు ఆస్థానమునకు తరువాత యెన్నికలు జరుగునధియూ, ఆ నలుగురుసభ్యులు యీ యెన్నికయందు పాల్గొనకపోవుట శోచనీయమే ననియు, ఆంధ్ర కాంగ్రెసుకమిటీవారి అనుమతిపైనే యీ యెన్నికలు జరుగుచున్నదని చెప్పిరి. రంగారెడ్డిగారి అడ్జర్న్ మెంటు తీర్మానము పరిధియైనదికాదని త్రోసిపుచ్చిరి.

తరువాత అధ్యక్షునియెన్నిక జరుగును సభ్యులందరూ వోటుచేసిరి.

వోట్లను లెక్కించగా యీ క్రిందివిధముగా వోట్లు మార్చెను. దుబ్బా శేషిరెడ్డిగారు 37 ఓట్లు. నాయకంటి శంకరరెడ్డిగార్కు 84 ఒకవోటు ఇన్ వాలిడయ్యెను.

హర్షధ్వనులు చెలరేగ అధ్యక్షుడు దుబ్బాశేషిరెడ్డిగారు జిల్లాకాంగ్రెసునకు అధ్యక్షులుగా యెన్నుకొనబడినరని ప్రకటించిరి.

టి. వి. నరసింహమూర్తిగారు, జి. వెంకటరెడ్డి ఎం. ఎల్. ఏ. (నంద్యాల)గారిని వోడించి ప్రధానకార్యదర్శి యయ్యెను.

చంద్రా వెంకటరెడ్డిగారిని కోశాధికారిగా ఏకగ్రీవముగా యెన్నకొనబడెను.

వి. సుబ్బారెడ్డి ఏ. రంగారెడ్డిగార్లను సంయుక్తకార్యదర్శులుగా పోటీలేకుండగనే ఎన్నకొనబడిరి.

ఈ క్రిందివారిని జిల్లాకాంగ్రెసుకమిటీ కార్యనిర్వాహకసభ్యులుగ ఏకగ్రీవముగ ఎన్నకొనబడిరి.

శ్రీ స్వామి నారాయణానంత, ఆర్. బలరామసింహ (నంద్యాల), ఎస్. మహబూబ్ సాహెబు (ఆళ్లగడ్డ), టి. నారాయణస్వామి నాయుడు, సై. వెంకటరెడ్డి, జి. కె. గిరిరావు (కర్నూలు) సై. పెదవెంకటస్వామి, టి. కృష్ణమూర్తి, ఎస్. నాగప్ప ఎం ఎల్. ఎ. (కర్నూలు అబ్బులుగనీసాహెబు.

కర్నూలు మునిసిపలుబోర్డుకు యీక్రిందివారి పోటీలేకుండ ఎన్నకొనబడిరి.

కందుల వోబులరెడ్డి, స్వామి నారాయణానంద, జి. కె. శ్రీ గిరి రావు, వి. లక్ష్మీరెడ్డి, బి. కృష్ణమాచారి.

పారిశ్రామిక ప్రదర్శనము

కరాచీ, ఏప్రియల్ 4:—

కరాచీలో ఈనెల పారిశ్రామిక ప్రదర్శనమును జరుప ఉద్దేశించిరి. కరాచీ మునిసిపలు కార్పొరేషనువారు నిన్నటి రాత్రి సమావేశమై ప్రదర్శన సన్నాహమునకు గాను నలుగురు సభ్యులను ఉపసంఘముగా నియమించిరి.

(అ. ప్రె.)

మోటారు ప్రమాదము

కరాచీ, ఏప్రియల్ 4:—

జర్మనీ వర్తకుడు లెవిగారు భార్యతోగూడ నిన్నటి సాయంకాలము మేరీపూరు రోడ్డున మోటారుకారులో వస్తుండగా మూలతిరుగుడున కారు తల్లక్రిందైనది. కారులోనున్నవారు బైటికి బహిరీయబడిరి. లెవిగారికి తలపైన, ముఖముమీద గాయములు తగిలెను. శ్రీమతి లెవిసతిగారికి శరీరమున అక్కడక్కడ స్వల్ప గాయములు తగిలెను. (అ. ప్రె)

రాజమండ్రి ప్రార్థన సమాజము

డైమండుజ్యూబిలీ ఉత్సవము

(స్వకీయవిలేఖరి)

రాజమండ్రి, ఏప్రియలు 4:—

కీ॥ శే॥ రావుబహద్దరు కందుకూరి వీరేశలింగం పంతులుగారిచే 1878 సంవత్సరములో స్థాపింపబడిన రాజమహేంద్రవర ప్రార్థనసమాజ షష్టిపూర్తి ఉత్సవములు యీ నెల ఒకటి, రెండు, మూడు తేదీలలో జయప్రదముగా జరుపబడినవి. పరుషులు ప్రముఖులు ఉత్సవములో పాల్గొనిరి.

ఒకటరతేదిని, సంవత్సరాది పండుగ దినమున సమాజసభ్యులూ, యితరపట్టణములనుండి వచ్చిన ప్రముఖులు, కీ॥ శే॥ వీరేశలింగంపంతులుగారి కాలమునాటి ఆచారము ననుసరించి, సారంగధర మెట్టమీద ఉదయము 6 గంటలకు ఫలహారములను తీసికొనిరి అచ్చటనుండి 6-30 గంటలకు బయలుదేరి సంకీర్తనముతో ప్రార్థనసమాజమునకు జేరిరి.

ప్రార్థనమందిరమున చెన్నపురి వాస్తవ్యులగు యం. వెంకటప్ప బి. ఏ. గారు ఈశ్వరోపాసనను జేసిరి.

నాటి ఉదయము వీరలకు అన్నదానము చేయబడెను. నాటిసాయంకాలము 6గంటలకు ఇన్నీసుపేటలోని, వీరేశలింగ శిలావిగ్రహమునుదగ్గర బహిరంగసభజరిగెను. ఈసభకు డాక్టరు వేమూరి రామకృష్ణారావుగా రధ్యక్షత వహించిరి. అధ్యక్షులు తమ ప్రారంభోపన్యాసములో ఆంధ్రదేశమున స్థాపింపబడిన మొదటి బ్రహ్మసమాజము "జయమహేంద్రవర ప్రార్థనసమాజమే యనియు, దీనిని స్థాపించినవారు ఆంధ్రపితామహులగు కీ॥ శే॥ వీరేశలింగం పంతులుగారనియు, వారు చేయు పనులకు మకుటమే మూలాధారమని యీ సంస్థాపకులవల్ల తేటతెల్లమగుచున్నదనియు, నుడివిరి.

తరువాత ప్రార్థనసమాజ కార్యదర్శియగు కంభంపాటి రామశాస్త్రిగారు గత 60 సంవత్సరముల నివేదికను క్లుప్తముగా చదివి వినిపించిరి. 1881 లో కీ॥ శే॥ పెద్దిబొట్ల వెంకటప్పయ్య, రావగ్ల వెంకటసుబ్బారావు, బసవరాజు గవర్రాజు, రెబ్బాప్రగడ పాపయ్యగార్లు సభ్యులగానుండిరనియు, 1891 లో శ్రీ వీరేశలింగం పంతులుగారు పురమందిరమును నిర్మించిన పిమ్మట అచ్చటనే ప్రతి ఆదివారము ప్రార్థనలు జరుగుచుండెననియు, రాజమహేంద్రవర ప్రార్థనసమాజపక్షమున "సత్యసంవర్ధిని" యను నొక మాసపత్రిక ప్రకటింపబడుచుండెననియు నుడివిరి. 1890 లో కనపర్తి శ్రీరాములుగారు, గోలేటి కనకరాజుగారు, పత్తిరాజు మృత్యుంజయరావుగారు, పెద్దాడ సాంబశివరావుగారు, బాబు శ్యామసుందరరాజు గురుగారు మొదలగువారు సమాజసభ్యులగానుండి శ్రీ పంతులుగారి నాయకత్వమున ప్రార్థనసమాజమును, సత్యసంవర్ధినిపత్రికను మిక్కిలియుత్సాహముతో నడుపుచుండిరనియు నుడివిరి. 1893 సంవత్సరములో చిలకమర్తి లక్ష్మీనరసింహంగారు ప్రార్థనసమాజములో చేరిరనియు, పరిశుద్ధ జీవనమునుగురించియు, ఈశ్వరమతమును గురించియు, లక్ష్మీనరసింహముగా రనేక యుపన్యాసములను గావించిరనియు నుడివిరి. సమాజవార్షికోత్సవ సందర్భమునను, అన్నదాన విషయమునను సారంగధర మెట్టమీద ప్రార్థనల విషయములోను కీ॥ శే॥ రెబ్బాప్రగడ పాపయ్యగారు అతిశ్రద్ధాసక్తులతో పనిచేయుచుండెడివారనియు నుడివిరి.

1897 లో ప్రార్థనమందిర మొకవిధముగా కట్టబడినదనియు, దీనినే 1917 లో కీ॥ శే॥ పంతులుగారు పెద్దదిగా చేరినియు నుడివిరి.

తరువాత రాయసం వెంకటశివుడు, వి. పి. రాజు, గూడపాటి సత్యనారాయణమూర్తి, రొక్కం బాలకృష్ణారావుగారు, చిలకమర్తి లక్ష్మీనరసింహం, కనపర్తి శ్రీరాములగార్లు మొదలగు వారుపన్యసించిరి.

పిమ్మట క్రొవ్విడి కాశీపతిగారు కొన్నిపద్యములను చదివిరి.

నాటిరాత్రి "రత్నకుటి" లో సమాజసభ్యులకును, అతిథులకును కంభంపాటి రామశాస్త్రిగారు విందునొసంగిరి.

రెండవరోజున చితంతు శరణాలయములో కామరాజు హనుమంతరావుగారు ఈశ్వరోపాసనను జరిపిరి. డాక్టరు వేమూరి రామకృష్ణారావుగారు ధర్మప్రసంగమునుజేసిరి. నాటి సాయంకాలము 4 గంటలకు ప్రార్థన మందిరములో గోష్ఠి జరిగెను. సత్యం, శివం, సుందరంనుగురించి ఆకురాతి చలమయ్యగారు గోష్ఠిని ప్రారంభించిరి గోష్ఠిలో కనపర్తి శ్రీరాములగారను, రాయసం వెంకటశివుడుగారును, తదితరులను పాల్గొనిరి.

నాటి సాయంకాలము వీరేశలింగపురమందిరములో బహిరంగసభ జరిగెను. ఈసభకు చెన్నపురివాస్తవ్యులగు రావు బహద్దరు యం. వెంకటప్ప బి. ఏగారు అధ్యక్షత వహించిరి. సభాపతిని ఎరుకపరచుచు వెంకటప్పగారిది మంచుపూరనియు, కీ॥ శే॥ కె. రంగారావుగారి శిష్యవర్గములోనివారనియు, అసిస్టెంటు కమీషనరు ఆఫ్ పోలీసుగానుండి పించను తీసికొనినరనియు, మంచిభక్తునియు కంభంపాటి రామశాస్త్రిగారు నుడివిరి.

సభలో డాక్టరు వేమూరి రామకృష్ణారావుగారును, శ్రీమతి జ్ఞానాంబగారును వుపన్యసించిరి

జాంజిబారు లవంగములు

వర్తకులకు జరిమానా

అహమదాబాదు, ఏప్రిల్ 5:—

బొంబాయినుండి జాంజిబారు లవంగములను తీసుకొనివచ్చి, స్థానిక మార్కెటులో విక్రయించిన వర్తకులకు ఇద్దరికి మహాజన్‌వారు చెరి రు 1-4-0 జరిమానా విధించిరి. మహాజన్‌వారు లవంగముల స్టాక్ పంగతి తెలుసుకొనుచున్నారు. జాంజిబారు లవంగములపై నిషేధమును కాంగ్రెసు తొలగించేటంతవరకు లవంగముల అమ్మకము లేకుండ చేయవలెనని వీరి ఉద్దేశము. (అ. ప్రె.)

ఆంధ్రదినోత్సవములు

రేపల్లె

గుంటూరు జిల్లా బోర్డు అధ్యక్షుడు శ్రీ పాతూరి సుబ్బయ్యచౌదరిగారి అధ్యక్షత క్రింద గత ఉగాది పండుగనాడు రేపల్లెలో బహిరంగ సభ జరుపబడెను. మద్రాసు శాసన సభలందు భాషాప్రయుక్త రాష్ట్రములఅవశ్యకమను సిద్ధాంతము అంగీకరింపబడినందులకు సభవారు సంతసము తెలుపుచూ, శీఘ్రతరలో ఆంధ్రరాష్ట్రమును నిర్మించులాగున మద్రాసు ప్రభుత్వమువారు ఇండియా కార్యదర్శికి సిఫార్సు చేయవలెనని కోరుచూ తీర్మానము గావింపబడెను.

పాట్నా ఆంధ్రసంఘము

పాట్నా, ఏప్రిలు 2:—

పాట్నా ఆంధ్ర సంఘము వారు కూడా ఆంధ్రదినోత్సవమును జరిపి ప్రత్యేక ఆంధ్రరాష్ట్రము త్వరలో నిర్మింపవలెనని ప్రభుత్వమును కోరుచూ తీర్మానమును గావించిరి.

జయపూరులో సభ

కోరపుట్ జిల్లా ఆంధ్ర సంఘము యాజమాన్యమున ఏప్రిలు 1 వ తేదీని శ్రీ జి. రామదాసుపంతులు బి. ఏ. గారి అధ్యక్షతను ఆంధ్రదినోత్సవము జరిగెను. తెలుగు ప్రాంతము లన్నిటిని ప్రత్యేక ఆంధ్రరాష్ట్రముగా నిర్మింప వలెననియు, అందు జయపూరు, పర్లాకిమిడి, బరంపురములను కూడా, తిరిగి ఆంధ్రరాష్ట్రమునకే చేర్చవలెననియు కోరుచూ తీర్మానము గావింపబడెను.

నాటిరాత్రి చితంతు శరణాలయము బాలికలు పారుపూరునుండి వచ్చిన వారలకు ఆతిథ్యమొసంగిరి.

మూడువదినమున ఉదయము 8 గంటలకు శ్రీదేవులపల్లి కృష్ణశాస్త్రిగారు గీతోపాసనము జరిపిరి. శ్రీమతి జ్ఞానాంబగారు ధర్మప్రసంగమును గావించిరి.

మధ్యాహ్నము 11 గంటలకు యితరగ్రామములనుండి వచ్చినవారలకు "కత్తిపాటి"లో భోజనమును యేర్పాటుచేసిరి.

భోజనానంతరముదేవులపల్లికృష్ణశాస్త్రిగారు రఘుపతి వేంకటరత్నం నాయుడుగారు మొదలగు వారిసమక్షమున "ఆంధ్రమహిళ" అనువ్యాసమును చదివిరి. కీ॥ శే॥ కందుకూరి రాజ్యలక్ష్మమ్మగారే ఆంధ్రబ్రాహ్మణస్త్రీలకు ఆదర్శకులు స్త్రీయనిరి.

సాయంకాలము 4½ గంటలకు శ్రీపంతులుగారి సమాధివద్దనుండి నగరసంకీర్తనము, సన్నాయివాయిద్యముతో బయలుదేరెను. పంతులుగారి శిలావిగ్రహమువద్దమీదుగా పోయి శ్రద్ధాఘట్టము వద్ద ఆగెను. అచ్చట పెద్దాడ రామస్వామిగారధ్యక్షతక్రింద బహిరంగసభ జరిగెను. ఈసభలో కె. కళ్యాణస్వామిగారును, బాలదేవు వీరనారాయణదేవులుగారును, దేవులపల్లి కృష్ణశాస్త్రిగారును యుపన్యసించిరి.

నాటిరాత్రి పెద్దాడ సుందరశివరావుగారింట విందుతో ఉత్సవములు ముగిసెను.

ఖర్చులక్రింద స్థానికఅభిమానులు 55 రూపాయలను, సర్ ఆర్. వెంకటరత్నం నాయుడుగారు యేబదిరూపాయలను నిచ్చిరి. మూడుదినములు మాడుకరపత్రములను విరివిగా పంచిపెట్టిరి.

గౌ॥ మేజస్ట్రేటులు

సింధుప్రభుత్వ వైఖరి

కరాచీ, ఏప్రియల్ 4:—

గౌరవనీయ మేజస్ట్రేటులను నియమించు విధానమును వెంటనే రద్దుచేయవలెనని సింధు ప్రభుత్వమువారు ఉత్తరవు చేసినటులు తెలియుచున్నది. గౌరవనీయ ప్రత్యేక మేజస్ట్రేటులు కొన్ని తావులందుగలరు. ఈ స్థానములకు క్రొత్తవారిని నియమించేటంతవరకు ప్రాంతవారినే ఉంచెదరు. (అ. ప్రె.)

వ్యాయామక్రీడలు

బైటన్ కప్ హాకీ పందెములు

భారతదేశ మంతటనుండి జట్టు పోటీ చేయుట

కలకత్తా, ఏప్రిలు 5:—

బైటన్ కపు హాకీ పందెములు యీ వత్సరము అత్యంత ఆకర్షణీయముగ నుండునని చెప్పవచ్చును. పేరెన్నికగాంచిన అన్ని జట్లు భారతదేశ మంతట నుండి యీ పందెములందు పోటీ చేయుచున్నవి. ఇప్పటికి మదరాసు రాజధానితప్ప, తతిమ రాష్ట్రము లన్నిటి నుండి హాకీ జట్లు దరఖాస్తులు అందజేసి యున్నవి. మదరాసు జట్టువారు కూడా పోటీ చేయుటకు యత్నపడు చున్నారు. ఇప్పటికి యీ క్రింది జట్లు తమ దరఖాస్తులను అందజేసి యున్నవి. (1) సంసార్పూరు స్పోర్టింగు అసోసియేషను (జలంధరు) (2) లూసిటానియన్స్ (బొంబాయి) (3) జబ్బల్పూరు స్పోర్టింగు క్లబ్బు (4) కే. పి. కాలేజి (అలహాబాదు) (5) యంగ్ మెన్సుక్లబ్బు (రాంపూరు సంస్థానము) (6) మణిపూరు సంస్థానపు జట్టు. (7) ఝాన్సీమోధుల. (8) పిండిదాద్నేఖాన్స (రావల్పిండి) (9) గిడ్నీక్లబ్బు. (10) బ్రదర్సు క్లబ్బు (లాహోరు) (11) ఆకేమనల్ క్లబ్బు (డిల్లీ) (12) ఫరిదూరు స్పోర్టింగు అసోసియేషను (13) అల్బర్టు యూనియను (రాజషాహి) (14) కాప్రేమేస్సు (లక్నో) (15) జిల్లాస్పోర్టింగు అసోసియేషను (మీరట్) (16) లెలెగ్రో యూనియను (ఫరిద్పూరు).

రేపు సాయంకాలములోగా యీ క్రింది జట్టు పోటీచేయునని ఎందబడుచున్నది. భోపాలజట్టు మద్రాసు హాకీ సంఘము, న్యూస్టార్ క్లబ్బు డిల్లీ, వారి, డక్కా, ఆమార్టిటోలా డక్కా బాచిలర్స యూనియను డక్కా, అలిఘర్ ముస్లిము విశ్వవిద్యాలయపు జట్టు.

ఈ క్రింది స్థానికజట్లు పోటీచేసియున్నవి బి. యన్. రైల్వేజట్టు (ఖరగపూరు) మహమ్మదీయ స్పోర్టింగుజట్టు మోహన్ బాగన్ అతెలిటిక్ క్లబ్బు ఇ బి రైల్వేజట్టు కలకత్తా కస్టంసుజట్టు.

* * *

ఆగాఖాన్ హాకీ పందెములు

బొంబాయి, ఏప్రిలు 5:—

ఆగాఖాన్ హాకీ పందెములలో బొంబాయి కస్టంసుజట్టు బొంబాయి నగరజట్టును 4-2గోలులతో ఓడించెను. కస్టంసుజట్టును సహజసామర్థ్యముతో ఆడెను, నగరజట్టు అత్యంతనిపుణతతో ఆడుచూ చక్కగ పోరు సాగెను.

* * *

నందకర్ణిగిన్నె ఫుట్‌బాల్ పందెములు

బొంబాయి, ఏప్రిలు 5:—

నందకర్ణిగిన్నె ఫుట్‌బాలు పందెములలో ఫ్రెండ్స యూనియను జట్టు దక్షిణకనరా (సి) జట్టును 4-0 గోలులతో ఓడించెను. (అ. ప్రె.)

బళ్లారి జిల్లాబోర్డుమందిర శంకుస్థాపన

బళ్లారి, ఏప్రిల్ 4:—

బళ్లారిజిల్లాబోర్డు కార్యాలయము నుంచుటకు రూ 29,000 ఖర్చులో నిర్మింపబడుచుండెడి నూతన మందిరమునకు శంకుస్థాపన మహోత్సవమును, జిల్లాకలెక్టరైన ఇ. సి. ఉడ్డుదొరగారు నేడు జరిపిరి.

జిల్లాబోర్డు అధ్యక్షులైన మహాబలేశ్వరప్పగారు ఉడ్డుదంపతులకు స్వాగత మొసంగి, పూలమాలాలంకృతులుగా చేసిరి.

అల్పాహారముతో సమావేశము ముగిసెను. (స్వ. వి.)

నోటీసు

మద్రాసు కార్పొరేషను

సదరు అక్టుయొక్క 129-ఏ సెక్షన్ అనుసరించి ప్రకటనలమీద పన్ను విధించుటను గూర్చి 1936 సం॥పు 10 వ అక్టుచే సవరింపబడిన 1919 సం॥పు మద్రాసు సిటీ మునిసిపల్ 4 వ అక్టు సెక్షన్ 98 ఏ (2) ప్రకారము బహిరంగపు నోటీసు.

ప్రజలకు యిందుమూలముగా తెలియపరచునదేమన, 1938 మార్చి 15 వ తేదీన జరిగిన మీటింగులో దిగువ దాఖలా షెడ్యూలు లోప్రకారము ప్రకటన ప్రదర్శనములకు పన్ను విధించునట్లు మద్రాసు కార్పొరేషన్ కౌన్సిలువారు నిశ్చయించియున్నదరున, 1938 ఏప్రిల్ 5 వ తేదీనాటి మీటింగులో కౌన్సిలువారు నిర్ణయించిన 20-4-38 బుధవారము లగాయతు సవరుచేట్ల ననుసరించి ప్రకటనలమీద పన్ను విధింపబడును.

షెడ్యూలు

1. వీధులకు అడ్డముగా పైన గుడ్డమీద ప్రకటనలను వ్రేలాడగట్టునిమిత్తములో 10 మొదలు 20 అడుగుల వెడల్పు గల వీధికి ఒక క్యాలెండరు చొప్పుగాని అంతకుతక్కువగాగాని రు 10/-ల వంతునయున్ను, 20 మొదలు 50 అడుగులవరకు వెడల్పుగల వీధులలో ఒక క్యాలెండరు చొప్పుగాని అంతకుతక్కువగాగాని రు 20/- ల వంతునను పన్ను విధించబడును. 50 అడుగులకంటె యెక్కువ వెడల్పుగల వీధులలో యీమాదిరి ప్రకటనలు అనుమతింపబడవు.

కేట్లు. ఒకక్యాలెండరు చొప్పు గానిఅంతకుతక్కువగాని

2. గోడలమీది చక్కట్టపములమీదను, గోడలమీదను, దీపకాంతిలేని ఆకాశ చిహ్నముల మాదిరి ప్రకటనలకు—

10 చ॥ అడుగుల స్థలమునకు	8 అణాలు	,,
10 చ॥ అడుగులమించి 25 చ॥ అడుగులవరకు	8 అణాలు	,,
తరువాత ప్రతి 25 చ॥ అడుగులకు అంతకుతక్కువకు	6 అణాలు	,,

3. పోస్టర్లు

4 చ॥ అడుగులకు మించని స్థలమునకు	2 అణాలు	,,
8 చ॥ అడుగులకు మించని స్థలమునకు	4 అణాలు	,,
తరువాత అదనముగా ప్రతి 10 చ॥ అడుగులకు	3 అణాలు	,,

4. ఎద్దులు, మనుష్యులు, గుర్రములు, సైకిల్సు లేక యే యితరపద్ధతిలో యితర వాహనము లేక ట్రాంకారుచే లాగబడు వాహనములమీద ప్రదర్శించు ప్రకటనలకు

మోటారుకారు, లారి లేక యెలెక్ట్రికల్ పవరువల్లగాని మినుక్ పవరువల్లగాని నడుపబడువాహనము తప్ప మిగిలిన యే యితర వాహనములకైనను ఒక్కొక్కదానికి	రు 3/-	,,
యెలెక్ట్రికల్ లేక మినుక్ పవర్‌వల్ల లాగబడు ప్రతి మోటారుకారు, లారీ లేక యే యితర ప్రతి వాహనమునకైనను	రు 10/-	,,

5. శాండ్‌విచ్‌బోర్డు మనుష్యులచే మోయబడు బోర్డులమీద ప్రకటనలకు రు 1/- ,,

6. దీపకాంతితో వెలుగు ప్రకటనలకు, ఆకాశ ప్రదర్శనములకు.

5 చ॥ అడుగుల స్థలమునకు 5 చ॥ అడుగులకు మించి	రు 1	,,
25 చ॥ అడుగులవరకు గల స్థలమునకు.	రు 1 8	,,
అదనముగా ప్రతి 25 చ॥ అడుగుల స్థలమునకు	రు 1-4	,,

7. లాంతరు స్లయిడులద్వారా, తెరలపై ప్రదర్శింపబడు ప్రకటనలకు—

5 చ॥ అడుగులవరకుగల స్థలమునకు	రు 2/-	,,
5 చ॥ అడుగులకు మించి 25 అడుగులవరకుగల స్థలమునకు	రు 2/8/-	,,
అదనముగా ప్రతి 25 చ॥ అడుగులకుగాని లేక అంతకు తక్కువగాని	రు 1/-	,,

గమనింపు:—వాహనము లారీ, లేక ట్రాంకారుయొక్క యజమాని పేరుమాత్రము ప్రదర్శించు, పన్ను విధింపబడవలసిన ప్రకటనలలో చేరదు. దీపకాంతితో ప్రదర్శింపబడు ప్రకటనలకును, ఆకాశప్రదర్శనములకును, గడిష్ట ప్రమాణము పాడవు వెడల్పులు లెక్కలోనికి తీసికొనబడును.

మద్రాసు కార్పొరేషన్,
మద్రాసు, 5-4-1938

ఆర్. సుబ్బయ్య,
కమీషనరు.

తక్కువ ఖరీదు గొప్పరకము

EVEREADY TRADE-MARK యెవరెడీ

ఫ్లాష్‌లైటును అండ్ బ్యాటరీస్.

W 53 అవి చాలకాలము మండును.

Printed & Published by K. Nageswara Rao, at Andhra Patrika Press, 6 & 7 Thambu Chetty Street, Madras. EDITOR:—K. NAGESWARA RAO.